RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 97 పేజీలు: 08 ఆదివారం21సెప్టెంబర్2025



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం21
సెప్టెంబర్2025




# సింగరేణి కార్మికులకు దసరా పండుగ కానుక

ప్రజా గొంతుక డెస్క్ సింగరేణి ఉద్యోగులకు శుభవార్త.. దసరా పండుగ సందర్భంగా ఉద్యోగులకు రూ.25 వేలు అడ్వాన్స్ చెల్లించాలని యాజమాన్యం నిర్ణయించింది. అలాగే టెంపరరీ కార్మికులకు దసరా అడ్వాన్స్ కింద రూ.12,500 చెల్లిస్తారు.నెల 23న ఉద్యోగుల బ్యాంకు ఖాతాల్లో అడ్వాన్స్ డబ్బులు జమ కానున్నాయి.నిర్ణయం వల్ల వేలాది మంది కార్మికులు, వారి కుటుంబాలకు దసరా ఖర్చుల కోసం ఆర్థికంగా చేయూత లభించనుంది.సాధారణంగా దసరా అడ్వాన్స్ విడుదల అనేది సింగరేణి సంస్థలో ఒక సంప్రదాయంగా వస్తోంది.

# పశువులకు హాస్టల్స్..

ప్రజా గొంతుక డెస్క్ తొలిసారిగా మనదేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పశువులకు హాస్టల్స్ అనేవి అందుబాటులోకి రాబోతున్నాయి. ఈ విషయాన్ని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈ ప్రకటన చేశారు. పశువులకు హాస్టల్స్ కట్టించాలని.. ఇందుకోసం షెడ్లు నిర్మించాలని.. వాటికోసం గ్రాసం అక్కడికే పంపిస్తామని చంద్రబాబు వెల్లడించారు.. గుంటూరు జిల్లాలోని మాచర్ల లో జరిగిన కార్యక్రమంలో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు.





# ఢిల్లీ వెళ్లి రావడమే సరిపోతుంది

ప్రజా గొంతుక డెస్క్ రేవంత్  కు ఢిల్లీ వెళ్లి రావడమే సరిపోతుంది అనిరాష్ట్ర బిజెపి అధ్యక్షుడు రామచందర్ వ్యాఖ్యానించారు. ఇటీవల కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో అవినీతి ఆరోపణలపై తెలంగాణ ప్రభుత్వం రాసిన లేఖ ప్రస్తుతం సీబీఐ వద్ద ఉందని గుర్తు చేశారు. దీంతో ఈ అంశం కేంద్ర దర్యాప్తు సంస్థ పరిధిలో ఉందని ఆయన స్పష్టం చేశారు

# మహిళలు ఆర్థికంగా బలపడేలా ప్రత్యేక పథకాలు

ప్రజా గొంతుక డెస్క్ మహిళలు ఆర్థికంగా బలపడేలా ప్రభుత్వం ప్రత్యేక పథకాలను కాంగ్రెస్ సర్కార్ తీసుకొచ్చిందని మంత్రి సీతక్క అన్నారు. శనివారం హైదరాబాద్‌లోని యూసుఫ్‌గూడ కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియంలో జరిగిన ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ  గతంలో డబ్బుల కోసం మగవారిపై మహిళలు ఆధారపడే పరిస్థితి ఉండేదని, అయితే ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలు ఆర్థికంగా బలపడేలా ప్రభుత్వం ప్రత్యేక పథకాలు తీసుకువచ్చిందన్నారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించామన్నారు. మహిళలకు కుట్టుమిషన్, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌లు ఏర్పాటు చేశామని తెలిపారు.





# కొత్తగా డయాలసిస్ సెంటర్ల ఏర్పాటు

ప్రజా గొంతుక డెస్క్ డయాలసిస్ కోసం పదుల కిలోమీటర్లు ప్రయాణం చేయాల్సిన పరిస్థితి, గంటల తరబడి ఎదురు చూడాల్సిన దుస్థితి ఉండకూడదన్నారు. పేషెంట్లతో పాటు ప్రయాణించి, పేషెంట్ల కుటుంబ సభ్యులు ఇబ్బంది పడే పరిస్థితి ఉండొద్దన్నారు. పట్టణ ప్రాంతాల్లో డిస్టెన్స్‌తో పాటు, పేషెంట్ల సంఖ్య, జనాభాను కూడా పరిగణలోకి తీసుకుని ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. ఇప్పటికే ఉన్న సెంటర్లలో అవసరమైనచోట మిషన్ల సంఖ్యను పెంచేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కొత్తగా 16 డయాలసిస్ సెంటర్లను ఏర్పాటు చేసిన విషయాన్ని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ గుర్తు చేశారు. వీటితో కలిపి ప్రస్తుతం102 డయాలసిస్ సెంటర్లు ఉన్నాయి



# అన్నదాతలు ఆందోళన చెందవద్దు

ప్రజా గొంతుక డెస్క్ రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది అని నమ్మే ప్రభుత్వం మాది. అందుకే రైతుకు మద్దతు ధర విషయంలో ఏ సమస్య వచ్చినా ఒకడుగు ముందుకు వేసి వారికి అండగా నిలుస్తున్నాం. సాగు విస్తీర్ణం పెరగడంతో పాటు వర్షాల కారణంగా ఉల్లి ధర తగ్గి రైతులు నష్టపోతుంటే వారిని ఆదుకోవడానికి కీలక నిర్ణయం తీసుకున్నాం. ప్రతి రైతుకు హెక్టారుకు రూ.50 వేలు చెల్లించాలని నిర్ణయించాం. ఈ నిర్ణయంతో 45 వేల ఎకరాల్లో ఉల్లి సాగు చేసే రైతులకు లబ్ధి చేకూరుతుంది.వారి పంటతో సంబంధం లేకుండానే ఈ - పంట ఆధారంగా హెక్టారుకు రూ.50 వేలు చెల్లిస్తాం. ఆర్థికంగా ప్రభుత్వంపై భారమైనా  రైతుల శ్రేయస్సు కోసం గతంలో ఎన్నడూ లేని విధంగా నిర్ణయం తీసుకున్నాం..” అని పేర్కొన్నారు..



# తొక్కుకుంటూ వెళ్లాల్సిందే..

ప్రజా గొంతుక డెస్క్ నేను కాంగ్రెస్ లోకి వెళ్తున్నాను అనే వార్తలు అవాస్తవం. బహుశా సీఎం రేవంత్ కాంగ్రెస్ నుండి బయటకు వెళు_తున్నారు కావచ్చు. అందుకే ఆయన భయపడుతున్నారు కావచ్చు. నన్ను కాంగ్రెస్ పెద్దలు ఎవరూ కలవలేదు. కాంగ్రెస్ లోకి వెళ్లే ఆలోచన కూడా నాకు లేదు. అలాగే తండ్రిపార్టీ నుండి సస్పెండ్ అయిన ఏకైక కూతుర్ని నేనే..పార్టీ గురించి ఆలోచన చేస్తున్నాను. నాన్న కూడా పార్టీ పెట్టే ముందు ఎంతోమంది మేధావుల సూచనలు తీసుకున్నారు. నేను కూడా అలాంటి సూచనలే తీసుకుంటున్నాను. అలాగే రాజకీయాల్లో కొత్త పార్టీ పెట్టాలంటే ఎవరు స్పేస్ ఇవ్వరు తొక్కుకుంటూ వెళ్లాల్సిందే అంటూ సంచలన వ్యాఖ్యలు చేసింది కవిత..

ఆదివారం21
సెప్టెంబర్2025

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



## విజయదుర్గ కాలనీలో రోడ్డు శంకుస్థాపన
## చేసిన కొలన్ హన్మంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 20 ( ప్రజా గొంతుక )



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 2వ డివిజన్ శ్రీ విజయ దుర్గ నగర్ కాలనీ జీపీఆర్ లేఔట్ సీసీ రోడ్డు పూర్తిగా పాడువటంతో తీవ్ర ఇబ్బంది అవుతుండడంతో కాలనీ వాసులు నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని సంప్రదించగా సమ్యసపై స్పందించి కార్పొరేషన్ ఫండ్స్ ద్వారా రూ.38 లక్షల సీసీ రోడ్ నిర్మాణానికి మంజూరు చేయించి శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా పాల్గొన్న నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి. అనంతరం కాలనీ వాసులు శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ జీవన్ రెడ్డి, 2వ డివిజన్ అధ్యక్షులు సురగాని వీరబాబు గౌడ్, కమిటీ అధ్యక్షులు అంబారెడ్డి వంగల,రాకేష్ రెడ్డి సంకెపల్లి, మురళి, రవీందర్ రెడ్డి, సంతోష్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మద్ది నారాయణరెడ్డి, రవీందర్ రెడ్డి, మెడ వెంకట్, ప్రశాంత్ రెడ్డి, ఆదిరెడ్డి, ఏవి రెడ్డి, విజయ్ కుమార్,సందీప్ రెడ్డి, హరీష్, జెగ్గ మధుసూదన్ రెడ్డి, సురేందర్ కుమార్, గూడూరు మురళి కృష్ణ, సుబ్రహ్మణ్యం, యుగంధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం బిఆర్ఎస్ నాయకులపై
## ప్రతీకార ప్రయోగాన్ని ఖండిస్తున్నాం

శాయంపేట మండల బిఆర్ఎస్ నాయకులుప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట (సెప్టెంబర్ 20) :




హనుమకొండ జిల్లా శాయంపేట మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ ఆఫీసులో టేకుమట్ల మండల కేంద్రంలో అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులే రోడ్డెక్కి తమ ఎమ్మెల్యే అవినీతి, అక్రమాలపై, అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలంటు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నిన్న ధర్నా చేయడం, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఇసుక అక్రమ రవాణాను అడ్డుకుంటానని బహిరంగంగా చెబుతూనే తన అనుచరులతో ఈ అక్రమ రవాణాను కొనసాగిస్తున్నాడంటూ కాంగ్రెస్ నాయకులే చెబుతున్నారంటే, అక్రమ ఇసుక రవాణా ఎంత జోరుగా సాగుతుందో అర్థం చేసుకోవచ్చు. అయితే అక్రమ ఇసుక రవాణాను ముడుపులు తీసుకుంటున్నారని విమర్శలు వస్తున్నాయి అధికారులు ఎమ్మెల్యేకు కొమ్ముకోస్తున్నారంటూ ప్రజలు నిర్భయంగా చెప్తున్నారన్నారు కాంగ్రెస్ నాయకులే రోడ్డెక్కారంటే అవినీతి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు, ఇకనైనా నియోజకవర్గ తెలుసుకోవాలని నిన్న టేకుమట్ల మండలంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులపై ప్రతీకార ప్రయోగం చేయడం సిగ్గుచేటు అంటూ వారికి బేశరత్తుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు ఇది నిశితంగా పరిశీలిస్తున్న నియోజకవర్గ ప్రజలు రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులకు తగిన గుణపాఠం చెప్తారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, వంగల నారాయణరెడ్డి, రామ్ శెట్టి లక్ష్మారెడ్డి, మేకల శ్రీనివాస్, మారపెల్లి నందం, మారపెల్లి మోహన్,అరికెళ్ల ప్రసాద్ దైనంపల్లి సుమన్ , కుసుమ శరత్, మేకల వెంకటేశ్వర్లు, వల్పదాసు చంద్రమౌళి,గడిపే విజయ్, కరుణ్ బాబు, సొల్ల కిష్టయ్య, నర్ర రాజు, రంగు మహేందర్, కృష్ణారెడ్డి, కొమ్మల శివ, అజయ్ కుమార్, కుథాటి రమేష్, వినయ్ ,సోషల్ మీడియా మండల కన్వీనర్ దాసి శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## సర్వే నెంబర్ 307 లో ఆక్రమనలను
## తొలగించాలని ఆదేశం

మేడ్చల్ జిల్లా సెప్టెంబర్ 20 ( ప్రజా గొంతుక )

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని గాజులరామారం గ్రామంలోని 307 సర్వే నంబరులో గల ప్రభుత్వ భూమిలో నిర్మిస్తున్న అక్రమ నిర్మాలను తొలగించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి, ఆర్డిఓ, తహాసీల్లార్లను ఆదేశించారు.శనివారం కుత్బుల్లాపూర్ మండలంలోని గాజులరామారం లో ప్రభుత్వ భూమి ఆక్రమణలకు గురవుతున్నందున జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ.... ప్రభుత్వ భూమిని కాపాడాల్సిన బాధ్యత రెవెన్యూ సిబ్బంది పైన ఉన్నదని అన్నారు. ఎంత ప్రభుత్వ భూమి ఉన్నది అందులో ఎన్ని అక్రమ నిర్మాణాలు జరిగాయని మల్కాజిగిరి ఆర్డిఒ శ్యాంప్రకాష్ ను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఆర్డిఓ మ్యాప్ ద్వారా ప్రభుత్వ భూమి, ఆక్రమణకు గురైన స్థలాల వివరాలను కలెక్టరుకు వివరంగా తెలియజేసారు. ప్రభుత్వ భూమిలోని అక్రమ నిర్మాణాలను తొలగించాలని కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగా ప్రభుత్వ భూమిని కాపాడేందుకు ప్రహారీని నిర్మించాలని అందుకు గాను పూర్తి వివరాలను తనకు పంపాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో కుత్బుల్లాపూర్ ఎంఆర్ఓ సుజాత, డిప్యూటి ఎంఆర్ఓ మల్లికార్జున్, డిప్యూటి ఐఓఎస్ శ్రీనివాసచారి, ఆర్ ఐ కలీం, తదితరులు పాల్గొన్నారు.

## నాగార్జున సాగర్ జలాశయానికి కొనసాగుతున్న వరద
## ప్రవాహం 24 క్రస్ట్ గేట్లు ఓపెన్

నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్:సెప్టెంబర్:20



నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ జలాశయానికి ఎగువ నుండి వరద ఉధృతి పెరగడంతో మరోసారి ప్రాజెక్ట్ 24 క్రస్ట్ గేట్లను ఐదు ఫీట్లు పైకెత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు.సాగర్ ప్రాజెక్ట్ నీటి మట్టం గరిష్ట స్థాయి 590 అడుగులు కాగా ప్రస్తుతం 587. 00 అడుగులకు చేరుకుంది.నీటి నిల్వ 305.5050 టీఎంసీలుగా ఉంది.ప్రస్తుతం కుడి కాలువకు 9,500 క్యూసెక్కులు,ఎడమ కాలువకు 8,629 క్యూసెక్కులు, మెయిన్ పవర్ హౌస్ ద్వారా 32967 క్యూసెక్కులు నీటిని విడుదల చేస్తున్నారు.24 గేట్ల ద్వారా కిందికి 1,86,840క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నారు.అవుట్ ఫ్లో 2,40,636 క్యూసెక్కులు, ఇన్ ఫ్లో 2,61,211 క్యూసెక్కులుగా ఉందని ప్రాజెక్ట్ అధికారులు తెలిపారు.

## కామారెడ్డి లో జాబ్ మేళా.

కామారెడ్డి ప్రజాగొంతుక. న్యూస్. ప్రతినిధి. కరుణాకర్
%ఞఫ్వ 20-09-2025



" కామారెడ్డి జిల్లా లో జాబుమేళ"కామారెడ్డి జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు %ూ=×వాూజు% రంగములో ఉద్యోగములు కలిపించేందుకు ఈ నెల 23.09.2025 మంగళవారం రోజున ఉదయం 10:30 గంటల నుండి మద్యాహము 2 గంటల వరకు కలెక్టరేట్ లోని మొదటి అంతస్తు లో గల రూమ్ నెంబర్ 121 లోని జిల్లా ఉపాధి కల్పనాది కార్యాలయం కామారెడ్డి నందు జాబు ఇంటర్వ్యూ నిర్వహించచడం జరుగుతుంది , అని జిల్లా ఉపాది కల్పనదికారి శ్రీ ఎం. రజనికిరణ్ గారు ఒక ప్రకటనలో తెలిపారు. నిజామాబాద్ /కామారెడ్డి లోని ప్రముఖ కంపనీ %జుజుచీజూ=జు ఎజూూూుజుజు౧.ూఙ్. క్౧, ూూఖూజు ాచీజు ౧శీ౦జూఙ్ఖుశ్రీ౦ ! వీవ౧అఝశ్రీ ాశ్మీఅం% ఇట్టి కంపనీలో %ఖుశ్రీవం ాటటఅఎవతీం, ఖీఅవశ్రీ౧ డ ాజూవతీఞ్అశీఅం%. 240 ఉద్యోగాల ఎంపికకు జాబ్ మేలా నిర్వహించబడును. %ఖుశ్రీఖుతీఎ 20,000 ం5,000 తీుజవశ్రీ ాశ్రీశ్రీశీఖుఅఎవ ం ×అఎవతీఅజవం ం వీవ౧అఝశ్రీ దీవఅవటఞ్ం% కలవు. వయసు 18-30 %ఎముతీం% ఉండవలెను. మరియు %ముఎ ామ్ఖు౧వతీం ఖీఅవశ్రీ౧ డ ాజూవతీఞ్అశీఅం. ఝఝఅఎఅవం 24. 3-4 ఖుతీం జుఇజూ అఅ ాూూ, చీదీఖీజ, వీవ౧అఝశ్రీ, ాశ్మీఅం ఖఅ౧ ధ్మీఅ౧ఎఅస్త్ర. ాస్త్రవ 24-36. ఖుశ్రీఖుతీఅ 35.000ం5000 ౧తీుజవశ్రీ ాశ్రీశ్రీశీఖుఅఎవంవీవ౧అఝశ్రీ దీవఅవటఞ్ం. ాఖుశ్రీఅటఅఝ్అశీఅ ాఅఎ ఐవస్త్రతీవవ%. ఉద్యోగాల ఎంపికకు జాబ్ మేలా నిర్వహించబడును.
%ఔౌ ఔ౧జుజుూజు= ×ూ వీఖుూ%
నిరుద్యోగ యువతీ/యువకులు అర్హులు. ఈ జాబ్ ఇంటర్వ్యూ కు హాజరు అయ్యే వా రు, 2సెట్లు బయో డేటా తో పాటు విద్యార్హత సర్టిఫికెట్లు మరియు ఆధర్ కార్డు, ఫోటోలతో హాజరు కావాలని సూచించారు. మరింత సమాచారం కోసం 8074696931%ం%, 7671974009. ఫోన్ నెంబర్ సంప్రదించగలరు

ఏం. రజని కిరణ్

జిల్లా ఉపాది కలనాధికారి

కామారెడ్డి జిల్లా



## అమ్మ కోసం ఒక్క మొక్క

ప్రభుత్వ పాఠశాలలో వ్యాస రచన మరియు చిత్రలేఖనం పోటీలు
ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

భారతీయ జనతా పార్టీ చౌటుప్పల మండలం లో దేశ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా సేవా పక్షం లో భాగంగా దేవాలమ్మ నాగారం జడ్పీహెచ్ఎస్ హై స్కూల్ ప్రాంగణంలోలి మహిళా మోర్చ బీజేపీ వారి సమక్షంలో శని వారం ఉదయం 10:30 గంటలకు వ్యాస రచన మరియు చిత్రలేఖనం పోటీలు స్వచ్ భారత్,అమ్మ కోసం ఒక్క మొక్క కార్యక్రమాలు నిర్వహించబడినది.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కైరంకొండ అశోక్, జిల్లా ఉపాధ్యక్షులు శాగ చంద్రశేఖర్ రెడ్డి,దూడల బిక్షం గౌడ్,ఉడుగు యాదయ్య గౌడ్, పాలకుర్ల జంగయ్య గౌడ్ బత్తుల జంగయ్య గౌడ్,చింకని మల్లేశం యాదవ్ కట్ట కృష్ణ పోట్టబతిని బాలరత్నం పులిగిల్ల శ్రీనివాస్ చారి పబ్బతి శేఖర్ గౌడ్ నూనె మాధవి సహదేవ్,బత్తుల కృష్ణ దిండు భాస్కర్ గౌడ్,అల్మాస్పేట గౌతమ్ బుసిరెడ్డి మహేందర్ రెడ్డి రెవెల్లి సత్యనారాయణ వర్కాల రఘు రామ్ నామాని నరేష్ సిలివేరు రమేశ్ పందుల శరత్ కుమార్ చౌట రవీందర్ గట్టు పవన్ బాతరాజు సాయి జూపల్లి శివ రాజేష్ మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లక్షట్ పేట్ దండేపల్లి కాంగ్రెస్ పార్టీ
## ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం.

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్



మంచిర్యాల జిల్లా శనివారం శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఆదివారం జన్మదినం జరుపుకోనున్న సందర్భంగా ఎస్ పి ఆర్ గార్డెన్లో లక్షెట్టిపేట్ , దండేపల్లి మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేసినారు ముఖ్య అతిథిగా. డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ హాజరై.మాట్లాడుతూ రేపు ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు పుట్టిన రోజు సందర్భంగా రక్తదాన చేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు రక్తదానం చేయండి ప్రాణదాతలు అవ్వండి అని రక్తదానం చేసిన ని అభినందించి ప్రశంస పత్రాలు అందజేసినారు ఈ కార్యక్రమంలో తాజా మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## యూనియన్ బ్యాంక్
## ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్.

ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ:

మర్రిగూడెం మండలం శివన్నగూడ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో కొట్టాల గ్రామంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు .పరిసరాలు శుభ్రంగా ఉంటే అంటువ్యాధులు వ్యాప్తి చెందకుండా ఉంటాయని శివన్న గూడెం బ్యాంక్ మేనేజర్ విజయసింహారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మర్రిగూడ మండల కేంద్రంలోని రాంరెడ్డిపల్లి
## గ్రామంలో పోషణ మాస ఉత్సవాలు:




ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ. మర్రిగూడ మండల పరిధిలోని రామ్ రెడ్డి పల్లి అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాస ఉత్సవాలు నిర్వహించారు. అంగన్వాడి సూపర్వైజర్ యశోద మాట్లాడుతూ, పాలిచ్చే తల్లులకు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. పిల్లలలో ఉబాకాయం తగ్గించే ఆహారంపై అవగాహన కల్పించారు. స్థానిక వంటకాల ప్రాముఖ్యత పిల్లలు ఆరోగ్యానికి మొదటి 1000 రోజుల ప్రాధాన్యతను తల్లులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మర్రిగూడ మండల హెల్త్ డిపార్ట్మెంట్ స్టాఫ్, టీచర్లు శారద, అరుణ, భారతమ్మ, పిల్లల తల్లిదండ్రులు ఆశా వర్కర్లు ఆయలు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ జ్యోతి ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు

వలిగొండ ప్రజా గొంతుక



వలిగొండ మండల పరిధిలోని వర్కట్ పల్లి గ్రామంలో డాక్టర్ జ్యోతి ఆధ్వర్యంలోశనివారం మెడికల్ క్యాంపు నిర్వహించారు ఈ మెడికల్ క్యాంపుకు డాక్టర్ సాయి శోభ మెడికల్ క్యాంపు సందర్శించారు ప్రజల నుండి వస్తున్న ఆధరనను చూసి డాక్టర్ సాయి శోభ డాక్టర్ జ్యోతిని అభినందించారు ఈ క్యాంపులో డాక్టర్లు ఇ.ఎన్.టి దేర్ మటోలో జిస్టు డెంటల్ డాక్టర్లు గ్రామంలో 140 మంది పేషెంట్లను వైద్య పరీక్షలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో స్టాప్ సూపర్వైజర్ వెంకట్ రమణ ఎం పి హెచ్ ఈ ఓ సుకన్య ఆయుర్వేదిక్ డాక్టర్ సవిత ఎంపిహెచ్ఏఎస్ ఆశా వర్కర్లు వైద్య సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం21
సెప్టెంబర్2025

# గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో బతుకమ్మ వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్




చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని గ్రీన్ గ్రోవ్ పాఠశాల లో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు జరుపుకునే పూల పండుగ బతుకమ్మను చిన్నారి విద్యార్థినిలు నిర్వహించారు. అదేవిధంగా దసరా ఉత్సవాలను కూడా జరుపుకున్నారు దానిలో భాగంగా రావణ దహనం నిర్వహించబడింది విద్యార్థిని విద్యార్థులు శ్రీరాముడు, లక్ష్మణుడు, సీత, ఆంజనేయుని, రావణాసురుని వేషధారణలో విచ్చేసి, రావణ దహనం నృత్య రూపకాన్ని ప్రదర్శించారు. దుర్గాష్టమి రోజున నిర్వహించే వేడుకల్లో భాగంగా నవదుర్గల వేషధారణలో విచ్చేసిన విద్యార్థులు అందరిని అలరించారు.రంగురంగుల పూలతో బతుకమ్మలను అలంకరించి, బతుకమ్మ పాటలతో ఆడి పాడారు, చిన్నారి విద్యార్థిని విద్యార్థులు సాంప్రదాయమైన దుస్తులతో విచ్చేసి ఉత్సాహంతో పాల్గొన్నారు. ప్రకృతి పూలను పూజించే పండుగ బతుకమ్మను తెలంగాణ ప్రజలంతా ఆనందోత్సవాలతో ఈ సంవత్సరంకూడా నిర్వహించుకోవాలని పాఠశాల చైర్ పర్సన్ బండి వీణ అనిల్ కుమార్ రెడ్డి తెలియజేశారు. పాఠశాల డైరెక్టర్ ఎస్ లక్ష్మి కార్యక్రమాన్ని ప్రారంభించారు వారు ఈ సందర్భంగా తెలంగాణ ప్రజలందరికీ బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న మహిళా ఉపాధ్యాయురాల్లు చక్కని పాటలతో బతుకమ్మ లాడారు దీంతో పాఠశాల వాతావరణం అంతా సందడిగా మారింది. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని విజయవంతం చేశారు.

# గ్రామ పంచాయతీ కార్యదర్శికి, వినతిపత్రం ఇచ్చిన ఎంఆర్పిఎస్ నాయకులు :

సత్తుపల్లి సెప్టెంబర్ 20, ప్రజా గొంతుక న్యూస్ :







సత్తుపల్లి నియోజకవర్గం లో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు. నల్లటి అశోక్ మాదిగ ఆధ్వర్యంలో, గ్రామపంచాయతీ కార్యాలయల ముట్టడి. చేయటం జరిగింది. సత్తుపల్లి నియోజకవర్గంలో, పద్మ శ్రీ మంద కృష్ణ . మాదిగ ఆదేశాల మేరకు దివ్యాంగులకు, వృద్ధులకు, వితంతువులకు ఒంటరి మహిళలకు, నేతా, గీత, బీడీ కార్మికులకు పెన్షన్లు పెంచాలని సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ ఇన్చార్జ్, మరియు ఐదు మండలాల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుల ఆధ్వర్యంలో సత్తుపల్లి నియోజకవర్గం లోని అన్ని గ్రామ పంచాయతీ ఆఫీసుల వద్ద ధర్నా చేపట్టారు. సత్తుపల్లి నియోజకవర్గంలోని అన్ని గ్రామ పంచాయతీ ఆఫీసుల సెక్రటరీలకు తమ డిమాండ్ల పత్రమును ఇచ్చారు.. ఈ సందర్భంగా అశోక మాదిగ మాట్లాడుతూ, రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై పింఛన్దారుల కన్నెర్ర చేస్తున్నారని, వికలాంగుల వృద్ధులు వితంతువుల చేయూత పింఛన్ దారుల పింఛన్లు పెంచకుండా మోసం చేస్తున్న,రేవంత్ రెడ్డి సర్కార్ తగు మూల్యం చెల్లించుకోక తప్పదు.ఎన్నికల సమయంలో అధికారం కోసం అధికారం రేవంత్ రెడ్డి కోసం 65 లక్షల మంది చేయూత పింఛన్ దారుల ఓట్ల కోసం పింఛన్ పెంచుతామని మాట ఇచ్చి ఓట్లతో అధికారంలోకి వచ్చి 22 నెలలు గడుస్తున్న పింఛన్లు పెంచకుండా కాలయాపన చేస్తూ వృద్ధులు. వితంతువులు వికలాంగులు మోసం చేస్తున్నాడని ఇచ్చిన మాట నిలబెట్టుకోలేని సీఎం రాజీనామా చేయాలని పింఛన్ పెంచుకుంటే తగు మూల్యం చెల్లించుకోక తప్పదని పింఛన్ దారుల పింఛన్ పెంపు అమలు చేయకపోతే త్వరలో కాంగ్రెస్ ప్రభుత్వం భూస్థాపితం కావడం జరుగుతుందని దానికోసం భవిష్యత్తులో మంద కృష్ణ మాదిగ.సారథ్యంలో ప్రత్యక్ష ఉద్యమాలకు సిద్ధమని స్థానిక సంస్థ ఎన్నికల్లో బుద్ధి చెప్పు తీరుతామని మాట్లాడటం జరిగింది.ముట్టడి కార్యక్రమం అనంతరం పంచాయతీ కార్యాలయ కార్యదర్శికి, యాకుబ్ పాషా వినతి పత్రం ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో గొల్లమూడి మారేష్ మాదిగ, సింగపూర్ రాంబాబు మాదిగ, గద్దల మారేశ్ మాదిగ, గంధం వెంకటరామయ్య మాదిగ. గంధం రాఘవులు మాదిగ.దివ్యాంగుల హక్కుల పోరాట సమితి, చేయూత పెన్షన్ దారుల హక్కుల పోరాట సమితి.వికలాంగులు వృద్ధులు%ఎ% వితంతువులు, ఎమ్మార్పీఎస్ నాయకత్వం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఆశా స్వచ్ఛంద సంస్థ ద్వారా, కాలేజీ విద్యార్థులకు నోట్ బుక్స్ యూనిఫాం, పంపిణీ చేసిన ఎమ్మెల్యే దంపతులు

సత్తుపల్లి సెప్టెంబర్ 20, ప్రజా గొంతుకు న్యూస్ :







సత్తుపల్లి మండలం, శ్రీ బండి శోభనచలం ప్రభుత్వ బాలుర జూనియర్ కాలేజీ విద్యార్థులకు,నోట్ బుక్స్. యూనిఫామ్స్ ఎమ్మెల్యే శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి ,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్. ఆధ్వర్యంలో, ఎస్ బి సి, కాలేజీ లో ప్రిన్సిపాల్,స్టాఫ్ మరియు స్టూడెంట్స్ తో కలిసి,ఫ్రెషర్స్ డే వేడుక కార్యక్రమం లో పాల్గొన్నారు. శ్రీ బండి శోభనచలం ప్రభుత్వ జూనియర్ కాలేజీ స్టూడెంట్స్ కు ఆశా స్వచ్ఛంద సంస్థ ద్వారా స్టూడెంట్స్ కు కాలేజీ యూనిఫామ్స్ మరియు నోట్ బుక్స్, అందించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఏ యం సి, చైర్మన్ దోమ ఆనంద్, ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్, స్టాఫ్. పట్టణం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సత్తుపల్లి పట్టణం మాజీ కౌన్సిలర్స్, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మైనార్టీల సంక్షేమం కోసం మొదలు పెట్టిన "ఇందిరమ్మ మైనార్టీ మహిళా యోజన" మరియు "రేవంతన్న కా సహారా" పథకాలు పెట్టినందుకు ముఖ్యమంత్రిధన్యవాదములు

నూర్ బాష్/దూదేకుల ముస్లింలి మైనార్టీ సంక్షేమ సంఘం మరియు ఆల్ ఇండియా దళిత ముస్లిం ఎస్సీ రిజిస్ట్రేషన్ ఫోరం జాతీయ అధ్యక్షులు షేక్ సత్తార్ సాహెబ్ అభినందనలు
ప్రజాగొంతుక (హైదరాబాద్ ప్రతి నిది సెప్టెంబర్ 20)



దూదేకుల కులస్తులకు మేలు/సంక్షేమం కొరకు గౌరవ దివంగత ముఖ్యమంత్రి డాక్టరు వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారీ పాలనలో వారి వాక్దానం ప్రకారం వారి తరువాత వచ్చిన దివంగత ముఖ్యమంత్రి శ్రీ రోశయ్య గారు జీ.ఓ.ఎంఎస్. నెం.125 మైనార్టీ సంక్షేమ (ఎం.ఎఫ్.సి) శాఖ తారీఖు 03-05-2010 ద్వారా నూర్ భాష/దూదేకుల ముస్లిం ఫైనాన్సు ఫెడరేషన్ మంజూరి చేసినారు. ఆంధ్రప్రదేశ్ లో ఈ ఫెడరేషన్ ను అప్ డేట్ చేసి నూర్ భాష/దూదేకుల ముస్లిం కార్పొరేషన్ గా వృద్ధి పరిచి, వంద కోట్ల రూపాయల బడ్జెట్ ఇచ్చి చైర్మన్ మరియు బోర్డు ఆఫ్ డైరక్టర్ల పదవులు ఇచ్చినారు.కానీ మన తెలంగాణ రాష్ట్రం లో ముఖ్యమంత్రి కేసీఆర్ గారికి ఎన్ని వినతి పత్రాలు ఇచ్చినా, ఎంపీ వినోద్ కుమార్ గారితో రొండు సార్లు లీటర్లు వ్రాయించినా, అదిలాబాద్ ఎంపీ గారితో లెటర్ వ్రాయించినా వాటిని బుట్టదాఖలు చేసినారు. తొమ్మిదిన్నర ఏళ్లలో కనీసం దూదేకుల కష్టాలు చెప్పుకోవ దానికి కనీసం ఒక్క సారి కూడా అపాయింట్మెంటు ఇవ్వలేదు గౌరవ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు. చరిత్ర పుటల్లో దూదేకుల కులస్తులకు ద్రోహం చేసిన ముఖ్యమంత్రిగా చరిత్ర లో నిలిచిపోయాడు.అందుకే నేను మరికొంత మంది కలిసి కాంగ్రెస్ పార్టీ గెలుపుకోసం నిరంతరం ప్రచారం చేసినారు. కానీ సుమారు రొండు ఏళ్లు అవుతున్నా దూదేకుల కార్పొరేషన్ గురించి ఎటువంటి ఆలోచన చేయలేదు. చాలా విచార కరం. కనీసం దూదేకుల కులస్తులకు గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మేలు చేయతలుసు కుంటే ఈ క్రింద తెలిపిన డిమాండ్లను వెంటనే నెరవేర్చ వలసినదిగా కోరుతున్నాము.1. నూర్ భాష/దూదేకుల ముస్లిం ఫైనాన్సు ఫెడరేషన్ ను నూర్ భాష/దూదేకుల ముస్లిం ఫైనాన్సు కార్పొరేషన్ గా అప్ డేట్ చేసి వంద కోట్ల రూపాయలు బడ్జెట్ మంజూరి చేసి, చైర్మన్, డైరక్టర్ల పదవులు ఇచ్చి వెంటనే కార్యరూపంలో పెట్టి పేద కులస్తులకు రుమ్మసదుపాయం కల్పించాలి. అదేవిధంగా సంచార జాతుల (పకీర్) సాహెబులకు కూడా ఒక ఫైనాన్సు కార్పొరేషన్ మంజూరి చేయాలి.2. ముస్లిం సమాజంలో అంతర్భాగమైన కులాల వారిగా చూసినట్లయితే ఎక్కువ జనాభా కలిగిన దూదేకుల ముస్లిం కులానికి ఒక్క నామినేటెడ్ ఎమ్మెల్సీ గాని ఒక్క రాజ్యసభ సభ్యుని పదవి గానీ కల్పించాలి 3. మైనార్టీ అన్ని శాఖల్లోని అన్ని నామినేటెడ్ పదవులో కనీసం 20 శాతం పదవులు దూదేకుల %ఒ% పకీర్ కులస్తులకు కేటాయించాలి.4. ఆనాటి అనాటి దివంగత ముఖ్యమంత్రి వర్యులు డా. వైఎస్ రాజశేఖరరెడ్డి గారు దళిత క్రైస్తవ కులాలకు %ఒ% ముస్లిం కులాలకు తొలగించిన ఎస్సీ రిజిస్ట్రేషన్ ను తిరిగి కల్పించాలని 25-08-2009 నా ఆనాటి ఉమ్మడి రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం చేసినట్లు నేటి మన తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపాలి.పై తెలిపిన నాలుగు డిమాండ్లను గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు వెంటనే నెరవేర్చాలని. వారు సానుకూలతతో నెరవేర్చినట్లయితే తమ యావత్ దూదేకుల ముస్లిం కులం మరియు పకీర్ ముస్లిం కులాలు కాంగ్రెస్ ప్రభుత్వానికి రుణపడి కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వానికి %ఒ% కాంగ్రెస్ అధిష్టానం సోనియా గాంధీ కి, ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే కి, రాహుల్ గాంధీ కి, ప్రియాంక గాంధీ కి రుణపడి ఉంటాము.లిలిషేక్ సత్తార్ సాహెబ్ జాతీయ అధ్యక్షులునూర్ బాష్/దూదేకుల ముస్లిం మైనార్టీ సంక్షేమ సంఘం. %ఒ%ఆల్ ఇండియా దళిత ముస్లిం ఎస్సీ రిజిస్ట్రేషన్ ఫోరం.హైదరాబాద్.



# యువతలో చట్టాల అవగాహన, సేవాభావం పెంపొందించాలి స్వప్నరాణి

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం

పెద్దపల్లి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి స్వప్నరాణి శనివారం హనుమంతునిపేట గ్రామంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో కలిసి స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్.ఎస్.ఎస్ శిబిరాన్ని సందర్శించి విద్యార్థులతో ముచ్చటించి, చట్టాలపై అవగాహన పెంపొందించడంలో ముఖ్యమైన సూచనలు అందించారు. విద్యార్థులు భారతదేశ చట్టాలను, ముఖ్యంగా పోక్సో వంటి రక్షణ చట్టాలను తెలుసుకోవడం ద్వారా స్వరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆమె ఉద్దేశించారు.స్వచ్ఛత, ఆరోగ్యం, సేవాభావం, మాదక ద్రవ్యాల నుండి దూరంగా ఉండడం వంటి అంశాలు చిన్నతనంలోనే అలవర్చుకోవాలి అని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి అశోక్, న్యాయవాదులు మామిడిపల్లి శరత్ కుమార్, ఝాన్సీ తదితరులు పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. విద్యార్థులు చట్టాల పరంగా నైపుణ్యం కలిగి, సమాజంలో సేవాభావాన్ని పెంపొందించుకోవడంలో ఈ కార్యక్రమం ఒక మద్దతుగా నిలిచింది. ఈ కార్యక్రమం ద్వారా యువతలో చట్టాల అవగాహన, సేవాభావం, పరిశుభ్రత మరియు ఆరోగ్యంపై అవగాహన పెరుగుతూ, సమాజానికి ఉపయోగపడే నైతిక విలువలను అలవర్చుకోవడంలో దోహదం అయింది.

# శ్రీమంతం వేడుకల్లో, పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన,డాక్టర్ఎమ్మెల్యే :

సత్తుపల్లి సెప్టెంబర్ 20, ప్రజా గొంతుకు న్యూస్ :







పోషణ మాస కార్యక్రమం లో శ్రీమంతం కార్యక్రమం లో, చిన్నారులకు అన్నప్రాసన వేడుక కార్యక్రమం లో పాల్గొన్న. సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి.వేదిక, సత్తుపల్లి మండలం. కొత్తూరు రైతు వేదిక లో, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సత్తుపల్లి ప్రాజెక్ట్ పోషణ మాస కార్యక్రమం లో భాగంగా ఈరోజు సత్తుపల్లి మండలం, కొత్తూరు గ్రామ రైతు వేదిక లో, ఐ డి సి ఎస్, వారి ఆధ్వర్యంలో 9 మంది గర్భవతి మహిళలకు శ్రీమంతం వేడుక కార్యక్రమం. ఇద్దరు చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమంలో పాల్గొని, ఆశీర్వదించిన. ఎమ్మెల్యే, డాక్టర్ మట్టా రాగమయి దయానంద్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాఘమై,మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య మంత్రి శ్రీ రేవంత్ రెడ్డి. అందిస్తున్న కార్యక్రమాలు గురించి తెలియజేసారు. అంగన్వాడీ కేంద్రం లో అందిస్తున్న పోషక ఆహార పదార్థాలను తిలకించి పోషకారం ఉపయోగాలు, ఆరోగ్య సూచనలు తెలియజేసారు..అంగన్వాడీ టీచర్స్. ఆయాలు ప్రతి రోజు వారి విధి నిర్వహణ గొప్పతనం. పిల్లలు తో తల్లి లా వారు నడిచే విధానం గురించి తెలియజేసారు. ఈ కార్యక్రమం లో, ఏ యం సి. చైర్మన్ దోమ ఆనంద్, సత్తుపల్లి పట్టణ. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సత్తుపల్లి సీడీపీఓ, సూపర్ వైజర్స్, అంగన్వాడీ టీచర్స్, ఆయాలు, సత్తుపల్లి పట్టణ, మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ






### జమ్మికుంట కేరళపాఠశాలలో అంగరంగ వైభవంగా

## ముందస్తు బతుకమ్మ సంబరాలు

ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట ప్రతినిధి/ రాజు

జమ్మికుంట మండలం కేరళ పాఠశాలలో శనివారం రోజున పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కే ఏస్ జాలి మేడం గారు బతుకమ్మ సంబరాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు లు మరియు విద్యార్థినీ విద్యార్థులు సాంస్కృతిక నృత్యాలతో ఆటపాటలతో బతుకమ్మ వేడుకలు జరిపారు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ విద్యార్థులకు బతుకమ్మ ప్రాముఖ్యతను తెలియపరుస్తూ తెలంగాణ అస్తిత్వానికి ప్రతీక బతుకమ్మ పండుగ అంటూ మన సాంస్కృతి వారధి అయినటువంటి బతుకమ్మ పండుగను తెలంగాణలో అత్యంత వైభవంగా జరుపుకునే గణనీయమైన పెద్ద పండుగగా భావిస్తారు అని తెలియపరిచారు



## భవన నిర్మాణ కార్మికుల నాయకుడు ప్రభు ముదిరాజ్ జన్మదిన వేడుకలు

హెూటల్ పార్క్‌లో ఘనంగా నిర్వహించిన కార్యక్రమం %–% సిపిఐ నాయకుల హాజరు
ప్రజా గొంతుక శంషాబాద్ :

భవన నిర్మాణ కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కామ్రేడ్ అన్నపు ప్రభు ముదిరాజ్ జన్మదిన వేడుకలు శంషాబాద్‌లోని హెూటల్ పార్క్‌లో ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు పానుగంటి పర్వతాలు మాట్లాడుతూ "కార్మిక వర్గాల హక్కుల కోసం ఎల్లప్పుడూ ముందుండే నాయకుడిగా ప్రభు ముదిరాజ్ పేరు నిలిచింది. పేదల సమస్యలను తనవిగా భావించి పోరాడే తత్వం ఆయన ప్రత్యేకత" అన్నారు.జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆర్ యాదగిరి మాట్లాడుతూ "భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభు నిరంతరం కృషి చేస్తున్నారు. ఆయన పోరాటాలు కార్మిక వర్గాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయి" అని పేర్కొన్నారు.మండల కార్యదర్శి నర్ర గిరి మాట్లాడుతూ %–% "ప్రజలతో మమేకమై పనిచేసే నాయకుడిగా ప్రభు ముదిరాజ్ నిలిచారు. ఆయన జీవితం అంతా కార్మికుల కోసం అంకితమై ఉంది" అన్నారు.జిల్లా సమితి సభ్యుడు ఎస్ మల్లేష్, రామావత్ సక్రు నాయక్, శంకర్ తదితరులు మాట్లాడుతూ %–% "ప్రభు ముదిరాజ్ సేవల వలన కార్మిక వర్గాలు ధైర్యంగా ముందుకు సాగుతున్నాయి. పేదల ఆకాంక్షలకు దీపంలా నిలుస్తున్నారు" అని అభిప్రాయపడ్డారు.వేడుకలో పాల్గొన్న నాయకులు ప్రభు ముదిరాజ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి, ఆయన సేవలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు.

## చార్ల మామయ్యకు ఘన నివాళులు:



ప్రజాగొంతుక//హత్నూర సెప్టెంబర్ 20//చార్ల మానయ్య ఐదవ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి. హత్నూర మండలం లింగాపూర్ గ్రామంలో శనివారం ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన గ్రంధాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మానయ్య కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలు చిరస్మరణీయమని,నర్సాపూర్ నియోజకవర్గంలో మంచి పేరు తెచ్చుకున్న నాయకుడని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ సంఘ సేవకులు బిసి నాయకులు బండారు గంగాధర్,శివం పేట మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కే.సుదర్శన్ గౌడ్,లింగాపూర్ మాజీసర్పంచిలక్ష్మీ,శ్రీనివాస్‌రెడ్డి,మణిదీప్,సోఎల్,సాయిచరణ్‌గౌడ్,చిరంజీవి,ఆంజనేయులు,చందు,శ్రీశైలం,తదితరులు పాల్గొన్నారు



## చిన్నారులతో, బతుకమ్మ ఆడిన, డాక్టర్ :మట్టా దయానంద్.

సత్తుపల్లి సెప్టెంబర్ 20, ప్రజా గొంతుకు న్యూస్ :

బిల్లిపాడు ప్రభుత్వం ఉన్నత పాఠశాల చిన్నారుల తో,కలిసి బతకమ్మ చిందు వేసిన,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్. తల్లాడ మండలం. బిల్లిపాడు గ్రామం. ప్రభుత్వ పాఠశాల లో, పాల్గొనటం జరిగింది. రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ దయానంద్, మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర0 లో ప్రభుత్వ పాఠశాల లో రేపటి నుండి దసరా సెలవులు నేపథ్యంలో ఈరోజు బిల్లిపాడు గ్రామం లో ప్రభుత్వ పాఠశాల ప్రధాన. ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో నిర్వహించిన బతకమ్మ వేడుకల్లో పాల్గొని పాఠశాల చిన్నారులతో కలిసి బతకమ్మ ఆట ఆడుతూ డాన్స్ చేస్తూ,డాక్టర్ మట్టా దయానంద్. తెలంగాణ రాష్ట్ర ప్రజలకు మరియు సత్తుపల్లి నియోజకవర్గం ప్రజలకు, ముఖ్యం గా మహిళ మణులకు ముందుగా దసరా పండుగ. సత్తుపల్లి నియోజకవర్గం ప్రభుత్వ అధికారుల అందరికి ఈ సందర్భంగా ముందుగా దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో బిల్లిపాడు కాంగ్రెస్ నాయకులు జక్కంపూడి కిషోర్, పాఠశాల ప్రధాన. ఉపాధ్యాయులు గ్రామస్తులు,బిల్లిపాడు గ్రామ కాంగ్రెస్ నాయకులు, తల్లాడ మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇద్దరు అరెస్ట్ గంజాయి స్వాధీనం

ప్రజా గొంతుక న్యూస్ సెప్టెంబర్ 20 /రామవరం: కొత్తగూడెం టూ టౌన్ పోలీసులు ఇద్దరు గంజాయి స్మగ్లర్లను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి 100 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.టూ టౌన్ సీఐ ఆదేశాల మేరకు ఎస్సై ఎం. మనీషా మరియు సిబ్బంది గరీబ్‌పేట వైపు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా, సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద అనుమానాస్పదంగా ఉన్న ఇద్దరు వ్యక్తులు పోలీసులను చూసి పారిపోవడానికి ప్రయత్నించారు. దీంతో వారిని వెంబడించి పట్టుకున్నారు.పోలీసుల విచారణలో వారిని ముర్రేడు బ్రిడ్జ్ ప్రాంతానికి చెందిన ఎండి. షారుక్ (26), రామవరం లక్ష్మీ టాకీస్ వెనుక వైపు నివాసముండే కందుల అనిల్ కుమార్ (39)గా గుర్తించారు. వారి వద్ద ఉన్న ప్లాస్టిక్ కవర్లో న్యూస్ పేపర్‌లో చుట్టి ఉన్న గంజాయిని పోలీసులు గుర్తించారు.నిందితులు భద్రాచలం చర్ల రోడ్డులోని చేపల మార్కెట్ వద్ద నివసించే రమేష్ అనే వ్యక్తి వద్ద గంజాయి కొనుగోలు చేసినట్లు తెలిపారు. ఈ గంజాయిని త్రాగడానికి మరియు చిన్న చిన్న పొట్లాలుగా చేసి విక్రయించడానికి సమ్మక్క సారలమ్మ గద్దెల వద్దకు వచ్చారని వారు ఒప్పుకున్నారు.ఈ విషయాన్ని ఎస్సై మనీషా సీఐకి తెలియజేయగా, క్లోజ్ టీమ్స్ సిబ్బందితో పంచనామా నిర్వహించి 100 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం, సీఐ డి. ప్రతాప్ ఆదేశాల మేరకు నిందితులపై కేసు నమోదు చేసి, రిమాండ్ నిమిత్తం కొత్తగూడెం కోర్టుకు తరలించారు.

## ప్రగతి స్కూల్ లో ఘనంగా బతుకమ్మ వేడుకలు

గజ్వేల్ సెప్టెంబర్ 20 ( ప్రజా గొంతుక )



సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని ప్రగతి స్కూల్ లో శనివారం ముందస్తు బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. అట పాటలతో కన్నుల పండుగగా వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రగతి స్కూల్ విద్యాసంస్థల చైర్మన్ అంబాదాస్ పాల్గొన్నారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ.... తెలంగాణ రాష్టంలో మహిళలు, చిన్నారులు అత్యంత భక్తితో అట పాటలతో పెద్ద ఎత్తున జరుపుకునే పండుగ బతుకమ్మ పండుగ అన్నారు. ప్రతి సంవత్సరం మా పాఠశాలలో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. అనంతరం బతుకమ్మ ఆటపాటలో ప్రతిభ కనబర్చిన వారికి ప్రథమ, ద్వీతియ, తృతీయ అవార్డులు కూడా అందజేశారు. ఇందులో కోసమేరుపు రాజస్థాని మహిళలు కూడా పాల్గొని బతుమ్మ వేడుకలో అలరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గోపాల్ రెడ్డి, నీలం రమేష్, ప్రగతి స్కూల్ ప్రిన్సిపాల్ రహేమత్ , నర్సింహులు , లక్ష్మణ్ , ఉపాధ్యాయుని, ఊధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## పెండింగ్ బిల్లులు చెల్లించని పరిస్థితి లో సరఫరా నిలుపుతాంలింగమూర్తి

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం

రాష్ట్రంలోని సంక్షేమ వసతి గృహాలకు వస్తువులు, ఆహారం సరఫరా చేసే కాంట్రాక్టర్ల బిల్లులను వెంటనే చెల్లించాలని ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ పెద్దపల్లి జిల్లా మాజీ కమిటీ సభ్యుడు, నాన్-వెజ్ సరఫరాదారు కొంకటి లింగమూర్తి శనివారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో విలేకరులతో మాట్లాడుతూ డిమాండ్ చేశారు. గత ఐదు నెలలుగా పెండింగ్‌లో ఉన్న బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఆయన కోరారు. వసతి గృహాలకు సరుకులు సరఫరా చేసేందుకు కాంట్రాక్టర్లు అప్పులు చేసుకోవడం, కుటుంబాలు కష్టాలు పడుతున్నదని, బిల్లులు రాకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు పెరిగాయని లింగమూర్తి తెలిపారు. దసరా పండుగ సమయంలో సరఫరాదారుల కుటుంబాలు సమస్యలో పడకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన అభ్యర్థించారు. లేకపోతే, పండింగ్ బిల్లులు చెల్లించబడకపోతే, దసరా తర్వాత సరుకుల సరఫరాను నిలిపివేస్తామని హెచ్చరించారు.



## అభివృద్ధికి నా మద్దతు ఎప్పుడూ ఉంటుంది

కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 20 ( ప్రజా గొంతుక )కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 127 – రంగారెడ్డి నగర్ డివిజన్ "గాంధీ నగర్ ఐలా" నూతన కార్యవర్గం సభ్యులు పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద ను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ... గాంధీ నగర్ పారిశ్రామికవాడ నూతన కార్యవర్గం సభ్యులకు నా అభినందనలు. పారిశ్రామిక వాడలోని మౌళిక వసతుల కల్పనకు, అభివృద్ధికి నా మద్దతు ఎప్పుడూ ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో ఐలా చైర్మన్ పి. స్వామి గౌడ్, కార్యదర్శి వి. రవీందర్ రావు, సంయుక్త కార్యదర్శి టి.సుధాకర్, సభ్యులు వై.జగదీష్, ఎం.సురేష్, అఖిల్, శివకుమార్ తయాల్, శివార్జున్, భదృద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## భీమారం లో టేక్ వర్క్ షాప్ సీజ్



సెప్టెంబర్ 20 భీమారం ప్రజా గొంతుక ప్రతినిధి చంద్రశేఖర్ నాంపల్లి: మండల కేంద్రంలోని చౌదరి కాలనీలో ఉన్న నల్లల రాయలింగు టేక్ వర్క్ షాప్‌ను అటవీ అధికారులు సీజ్ చేశారు. ఈ విషయాన్ని ఎఫ్ఆర్ఓ రత్నాకర్ రావు వెల్లడించారు.భీమారం గ్రామానికి చెందిన చింతల ప్రదీప్, మగ్గిడి జీవన్, చింతల రాజ్ కుమారులు స్థానిక అటవీ ప్రాంతంలో చెట్లు నరికి స్మగ్లింగ్ చేస్తుండగా అటవీ సిబ్బంది పట్టుకున్నారు. విచారణలో వారు నరికి తెచ్చిన టేకు కర్రలను కొత్తగూడ కాలనీకి చెందిన నల్లల రాయలింగుకు విక్రయించినట్లు ఒప్పుకున్నారు.వారు మొత్తం భీమారం అడవి లో 21 టేకు చెట్లు నరికి అట్టి దుంగలను నల్లాల రాజలింగు కి అమ్మినట్లు తెలిపినారు. వాటి విలువ సుమారు గా రూ. 86426/-ఈ కేసు కు సంబంధించి విచారణ నిమిత్తం తేది: 20/09/2025 ఉదయం 10:00 కి ఫారెస్ట్ రేంజ్ ఆఫీస్ , మాంచెరిల్ కి హాజరు కావాలని నోటీసు ఇవ్వడం జరిగింది .

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం21 సెప్టెంబర్2025





## పిట్టల ఎల్లయ్య పల్లె స్కూల్‌లో బతుకమ్మ సంబరాలు...

**– ఉత్తమ టీచర్ సుమలతకు మాజీ సర్పంచ్ సన్మానం**

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంఓదెల మండలం పిట్టల ఎల్లయ్య పల్లె గ్రామంలో స్కూల్‌లో పేరెంట్స్ మీటింగ్, బతుకమ్మ పండగ సందర్భంగా బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా స్కూల్ టీచర్ సుమలతకు మండల స్థాయిలో ఉత్తమ టీచర్ అవార్డు లభించడంతో, మాజీ సర్పంచ్ పిట్టల సరిత రవికుమార్ ఆమెను సన్మానించారు. స్థానిక ప్రజల సహకారంతో, స్కూల్ చుట్టూ ఎమ్మెల్యే సహాయంతో 4.5 లక్షలతో పూర్తి చేసిన కాంపౌండ్ నిర్మించినందుకు గ్రామస్తులు మాజీ సర్పంచ్ సన్మానించారు. ఈ సంబరాలలో స్కూల్ హెచ్‌ఎం సంతోష్, టీచర్ సుమలత, రాయుళ్ల సుష్మ, అంగన్వాడి ఆయా మౌనిక, వీణ, లత, శ్రీవిద్య, లక్ష్మి, మధుర అమ్మ, కనకమ్మ, రాధ, మనవైన లక్ష్మి తదితరులు, అలాగే గ్రామ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## నెక్కొండ బస్టాండ్ అభివృద్ధి పరిశీలన

ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి వరంగల్ జిల్లా నెక్కొండ బస్టాండ్ ఆవరణలో మట్టి పోయడంతో ఈ సంవత్సరం వర్షాలకు మొత్తం బురదమయమైన నేపథ్యంలో ప్రయాణికులు బురదలో నడవలేని పరిస్థితి అనేక సమస్యల నేపథ్యంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆర్ టీ సి ఆర్‌ఎం విజయ్ భాను తో పరిశీలించి చేయాల్సిన అభివృద్ధి గురించి వివరించారు బస్టాండ్ లో సి సి మరియు బస్టాండ్ కి ముందు షాపింగ్ కాంప్లెక్స్ గురించి మరియు బస్టాండ్ భవానికి కలర్స్ తదితర అంశాలపై ఆర్ ఎం విజయ్ భాను కు వివరించారు నెక్కొండ బస్టాండ్ త్వరలో అన్ని రకాలుగా పూర్తిస్థాయిలో బస్టాండ్ అభివృద్ధి చేస్తామని ఆర్‌ఎం తెలిపారు ఈ కార్యక్రమం లో ఆర్టీసీ డిఎం లక్ష్మీ ప్రసన్న , టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, పెండెం రామానంద్ , కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్ రావు, మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, మండల అధ్యక్షులు బక్కి అశోక్, పట్టణ మండల ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్న కేశవులు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్స్ మాదటి శ్రీనివాస్ , లావుద్యా తిరుమల్, మండలకోశాధికారి కేవీ సుబ్బారెడ్డి, మండల ఉపాధ్యక్షులు గరికపాటి హన్మంత్ రావు, పోలిశెట్టి బాను, పట్టణ అధ్యక్షులు ఇదునూరి సాయికృష్ణ ,రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, నర్సంపేట కోర్టు ఏ జి పి బండి శివ, ఓబీసీ జిల్లా అధ్యక్షులు ఓర్సు తిరుపతి , మహిళా జిల్లా అధ్యక్షులు కర్నాటి పార్వతమ్మ, మార్కెట్ డైరెక్టర్స్ రావుల మహిపాల్ రెడ్డి, దూదిమెట్ల కొమురయ్య, కిసాన్ సెల్ మండలఅధ్యక్షులు గై లక్ష్మణ్, సోషల్ మీడియా కన్వినర్ రావుల తిరుపతి రెడ్డి, వజ్రలా వెంకట్ రెడ్డి బోడ శ్రీకాంత్, బోడ ప్రవీణ్ ,ఉప్పల లక్ష్మన్, బొడ్డుపల్లి యాదగిరి, బాధవత్ బీమన్న , ఉషిల్లపాటి రాజు, బొల్లెబోయిన సురేష్, లావుద్యా రమేష్, పసునూరి లక్ష్మినారాయణ, దొమ్మటి నారాయణ, దూదిమెట్ల రాజమౌళి ,రావుల రాజు ,మండలకాంగ్రెస్ నాయకులు, వ్యాపారస్తులు పాల్గొన్నారు




## గీత కార్మికులకు గీత బందును ప్రకటించాలి.

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్కల్లుగీతవృత్తితో జీవనోపాధి పొందుతున్న గీత కార్మికులను ఆధుకునే విధంగా ప్రభుత్వం గీతన్న బంధు పథకం ప్రవేశపెట్టి అమలు చేయాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎంవి రమణ అన్నారు శనివారం చౌటుప్పల్ మండలం ఎల్లగిరి వద్ద ఉన్న రిక్కల సత్తిరెడ్డి ఫంక్షన్ హాల్ లో చౌటుప్పల్ మండల కల్లుగీత కార్మిక సంఘం 10వ మండల మహాసభలో ఆయన మాట్లాడారు.గీతన్న బంధు పథకంతో గీతన్నల బ్రతుకులు మారుతాయని ఆశాబావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 5లక్షల కుటుంబాలు కల్లుగీత వృత్తిపై ఆధారపడి జీవనం సాగిస్తున్నాయని, ఈ వృత్తితో గీత కార్మికులకు ప్రమాదవశాత్తు చెట్టుపై నుంచి జారి పడి ఎంతో మంది కార్మికులు ప్రాణాలు కోల్పోగా, ఇంకా ఎందరో అంగ వైకల్యం చెందారని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన కార్మికుల కుటుంబాలకు, అంగ వైకల్యులైన కార్మికులకు ఎక్స్‌గ్రేషియా చెల్లింపులో తీవ్రజాప్యం జరుగుతోందని తెలిపారు. వెంటనే ఎక్స్‌గ్రేషియా మంజూరు చేయాలని కోరారు. ప్రతి జిల్లాలో ఒక నీరా, తాటి, ఈత ఉత్పత్తుల పరిశ్రమ ఏర్పాటు చేసి గీత సంఘం యువతీ, యువకులకు ఉపాధి కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం గీత కార్మిక సంఘం మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా బత్తుల లక్ష్మయ్య గౌడ్, అధ్యక్షుడిగా అశోక్ గౌడ్ ప్రధాన కార్యదర్శిగా అంతటి అశోక్ గౌడ్,ఉపాధ్యక్షులుగా ఉప్కాగుల రమేష్ గౌడ్, మల్లెగోని లక్ష్మయ్య గౌడ్, ఉప్కాగుల శ్రీనివాస్ గౌడ్,మారగోని మారయ్య గౌడ్, సహాయ కార్యదర్శులుగా పల్చం అంజయ్య గౌడ్, పొట్ట సాంబశివుడు గౌడ్, కోశాధికారిగా వల్లందాసు సతీష్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మహాసభలో కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బాలగోని జయరాములు జిల్లా అధ్యక్షులు రాగిరి కృష్ణయ్య, చౌటుప్పల్ గౌడ సంఘం అధ్యక్షులు చింతకింది అంజయ్య గౌడ్ అధిక సంఖ్యలో కల్లుగీత కార్మికులు పాల్గొన్నారు.




**కాలనీల సమగ్రాభివృద్ధే ప్రజాపాలన..**

## నెమలి అనిల్ కుమార్

ఉప్పల్ నియోజకవర్గం ప్రజా గొంతుక ప్రతినిధి మల్లాపూర్ డివిజన్ లోని భవాని నగర్ కాలనీలో ప్రధాన సమస్యగా ఉన్న బాక్స్ డ్రైన్ పనులు ఈరోజు ప్రారంభం అయ్యాయి .గత మూడు సంవత్సరాల క్రితం శంకుస్థాపన చేసి వదిలేసిన బాక్స్ డ్రైన్ పనిని ప్రారంభించాలని గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి ఆదేశాలతో కాప్రా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్(ఈ ఈ) శ్రీ నాగేందర్ ని 16-07-2025 రోజున భవాని నగర్ కాలనీ వాసులతో కలిసి వినతి పత్రాన్ని అందచేసిన విషయం తెలిసిందే .దీనికి స్పందనగా ఈరోజు బాక్స్ డ్రైన్ పనులు ప్రారంభం అవ్వడం తో కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు బాబా,నిర్మల దేవి ,శ్రీమన్నారాయణ ,మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ సంయుక్త కార్యదర్శి వి.శ్రీనివాస్ ,సీనియర్ నాయకులు కె.సురేష్ గౌడ్, కే.అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## మోడల్ పాఠశాల లో బతుకమ్మ వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని మోడల్ స్కూల్ మరియు కాలేజీ యందు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు జరుపుకునే పూల పండుగ బతుకమ్మను చిన్నారి విద్యార్థినిలు నిర్వహించారు. అదేవిధంగా దసరా ఉత్సవాలను కూడా జరుపుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రజలందరికీ బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న మహిళా ఉపాధ్యాయురాల్లు చక్కని పాటలతో బతుకమ్మ లాడారు దీంతో పాఠశాల వాతావరణం అంతా సందడిగా మారింది. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థుల పాల్గొన్నారు.



## ప్రకృతిని ఆరాధించే గొప్ప పండుగ బతుకమ్మ...

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంతెలంగాణలో బతుకమ్మ పండుగను చాలా వైభవంగా జరుపుకుంటారని, ప్రకృతిని ఆరాధించే గొప్ప పండుగని గౌరవ మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ దాసరి మమత రెడ్డి గారు అన్నారు. శనివారం పెద్దపల్లి పట్టణంలోని ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాలలో సందడిగా ఏర్పాటుచేసిన ట్రినిటీ ఇంజనీరింగ్ బతుకమ్మ ఉత్సవ వేడుకలకు మాజీ మున్సిపల్ చైర్పర్సన్ డాక్టర్ దాసరి మమత రెడ్డి గారు అతిథిగా హాజరయ్యారు. ట్రినిటీ విద్యాసంస్థల్లో అందిస్తున్న విద్యా విధానం చాలా ఆదర్శమైనదని, ప్రముఖంగా విద్యాసంస్థల అధినేత గౌరవ మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి గారు దృఢ సంకల్పం చాలా ఆదర్శనీయమని కొనియాడారు. అనంతరం అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్ మాట్లాడుతూ ట్రినిటీలో సాంస్కృతి సంప్రదాయం పాటించడం ఒక గొప్ప ఆనవాత్యాన్ని ఈ సంవత్సరం కూడా బతుకమ్మ పండుగను వైభవంగా జరుపుకుంటున్నాం అన్నారు.. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ మనీ గణేష్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సురేష్, హెచ్ ఓ డి లు , డాక్టర్ ఆరిఫ్, ప్రభాకర్, వంశీ, పద్మిని, స్వాతి, లక్ష్మి మరియు ఉపాధ్యాయులు రాజిరెడ్డి, వంశీ తదితరులు పాల్గొన్నారు.

**మెగా హెల్త్ క్యాంపును ప్రారంభించిన**

## భాజపా జిల్లా అధ్యక్షుడు రమేష్




తరిగొప్పుల మండలం ప్రజా గొంతుక ప్రతినిధి తరిగొప్పుల మండలం భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు ఆవుల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ గారి జన్మదిన సందర్భంగా సేవా పక్షం కార్యక్రమంలో భాగంగా తరిగొప్పుల మండల కేంద్రంలోనీ రైతు వేదిక నందు ఉచిత మెగావైద్య శిబిరం మెడికవర్, శరత్ ఐ కేర్ వైద్య బృందాలచే ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమా నికి ముఖ్యఅతిథిగా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్ విచ్చేసి మెగా హెల్త్ క్యాంపు ప్రారంభించిన అనంతరం క్యాంపును ఉద్దేశించి మాట్లాడుతూ ఆరోగ్య భారత్ లక్ష్యంగా ఈరోజు తరిగొప్పుల మండలంలో నలుమూలల నుండి వచ్చిన సుమారు 300 మందికి కంటి పరీక్షలు, గుండె సంబంధిత ఈసీజీ, బిపి ,షుగర్ టెస్ట్ చేసి తగు మందులు కళ్ళజోళ్ళు ఇవ్వడం జరిగిందన్నారు .ప్రతి ఒక్కరూ పరిశుభ్రతను పాటించి ఆరోగ్యం పట్ల అవగాహనను కలిగి ఉండాలని అన్నారు .ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ఉమారాణి జిల్లా ఉపాధ్యక్షులు దేవర ఎల్లయ్య సేవా పక్షం జిల్లా కన్వీనర్ శశిధర్ రెడ్డి , జిల్లా సీనియర్ నాయకులు బల్ల శ్రీనివాస్, జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు ఎడలి రామ్ నర్సింహారెడ్డి, మండల ప్రధానకార్యదర్శి కొన్ని రాజు, మండల యువమోర్చా అధ్యక్షులు చిలువేరి వెంకటేష్,సోషల్ మీడియా మండల కన్వీనర్ కలకుంట్ల రాజేందర్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు కావటి రాజు, పెదబోయిన రాజు అరవింద్ , బూత్ అధ్యక్షులు శ్రీకాంత్ నాయక్, అంకం నాగభూషణం,రాజశేఖర్, అనిల్ నాయక్, సాంబరాజు రాజు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

**మల్యాల మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన**

## కార్యదర్శిగా నరేష్



ప్రజా గొంతుక / మల్యాల సెప్టెంబర్ 20మల్యాల మండలం మధుట్ల గ్రామానికి చెందిన చెట్పల్లి. నరేష్ ని శు క్రవారం మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ మండల అధ్యక్షులు ఆనంద రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం నూతనంగా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన నరేష్ కు ప్రొసీడింగ్ అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## మల్కాజిగిరి కృష్ణను పరామర్శించిన నాయకులు



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్చౌటుప్పల్ మండలం దండు మల్కాపూర్ గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ మల్కాజ్గిరి కృష్ణ గారి తల్లి గారు ఇటీవల మరణించారు శనివారం మల్కాజ్గిరి సుక్కమ్మ గారి దశదిన కార్యక్రమం సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది నివాళులర్పించిన వారిలో చౌటుప్పల్ మున్సిపల్ నాయకులు తాడురి పరమేష్,మాజీ వార్డు మెంబర్ దేప శ్యాంసుందర్ ముదిరాజ్, బుర్ర ముత్యాలు గౌడ్,ఎలకరాజు లింగస్వామి, పల్లెకాడు దర్శన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు  చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# వృద్ధులువితంతువులువికలాంగుల నిరసన





(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 20:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల ముందు ఈరోజు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో వృద్ధులు,వితంతువులు,వికలాంగులు నిరసన తెలిపారు.గ్రామ సెక్రటరీలకు వినతిపత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఎస్పీ రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి రావుగల బాబు మాదిగ,ఎమ్మార్పీఎస్ మహేశ్వరం మండల ఇన్చార్జి బక్కని రవి మాదిగ హాజరయ్యారు.అనంతరం మాట్లాడుతూ:-కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీ ప్రకారం వికలాంగులకు రూ.6,000,ఇతర ఆసరా పెన్షన్లు రూ.4,000,తీవ్ర వికలాంగులకు రూ.15,000 వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఇప్పటి వరకు పెండింగ్లో ఉన్న బకాయిలను చెల్లించడంతో పాటు కొత్త దరఖాస్తుదారులందరికీ దరఖాస్తు తేదీ నుండి పెన్షన్ మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.లేని పక్షంలో వృద్ధులు,వితంతువులు,వికలాంగులశక్తిఏంటోత్వరలోనేచూపిస్తామనిహెచ్చరించారు.ఈనిరసనకార్యక్రమంకల్వకోల్,గట్టుపల్లి,నాగారం,దుబ్బచర్ల,ఆకన్‌పల్లి, మంచన్పల్లి,నాగిరెడ్డిపల్లి,సుభాన్‌పూర్,పెండ్యాల,రావిరాల,గంగారం,తుమ్మలూరు తదితర గ్రామాలలో జరిగింది.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మహేశ్వరం మండల అధ్యక్షుడు ఎర్ర గణేష్ మాదిగ,ఎంఎస్పీ మహేశ్వరం మండల అధ్యక్షుడు ఎర్ర కృష్ణ మాదిగ,మాజీ మండల అధ్యక్షుడు జంగన్న మాదిగ,మండల ప్రధాన కార్యదర్శి అర్జున్ మాదిగ,ఎమ్మార్పీఎస్ మండల సోషల్ మీడియా కన్వీనర్ శ్రీకాంత్ మాదిగ,గూడెం రాములు మాదిగ,ఆశపల్లి శంకరయ్య మాదిగ,కొండని మహేందర్ మాదిగ తదితరులు.భారీ ఎత్తున వృద్ధులు, వితంతువులు, వికలాంగులు పాల్గొని తమ ఆవేదనను వ్యక్తం చేశారు.



# ఫారెస్ట్ అధికారులపై కేసు నమోదు చేయాలి

ప్రజా గొంతుక సెప్టెంబర్ 20 అశ్వరావుపేట నియోజకవర్గ ప్రతినిధిఅశ్వరావుపేట మండలం వాగోడ్డు గూడెం గ్రామంలో రాత్రి సమయంలో ఫారెస్ట్ అధికారులు చేతికి వచ్చిన పంటను పీకి వేశారని,ఇది దుర్మార్గమైన చర్య అని వారి మీద చట్టప్రకారంగా వెంటనే చర్యలు తీసుకొని ఉద్యోగాల నుంచి తొలగించాలని అశ్వరావుపేట స్థానిక పోలీస్ స్టేషన్లో అలాగే సంబంధిత శాఖలకు బాధితులు ఫిర్యాదు చేయడం జరిగింది.పంటలను ధ్వంసం చేయడం అనేది పనికిమాలిన చర్య అని వాస్తవ సాగులో ఉన్నటువంటి భూమిలో రాకూడదు అని అనేక చట్టాలు ప్రొవిజన్ లు ఉన్న వాటి మొత్తం కూడా పట్టించుకోవడంలేదని,వీరి మీద తక్షణమే చర్యలు తీసుకోవాలని లేనియెడల ఆదివాసి సేన ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.పోలీసులు సివిల్ వివాదాల్లో విచ్చలవిడిగా తల దూర్చుతున్నారని ఇది రాజ్యాంగ విరుద్ధమని ఇలాంటి చర్యలు పునరావృతం అయితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. సెప్టెంబర్ 21 ఆదివారం అశ్వరావుపేట మండలం లో జరిగే ర్యాలీలో ఆదివాసి సేన కార్యకర్తలు అలాగే ఆదివాసీలు పెద్ద ఎత్తున తరలిరావాలని ఈ ర్యాలీలో ఆయా మండల బాధ్యులు మహిళా కమిటీ సభ్యురాలు అందరూ తప్పకుండా రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆదివాసి సేన నాయకులు వగ్గల వెంకటేష్,సోందెం సుమన్ బాబు,కురసం బాబూరావు,కనితి వెంకటేష్ మహిళా నాయకురాలు నేతి సోమమ్మ కురుస సునీత విద్యార్థి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రకృతి పూజించే సాంస్కృతి తెలంగాణకే సొంతం..

మద్దూర్, సెప్టెంబర్ 20ప్రజా గొంతుక ప్రతినిధివల్లంపట్ల గ్రామ పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు ఫాతిమా రాణి, రజిత, శ్రీలత, రమాదేవి ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో పిల్లలతో కలిసి బతుకమ్మ ఆడారు.విద్యార్థులు సంప్రదాయ వేషధారణలో పాల్గొని పాటలు పాడుతూ, ఉత్సాహంగా చుట్టూ తిరుగుతూ సందడి చేశారు. బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని వారు పేర్కొన్నారు.పూలతో సజీవ సౌందర్యాన్ని ప్రతిబింబించే ఈ పండుగను విద్యార్థులలో భక్తి భావం మరియు సాంస్కృతిక విలువలను పెంపొందించేందుకు నిర్వహించామని తెలిపారు.ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులుకొండ శ్రీధర్ విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# అంగరంగ వైభవంగా బతుకమ్మ వేడుకలు



మహమ్మదాబాద్ సెప్టెంబర్ 20 ప్రజా గొంతుక న్యూస్మహబూబ్ నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండలం దేశాయ్ పల్లి ఎక్స్ రోడ్ లోఅక్షర గ్రామర్ స్కూల్ ప్రాంగణంలో తెలంగాణ రాష్ట్ర ఆత్మను ప్రతిబింబించే అద్భుతమైన పండుగ "బతుకమ్మ" ను ఘనంగా నిర్వహించాము.ఈ కార్యక్రమంలో విద్యార్థినులు అందంగా పూలతో బతుకమ్మలను అలంకరించి పాటలు పాడుతూ నృత్యం చేస్తూ సంప్రదాయాన్ని ప్రతిబింబించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, అధ్యాపకులు ఉత్సాహంగా పాల్గొని ఈ పండుగ ప్రత్యేకతలను వివరించారు.బతుకమ్మ వేడుక ద్వారా మన తెలంగాణ సంప్రదాయం, సంస్కృతి, మహిళా శక్తి, ప్రకృతి పట్ల గల ఆరాధనను విద్యార్థులకు తెలియజేయడం జరిగింది.ప్రధానోపాధ్యాయులు ప్రహ్లాద్ రెడ్డి మాట్లాడుతూ %-% "బతుకమ్మ పండుగ పూల పండుగ మాత్రమే కాదు, ప్రకృతి, పర్యావరణం, కుటుంబ బంధాలను కాపాడే సంస్కృతి. విద్యార్థులు ఈ సంప్రదాయాన్ని తెలుసుకోవాలి" అన్నారు.

కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడానికి కృషి చేసిన టీచర్లకు మరియు పాల్గొన్న విద్యార్థులకు స్కూల్ యాజమాన్యం ధన్యవాదాలు తెలియజేస్తుంది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజు, సువర్ణ, ప్రవళిక, నాగలక్ష్మి, కృష్ణమ్మ, మనిషా, కవిత, షాజిదా, అస్మిత, అర్చన, చెన్నమ్మ మరియు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు

# బతుకమ్మ సంబరాలు

(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ)



సెప్టెంబర్:20:: మద్దూరు న్యూస్::తెలంగాణ సాంప్రదాయ సాంస్కృతికకు ప్రతీకగా నిలిచిన బతుకమ్మ పండుగ సందర్భంగా, మద్దూరు మండలంలోని గాగిల్లాపుర్ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు హరి ప్రసాద్ మరియు రేబర్తి గ్రామ ప్రభుత్వ పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయుడు బాకీ చంద్రబాను ఆధ్వర్యంలో బతుకమ్మ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాలలోని విద్యార్థి విద్యార్థులు శనివారం నాడు ముందస్తు బతుకమ్మ సంబరాలు నిర్వహించగా సంబరాలు అంబరాన్నాంటాయి. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులు విద్యార్థినిలు రంగురంగుల పూలతో బతుకమ్మను పేర్చి పాఠశాల ముందు ఆట స్థలంలో బతుకమ్మ పెట్టి వృత్తాకారంలో బతుకమ్మ ఆటను ఆడి నృత్యాలతో అలరించారు. ఈ సందర్భంగా మహిళ ఉపాధ్యాయులు మాట్లాడుతూ, సంస్కృతి సంప్రదాయాలకు మన తెలంగాణ రాష్ట్రం నిలయమైందన్నారు. రంగురంగుల పూలను దేవతగా కొలిచి పువ్వులనే బతుకమ్మగా పేర్చి గౌరమ్మను పెట్టి మన తెలంగాణలో దేవతగా కొలిచే బతుకమ్మ సంబరాలు నిర్వహించడం మన అదృష్టమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం సరళ, అనురాధ, శిరీష, వెంకటరాజు, బాలరాజు, రవితేజ, చంద్రకళ, ఉమారాణి, మానస, మరియు రేబర్తి పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు



# విజన్ స్కూల్లో ఘనంగా బతుకమ్మ సంబరాలు.

వెంకటాపురం సెప్టెంబర్ (20) ప్రజా గొంతుక న్యూస్ రిపోర్టర్ సతీష్ : ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలోని విజన్ స్కూల్లో శనివారం బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాలకవర్గం సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పుష్పాలతో బతుకమ్మలు తయారు చేసి, సాంప్రదాయ గీతాలతో నృత్యాలు చేశారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రసంగాలు జరిగి విద్యార్థులు బతుకమ్మ పండుగ ప్రాధాన్యతను వివరించారు. పాఠశాల యాజమాన్యం ప్రతినిధి బాహుబలేంద్రుని వెంకట రామారావు మాట్లాడుతూ, "సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థుల్లో సాంప్రదాయాల పట్ల గౌరవాన్ని పెంపొందిస్తాయి" అన్నారు. పోటీల్లో పల్నాటి శాన్వి శ్రీ ప్రథమ బహుమతి, చెన్నం శ్రీవల్లి ద్వితీయ బహుమతి, తోట నిఖిత తృతీయ బహుమతి సాధించారు. న్యాయ నిర్ణయితలుగా అమరావతి అరుణ, కొండూరి గీత, బచ్చు జ్యోత్స్న, గుర్రం స్వర్ణ వ్యవహరించారు.

# నివాళులర్పించిన శ్రీరాములు యాదవ్



(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 20:) రంగారెడ్డి జిల్లామహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల తుమ్మలూరు గ్రామానికి చెందిన బిజెపి సీనియర్ నాయకులు,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడారి జంగయ్య యాదవ్ సోదరుడు శ్రీ కడారి బాబు స్వర్గస్తులయ్యారు.విషయం తెలుసుకున్న రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ అందెల శ్రీరాములు వారి నివాసానికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన బాబు ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ,వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరం మండల బిజెపి అధ్యక్షుడు యాదిష్,రాష్ట్ర నాయకులు,జిల్లా నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు,మండల నాయకులు తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.



# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ప్రజా గొంతుక న్యూస్ చౌటుప్పల్ చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగారం గ్రామ పరిధిలోని దేవాలయం చెరువు పూర్తిగా నిండిన సందర్భంగా ఎంపీడీవో అంజి రెడ్డి గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ నితీష్ కుమార్ కలిసి చెరువును సందర్శించడం జరిగినది.చెరువు నిండిన సందర్భంగా చెరువు కట్టను అదేవిధంగా అలుగు ప్రాంతాన్ని పరిశీలించడం జరిగినది.వరదల వల్ల వాగులు ఉప్పొంగి ప్రవహిస్తున్నందువల్ల ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండడానికి చెరువు చుట్టుముట్టు ప్రాంతాలను పరిశీలించి ప్రజలను అప్రమత్తం చేయాలని వారు గ్రామ అధికారులకు సూచించారు.ప్రజలు వాగుల వద్దకు పోకుండా చెరువు దగ్గరికి జనాలు వెళ్ళకుండా ఎటువంటి ప్రమాదం జరగకుండా చూసుకోవాలని గ్రామ పంచాయతి సిబ్బందికి తెలియజేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి పద్మజ, కారోబార్ చింతకింది రమేష్ గ్రామపంచాయతీ సిబ్బంది బొమ్మ బిక్షం తదితరులు పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం21
సెప్టెంబర్2025



## ఘనంగా బతుకమ్మ సంబరాలు

గండీడ్ సెప్టెంబర్ 20 ప్రజా గొంతుక న్యూస్మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలం చిన్నవార్వాల్ ప్రాథమిక పాఠశాలలో బతుకమ్మ సంబరాలు ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు కలిసి ఘనంగా చేసుకోవడం జరిగింది. బతుకమ్మ పాటలతో సాంస్కృతిక విన్యాసాలు కోలాటం బొడ్డెమ్మ ఇతరత్రా ఆటలు ఆడుతూ విద్యార్థులు సంతోషంగా గడిపారు. తరువాత బతుకమ్మను చెరువులో నిమజ్జనం చేయడం జరిగింది. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు అంగడి అరుణదేవి ఉపాధ్యాయులు పగిడ్యాల్ బోరు కృష్ణయ్య,బి.మల్లేష్, కె. వెంకటయ్య, కె.సికిందర్, తుకారాం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.




## బిజెపి కార్యాలయంలో రక్తదాన శిబిరం

(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 20:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ బిజెపి కార్యాలయంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 75వ జన్మదినాన్ని పురస్కరించుకొని సేవ పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయబడింది.ఈ కార్యక్రమాన్ని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు రామిడి వీర కర్ణ రెడ్డి ఆధ్వర్యంలో సంగం బ్లడ్ బ్యాంక్ సమక్షంలో నిర్వహించారు.ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్, జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్,మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు ప్రధాన అతిథులుగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు.శ్రీరాములు మాట్లాడుతూ,సేవా భావనతో రక్తదానం చేయడం ఒక గొప్ప పని అని,మోదీ జన్మదినాన్ని సామాజిక సేవలతో జరుపుకోవడం ప్రతి కార్యకర్తకు గర్వకారణమని తెలిపారు.రక్తదాన ద్వారా అనేక ప్రాణాలను కాపాడవచ్చని,యువత ఈ తరహా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు,కార్పొరేషన్ మాజీ అధ్యక్షులు, ఎంపీటీసీ సభ్యులు, బిజెపి నాయకులు మరియు స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

## పేదింటి బిడ్డకు ఎంబిబిఎస్ సీట్

### గాంధీ ప్రభుత్వ వైద్య కళాశాలలో ఫ్రీ సీటు సాధించిన ఇలిటం సుశాంత్.



(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ) సెప్టెంబర్:20:: మద్దూరు న్యూస్::సిద్దిపేట జిల్లా, మద్దూరు మండలం, లద్నూరు గ్రామానికి చెందిన పేదింటి బిడ్డకు నీట్ 2025 ఎంట్రెన్స్ ఎగ్జామ్ లో ప్రభుత్వ వైద్య కళాశాలలో ఫ్రీ ఎంబీబీఎస్ సీటును సాధించాడు, వివరాల్లోకి వెళితే సిద్దిపేట జిల్లా, మద్దూరు మండల పరిధిలోని లద్నూరు గ్రామానికి చెందిన ఇలిటం సుమలత పెద్ద కుమారుడు ఇలిటం సుశాంత్ 2025 మెడికల్ ఎంట్రన్స్ లో ఉత్తీర్ణత సాధించి సికింద్రాబాద్ గాంధీ ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎంబిబిఎస్ సీటును సాధించాడు. నీట్ 2025 ఎంట్రెన్స్ క్వాలీఫై అయ్యి ఎంబిబిఎస్ సీటు సాధించిన ఇలిటం సుశాంత్ కు కుటుంబ సభ్యులు మరియు స్నేహితులు, వారి బంధువులు అభినందిస్తూ, శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా సుశాంత్ మాట్లాడుతూ పోటీ ప్రపంచంలో కష్టపడి ఇష్టంతో చదివితేనే ఏదైనా సాధించగలమని తెలిపారు. తను ఎంబిబిఎస్ సీటు సాధించడానికి గల ముఖ్య కారకులు వారి తల్లిదండ్రులని, అదేవిధంగా వారి ఉపాధ్యాయులని తెలియజేస్తూ, తను ఉన్నత స్థాయికి చేరుకోవడానికి కృషిచేసిన ప్రతీ ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.









## కె ఎస్ ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు

మహమ్మదాబాద్ సెప్టెంబర్ 20 ప్రజా గొంతుక న్యూస్మహబూబ్ నగర్ జిల్లామహమ్మాదాబాద్ మండలంలోని శనివారం రోజున బీజేపీ మండల నాయకులు సేవ దివాన్ 2025 కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది.బీజేపీ జిల్లా నాయకులు కృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు పోటీ పరీక్షలతో పాటు వివిధ సామాజిక,దేశభద్రత అభివృద్ధి పై అవగాహనా కలిగి ఉండాలి.ఉన్నత ఉద్యోగాలు పొంది మన తల్లిదండ్రులకు,గురువులకు గ్రామానికి ఆదర్శంగా ఉండేలా కష్టపడి చదవాలని కోరారు.ప్రభుత్వ జూనియర్ కాలేజీలో బాలికల ఉన్నత పాఠశాలలో వ్యాసరచన పోటిల్లో పాల్గొన్న విద్యార్థులకు కె ఎస్ ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బహుమతులు అందజేసి ఆర్థిక సహాయం చేశారు.విశ్వహిందూ పరిషత్ నాయకులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఇలాంటి పోటీలు నిర్వహిస్తాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో. మహమ్మదాబాద్ బీజేపీ మండల అధ్యక్షులు ముస నరసింహ,ప్రధాన కార్యదర్శి నవీన్,బీజేవైఎం అధ్యక్షులు హరి ప్రసాద్,వి హెచ్ పి నాయకులు కోమిరే దస్తయ్య,శివకుమార్,మధు, ఆంజనేయులు,వినయ్,ప్రభుత్వ ఉపాధ్యాయులు,జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## ఘనంగా బతుకమ్మ సంబరాలు

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్బతుకమ్మ పండుగను పురస్కరించుకొని జడ్పిహెచ్ఎస్ కొయ్యలగూడెం పాఠశాలలో విద్యార్థులు రంగురంగుల పూలతో బతుకమ్మలు పేర్చి ఆటపాటలతో చక్కగా బతుకమ్మలు ఆడారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాల్వాది దుర్గయ్య మాట్లాడుతూ బతుకమ్మ పండుగ యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేశారు బతుకమ్మ పండుగ అంటే ఏమిటి బతుకమ్మ పండుగ ఎందుకు జరుపుకుంటారు మన సంస్కృతి సాంప్రదాయాలు గురించి విద్యార్థులకు చక్కగా వివరించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియా కోఆర్డినేటర్గా కొయ్యడ రాజు నియామకం



తరిగొప్పుల సెప్టెంబర్ 20ప్రజా గొంతుక ప్రతినిధి హైదరాబాద్ గాంధీభవన్లో శుక్రవారం జరిగిన కాంగ్రెస్ సోషల్ మీడియా సమావేశంలో జనగాం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ,ఎంపీ చామళ్ళ కిరణ్కుమార్ రెడ్డి, కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి, భువనగిరి పార్లమెంట్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ శ్రవణ్ రెడ్డి సమక్షంలోతరిగొప్పుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు వగలబోయిన యాదగిరి ఆదేశాల మేరకు, జిల్లా కోఆర్డినేటర్ సమక్షంలో తరిగొప్పుల మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్గా కొయ్యడ రాజు నియమితులయ్యారు.ఈ సందర్భం గా కొయ్యడ రాజు మాట్లాడుతుకాంగ్రెస్ పార్టీపై నాకు ఉన్న విశ్వాసం, విధేయత జీవితాంతం నిలిచే నిబద్ధత. నాకు అప్పగించిన ఈ బాధ్యతను గుండె నిండా గౌరవంగా భావిస్తున్నాను. పార్టీ ఏ పని అప్పగించినా చిన్నదైనా, పెద్దదైనా హృదయపూర్వకంగా నిర్వర్తిస్తాను. పార్టీ సిద్ధాంతాలు, సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు చేరేలా కృషి చేస్తాను. ప్రతిపక్షాల తప్పుడు ప్రచారాన్ని ఎదుర్కొంటూ కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురేలా ఎల్లప్పుడూ శ్రమిస్తాను. నా శక్తి, సమయం, కృషి అంతా కాంగ్రెస్ పార్టీ గెలుపుకే అంకితం చేస్తాను" అని అన్నారు.

## ఆటో, మోటార్ సైకిల్ ఢీ, ఒకరికి తీవ్ర గాయాలు

వెంకటాపురం సెప్టెంబర్ (20) ప్రజా గొంతుక న్యూస్ రిపోర్టర్ సతీష్ : ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రమైన శివాలయం మూల మలుపు వద్ద శనివారం సాయంత్రం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..



ఎదురెదురుగా వస్తున్న మోటార్ సైకిల్, ఆటో ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఉప్పెడు గొల్లగూడెం గ్రామానికి చెందిన నూకల సూరయ్య తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన సూరయ్యను వెంటనే వెంకటాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఢీకొన్న అనంతరం ఆటో డ్రైవర్ వాహనం తో సహా పరారయ్యాడని సమాచారం. ఈ ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.







## ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనికి

-ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని పరిశీలించిన "జిల్లా పరిషత్ సీఈవో సిహెచ్ రమేష్".

(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ) సెప్టెంబర్:20:: మద్దూరు న్యూస్::మండలంలోని మద్దూరు మరియు లద్నూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను శనివారం నాడు, జిల్లా పరిషత్ సీఈవో సిహెచ్ రమేష్ అకస్మికంగా తనిఖీ చేయ్యడం జరిగింది. భాగంగా ఆరోగ్య కేంద్రాలలో జరుగుతున్న మరమ్మత్తు పనులను పరిశీలించి, జిల్లా పరిషత్ నిధుల ద్వారా మంజూరైనటువంటి పనులతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు కావలసిన మౌలిక వసతుల ఏర్పాటు కోసం మెడికల్ ఆఫీసర్ తో మాట్లాడి కావలసిన పనులు చేయాలని పిఆర్ఏఈ కి సూచించారు. అనంతరం లాద్నూరు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించి, ఇండ్ల నిర్మాణాన్ని త్వరగతిన సకాలంలో పూర్తి చేయాలని లబ్ధిదారులకు పలు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎస్ రామ్మోహన్, ఇన్చార్జ్ ఎంపీఓ జి వెంకటేశ్వర్లు, పిఆర్ఏఈ గౌస్ మొయినుద్దీన్ ఖాద్రీ, హౌసింగ్ ఏఈ సహాని, లధ్నూరు మెడికల్ ఆఫీసర్, జిల్లా పరిషత్ సూపరింటెంట్ రమణ, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, మరియు తదితరులు పాల్గొన్నారు.





## అంగరంగ వైభవంగబతుకమ్మ సంబురాలు

నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: సెప్టెంబర్:20హాలియా: స్థానిక కృష్ణవేణి హైస్కూల్ నందు ముందస్తు బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు రంగు రంగుల పువ్వులతో అందంగా బతుకమ్మలను తీర్చిదిద్దారు.బతుకమ్మపాటలుపాడుతూచప్పట్లతో,కోలాటాలతోడాన్సులజరిగి నజిచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మెన్ నిమ్మలలక్ష్మారెడ్డిజి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు మన తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలనుతెలుసుకొని గౌరవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గోన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులు పంపిణీలో రాష్ట్రంలో పెద్దపల్లి ప్రత్యేక స్థానం..





ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని నందన గార్డెన్స్ లో పెద్దపల్లి నియోజకవర్గ పరిధిలోని 820 మంది సీ.ఎం.ఆర్.ఎఫ్ (ముఖ్యమంత్రి సహాయనిది) లబ్ధిదారులకు రూ.2,64,06,900/- (రెండు కోట్ల అరవై నాలుగు లక్షల ఆరు వేల తొమ్మిది వందలు) విలువ గల చెక్కులను మరియు పెద్దపల్లి మండల మరియు పట్టణానికి సంబంధించిన 133 మంది కళ్యాణ లక్ష్మి %ఢ% షాది ముబారక్ లబ్ధిదారులకు రూ.1,33,15,428/- (ఒక కోటి ముప్పై మూడు వేల పదిహేను వేల నాలుగు వందల ఇరవై ఎనిమిది) విలువ గల చెక్కులను స్థానిక తహసీల్దార్ మరియు స్థానిక నాయకులతో కలిసి పంపిణీ చేసిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ సందర్భంగా మాట్లాడుతూ..పెద్దపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 820 మంది లబ్ధిదారులకు రూ.2.64 కోట్ల రూపాయల విలువ గల చెక్కులను మరియు పెద్దపల్లి మండలం, పట్టణానికి సంబంధించిన 133 మంది లబ్ధిదారులకు రూ.1.33 కోట్ల విలువ గల చెక్కులను స్థానిక నాయకులతో కలిసి పంపిణీ చేయడం జరిగిందని పేద ప్రజల ఆనందమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. పెద్దపల్లి నియోజకవర్గాన్ని అగ్రగామిగా నింపేందుకు అహర్నిశలు కష్టపడుతున్నామని తెలిపారు. ప్రవేటు ఆసుపత్రులకు ధీటుగా పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యసేవలను అందిస్తుందని ప్రభుత్వ ఆసుపత్రి సేవలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి పిలునిచ్చారు. ప్రభుత్వ ఆసుపత్రిని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తూ ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో జిల్లా కలెక్టర్ మరియు మేము నిరంతరం పని చేస్తున్నామని గుర్తు చేశారు. కోట్ల రూపాయలను వెచ్చించి అధునాతన హంగులతో ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకలకు ఆధునీకరణ చేస్తున్నామని అన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి కోసం దరఖాస్తు చేసుకునే వారికి అన్ని రకాల సౌకర్యాలను తమ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేశామని ప్రజలందరూ స్వేచ్ఛగా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ప్రభుత్వ ఆసుపత్రులపై దృష్టి సారించి వాటిని అభివృద్ధి పరుస్తున్నారని ప్రజలందరూ ప్రభుత్వ ఆసుపత్రి సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పెద్దపల్లి నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి తహసీల్దార్ రాజయ్య, వ్యవసాయ మార్కెట్ చైర్మన్లు ఈర్ల స్వరూప, మినుపాల ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్, మాజీ సర్పంచ్ పిట్టల రవికుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో లబ్ధిదారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# పాత్ర పురం గ్రామ శివారులో మావోయిస్టుల లేక కలకలం



వెంకటాపురం సెప్టెంబర్ (20) ప్రజా గొంతుక న్యూస్ రిపోర్టర్ సతీష్ : ములుగు జిల్లా, నూగురు వెంకటాపురం మండలం పాత్ర పురం గ్రామ శివారులో మావోయిస్టు కరపత్రాలు వెలిశాయి. సీపీఐ మావోయిస్టు 21వ స్థాపన వారోత్సవాలను సెప్టెంబర్ 21 నుంచి 27 వరకు దేశవ్యాప్తంగా విప్లవ స్ఫూర్తితో నిర్వహించాలని మావోయిస్టు పార్టీ ప్రజలకు పిలుపునిచ్చింది. పార్టీని, పీఎల్జీఏను ఐక్య సంఘాలను విప్లవోద్యమాలను కాపాడుకుందామని కరపత్రాల్లో పేర్కొంది. కగార్ ఆపరేషన్ను విఫలం చేసేందుకు విశాల ప్రజారాశులను వర్గ పోరాటంలో గెరిల్లా యుద్ధంలో సమీకరిద్దాం..శత్రువుకు అభేద్యంగా పార్టీని తీర్చిదిద్దుకుందామని పేర్కొంది. విప్లమోద్యమ వెనుకంజ స్థితిని అధిగమించే సమర్థతలను పెంచుకుందాం పార్టీ శ్రేణులకు పీఎల్జీఏ బలగాలకు విప్లవ ప్రజా నిర్మాణాలకు ప్రజానీకానికి సీపీఐ మావోయిస్టు కేంద్ర కమిటీ పిలుపునిచ్చిందంటూ కర్రపత్రాల్లో పేర్కొంది

# బతుకమ్మ సంబరాలు.



ప్రజా గొంతుక న్యూస్/కాల్వశ్రీరాంపూర్/రిపోర్టర్ నూక రాందాసు కాల్వశ్రీరాంపూర్ మండలం ఊషన్నపల్లి ప్రభుత్వ ఆంగ్ల మాధ్యమ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య ముందస్తు బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. శనివారం ఉదయాన్నే పిల్లలు అందంగా ముస్తాబై బతుకమ్మలతో పాఠశాలకు చేరుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య మ్యూజిక్ సిస్టం ఏర్పాటు చేయడంతో బతుకమ్మ పాటలకు పిల్లలు దరువులు వేశారు. ఆనందోత్సాహాలతో చిందులు వేశారు. బతుకమ్మ, ఉయ్యాల, కోలాటపాటలతో నృత్యాలు చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య మాట్లాడుతూ పండుగలు మన సంస్కృతీ, సంప్రదాయాలను ప్రతిబింబిస్తాయని, అవి మన వారసత్వ సంపదలని అన్నారు. అందుకోసమే ముందస్తుగా పాఠశాలలో బతుకమ్మ సంబరాలను నిర్వహించినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య, ఉపాధ్యాయుడు సురేష్ కుమార్, పిల్లలు వారి తల్లిదండ్రులు, పలువురు పాల్గొన్నారు.

# ఏనుగు జంగారెడ్డి కి గ్లోబల్ శాంతి అవార్డు



(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 20) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ కందుకూరు మండల కేంద్రానికి చెందిన ఏనుగు జంగారెడ్డికి టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏనుగు జంగారెడ్డికి గ్లోబల్ శాంతి అవార్డు 2025 ఎంపిక. గత 25 సంవత్సరాలుగా నిరంతరం సమాజసేవ, బలహీన వర్గాల అభివృద్ధి కి సేవలందిస్తూ, ప్రస్తుతం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఏనుగు జంగారెడ్డికి రాష్ట్రం నుంచి ఒక్కరికి ఇచ్చే గ్లోబల్ పీస్ అవార్డు అంతర్జాతీయ శాంతి దినోత్సవం సందర్భంగా ఎంపిక చేసినట్లు తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ రాష్ట్ర కో ఆర్డినేటర్ ఢిల్లీ శివకుమార్ ముదిరాజ్ వేదిక పత్రికా ప్రకటనలో తెలిపారు. రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలంలోని దెబ్బడగూడ గ్రామం కి చెందిన ఏనుగు జంగారెడ్డి గత 25 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో అంచెలంచెలుగా ఎదిగి గ్రామ సర్పంచ్, ఎంపీటీసీగా, జెడ్పీటీసీగా ఎన్నో గ్రామీణ అభివృద్ధి, యువకుల సంక్షేమం, మహిళాభివృద్ధి కొరకై నిరంతరం పాటుపడుతూ ఎన్నో అవార్డులు అందుకున్నారు. నిరుపేద విద్యార్థులకు ఆర్థిక సహాయం, నిత్యవసర సరుకులు,శాంతి,సామర మతసామరస్యం, పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నియంత్రణ,ఉచిత ఆరోగ్య శిబిరాలు,లయన్స్ క్లబ్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించి అన్ని వర్గాల ప్రజల నుండి ఎన్నో ప్రశంసలు అందుకున్నారు.



# రిపోర్టర్ మల్లికార్జున్ కు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి పరామర్శ

షాద్‌నగర్ టౌన్, సెప్టెంబర్ 20(ప్రజా గొంతుక)సీఏయటీవీ రిపోర్టర్ మల్లికార్జున్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి షాద్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి శనివారం ఆసుపత్రికి వెళ్లి ఆయనను పరామర్శించారు.ఈ సందర్భంగా మల్లికార్జున్ ధైర్యంగా ఉండాలని ప్రోత్సహించిన ఎమ్మెల్సీ, ప్రయాణాల్లో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అలాగే మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు ఆదేశించారు.ఎమ్మెల్సీ నవీన్ రెడ్డితో పాటు మాజీ కౌన్సిలర్లు మాధురి నందకిషోర్, ఈశ్వర్ రాజు, జూపల్లి కౌశల్య శంకర్, పిల్లి శారద శేఖర్, బీఆర్ఎస్ నాయకులు రఘునాథ్ యాదవ్, బిక్షపతి, పల్లె రఘునాథ్ రెడ్డి, భూపాల్ రెడ్డి, శేరి శ్రీనివాస్ రెడ్డి, జయంత్ రెడ్డి తదితరులు కూడా పరామర్శించారు

# భైరాన్ పల్లి గ్రామాన్ని వీర భైరాన్ పల్లి గా మార్చాలి.



(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ) సెప్టెంబర్:20:: దూల్మిట్ట న్యూస్::సిద్దిపేట జిల్లా, దూల్మిట్ట మండలంలోని భైరాన్ పల్లి గ్రామాన్ని వీర భైరాన్ పల్లి గా మార్చాలని భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి శనివారం సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. ఇటీవల జరిగిన సెప్టెంబర్ 17వ తేదీన తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా భైరాన్ పల్లి గ్రామంలోని రజాకార్ల దాడిలో వీరోచితంగా పోరాడి అమరులైన వారి కి నివాళులర్పించి రూ. 10 లక్షలు స్థూపం, బురుజు అభివృద్ధి కోసం ఇవ్వగా గ్రామ ప్రజలు కోసం మేరకు భైరాన్ పల్లి గ్రామాన్ని వీర భైరాన్ పల్లి గ్రామంగా పేరు మార్చాలని తమ దృష్టికి తీసుకురాగా సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి గ్రామ ప్రజల కోరిక నెరవేర్చే విధంగా కృషి చేస్తానని గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లు ఎంపీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి వివరిస్తూ... మనకు 1947 ఆగస్టు 27న సిద్దిపేట జిల్లా, దూల్మిట్ట మండలం, భైరాన్‌పల్లి గ్రామంలో జరిగిన విషాదకరమైన మరియు చారిత్రాత్మక సంఘటనను సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లినట్లు పేర్కొన్నారు. ఇది తెలంగాణ చరిత్రలో చీకటి అధ్యాయంలో ఒకటిగా మిగిలిపోయిందని తెలిపారు. నిజాం పాలనలో, రజాకార్లు దారుణాలకు పాల్పడ్డారని, డబ్బు వసూలు చేయడమే కాకుండా అమాయక గ్రామస్తులను వేధించారని గుర్తుచేశారు. భైరాన్‌పల్లి గ్రామస్తుల ప్రతిఘటన మరియు త్యాగం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా ధైర్యానికి చిహ్నంగా నిలుస్తాయి. గ్రామస్తుల అత్యున్నత త్యాగం మరియు పరాక్రమానికి గుర్తింపుగా, అమరవీరుల వీరోచిత వారసత్వాన్ని రాబోయే తరాలకు గుర్తుంచుకునేలా గ్రామ పేరును అధికారికంగా "వీర భైరాన్ పల్లి"గా మార్చాలని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వాన్ని, సీఎం రేవంత్ రెడ్డిని అభ్యర్థించగా ఈ విషయంపై సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించినట్లు ఎంపీ తెలిపారు.

# నూతన జిల్లా అధ్యక్షులు గా చీమకండ్ల శ్రీ రాములు



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాలుగవ మహాసభ చౌటుప్పల్ గట్టు శ్రీరాములు ఫంక్షన్ హాల్ లో చిన్న కొండూరు గ్రామానికి చెందిన భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులుగా చీమ కండ్ల శ్రీరాములు తిగుళ్ల రమేష్ గ్రామ అధ్యక్షునిగా మండల కోశాధికారిగా కొనసాగుతూ ఈ మహాసభలో శ్రీరాములు యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షునిగా తిగుళ్ల రమేష్ జిల్లా కమిటీగా ఎన్నికైన సందర్భంగా వారికి చిన్న కొండూరు గ్రామ శాఖ ఆధ్వర్యంలో విప్లవాది వందనాలు ఇరువురు చిన్ననాటి నుండే అనేక పోరాటాలలో పాల్గొంటూ మేస్త్రిగా పనిచేసుకుంటూ మేస్త్రీలకు ఏ ఆపద వచ్చిన ముందుండి వారికి సహాయ సహకారాలు అందించుకుంటూ అంచలంచలుగా ఎదిగిన శ్రీరాములు గారికి రమేష్ కి విప్లవాది వందనాలు రెడ్ సెల్యూట్ చిన్న కొండూరు గ్రామ శాఖ కార్యదర్శి మండల కార్యదర్శి వర్గ సభ్యులు చింతల సుదర్శన్ గ్రామ శాఖ కార్యదర్శి వర్గ సభ్యులు చెరుకు రమేష్

# ప్రభుత్వ పాఠశాలలో చదివి మెడిసిన్ లో సీటు సాధించిన సుల్తానాబాద్ విద్యార్థిని.



ప్రజా గొంతుక న్యూస్/సుల్తానాబాద్/రిపోర్టర్ నూక రాందాసు సుల్తానాబాద్ లోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల లో 2022-2023 లో పదవ తరగతి చదివిన విద్యార్థిని మేరుగు అక్షయ నీట్ లో 2364 మెరిట్ ర్యాంక్ సాధించి నర్సంపేట లోని గవర్నమెంట్ మెడికల్ కాలేజీ లో సీటు సాధించింది. మేరుగు స్వామి - సంతోష లకు ముగ్గురు అమ్మాయిలు. అక్షయ రెండవ అమ్మాయి నాన్న రైస్ మిల్లు ఆపరేటర్ గా పనిచేస్తుండగా తల్లి గృహిణి. అమ్మ నాన్న ఆశయాలకు అనుగుణంగా కష్టపడి అక్షయ చదివి ఎంబీబీఎస్ నర్సంపేట ప్రభుత్వ మెడికల్ కళాశాలలో సీటు సాధించింది. అక్షయ సీటు సాధించడం పట్ల స్కూల్ హెడ్మాస్టర్, ఎంఈఓ,టీచర్ లు సంతోషించి అక్షయను అభినందించారు. అక్షయ ఎంబీబీఎస్ లో సీటు సాధించడం పట్ల తండ్రి స్వామి మాట్లాడుతూ, అక్షయ కష్టపడి చదివి మా కల నేరవేర్చిందని మాకు చాలా సంతోషం గా ఉందని అన్నారు. అలాగే అదే పాఠశాల లో ఇంగ్లీష్ టీచర్ గా పనిచేస్తున్న మగ్గిడి విజయరావు అక్షయ విజయం పట్ల ఆనందించి తన విద్యార్థిని అక్షయ ఎంబీబీఎస్ పూర్తి అయ్యేవరకు ఫీజు అంతా తానే చెల్లిస్తానని, స్వచ్ఛందంగా అమ్మాయి ని ఎంబిబిఎస్ చదివించడానికి ముందుకు వచ్చి మాకు అండగా నిలిచాడని విజయరావు కు మా కుటుంబం తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు చెప్తున్నామని అక్షయ తండ్రి స్వామి తెలిపారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం21సెప్టెంబర్2025



## ఆశ్రమ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం బండవేలికిచర్ల ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు బాల వరలక్ష్మి ఆధ్వర్యంలో శనివారం ముందస్తు బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ అట పాటలతో కన్నుల పండుగగా మా పాఠశాలలో ఉపాధ్యాయుల సమక్షంలో బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయని తెలిపారు. తెలంగాణ రాష్టంలో మహిళలు, చిన్నారులు అత్యంత భక్తితో అట పాటలతో పెద్ద ఎత్తున జరుపుకునే పండుగ బతుకమ్మ పండుగ అన్నారు. ప్రతి సంవత్సరం మా పాఠశాలలో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. అనంతరం బతుకమ్మను ఆటపాటలతో గంగమ్మ ఒడిలోకి పంపివయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,, విద్యార్థులు,హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

## శంషాబాద్ విమానాశ్రయంలో రూ.12 కోట్ల గంజాయి స్వాధీనం



శంషాబాద్, ప్రజా గొంతుక :శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో అధికారులు భారీగా విదేశీ గంజాయిని పట్టుకున్నారు. దాని విలువ సుమారు రూ.12 కోట్లుగా ఉంటుందని అంచనా. దుబాయ్ నుంచి వచ్చిన భారతీయ మహిళ దీనిని రవాణా చేస్తూ పట్టుబడింది. ఇంటలిజెన్స్ ఆధారంగా డీఆర్ఐ హైదరాబాద్ జోన్ అధికారులు ఆ మహిళను అదుపులోకి తీసుకుని విచారించారు. ఆమె లగేజ్ బ్యాగ్ తనిఖీ చేయగా సుమారు 6 కేజీల హైడ్రోపోనిక్ గంజాయి బయటపడింది. అనంతరం ఆమె మరో లగేజ్ తప్పిపోయిందని ఫిర్యాదు చేయగా అది ఈ రోజు హైదరాబాద్‌కు చేరింది. అందులోనూ మరో 6 కేజీల గంజాయి స్వాధీనం అయింది. మొత్తం 12 కేజీల హైడ్రోపోనిక్ గంజాయి విలువ రూ.12 కోట్ల వరకు ఉంటుందని అధికారులు వెల్లడించారు. ఈ ఘటనపై ఆ ప్రయాణికురాలిని అదుపులోకి తీసుకుని డీఆర్ఐ అధికారులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.



## తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు అద్దం పట్టేలా

రఘురామ ఉయ్యాలో బతుకమ్మ పాట కలెక్టర్
ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి సెప్టెంబర్ 20)

సాంస్కృతిక సారధి కళాకారుడు మదన్ ని అభినందించిన కలెక్టర్శనివారం కలెక్టరేట్ కార్యాలయంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుడు రూపొందించిన బతుకమ్మ పాటను కలెక్టర్ సందర్భంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూతెలంగాణలో అందరికి ఇష్టమైన పండుగ బతుకమ్మ. బతుకమ్మ పాటల్లో తెలంగాణ భాష తియ్యదనం ఉంటుంది. ఎంతో అద్భుతంగా . ఈ పాటకు రచన, గానం, దర్శకత్వం, మదన్ వ్యవహరించడం జరిగిందని. ఈ పాట తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు అద్దం పట్టేలా ఉందని, లిరిక్స్,సింగర్, యాక్టర్స్, మ్యూజిక్, కొరియోగ్రాఫర్, డ్రోన్, అందరూ చాలా బాగా నటించారని కొనియాడారు.

## జేవిఆర్ కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్ ను సందర్శించిన సింగరేణి ఈఅండ్ఎం యం. తిరుమలరావు.

సత్తుపల్లి సెప్టెంబర్ 20, ప్రజా గొంతుక న్యూస్ :



సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ డైరెక్టర్ యం.తిరుమలరావు శనివారం నాడు జె.వి.ఆర్ కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్ సత్తుపల్లి కొత్తగూడెం ఏరియా ను సందర్శించారు. బొగ్గు రవాణా మరియు నిర్వహణలో ప్రస్తుత పరిస్థితులను క్షుణ్ణంగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన సైలో రాపిడ్ లోడింగ్ సిస్టం డిఎఫ్ డిఎస్ సిస్టమ్స్ మరియు విండ్ బారియర్ ప్రోగ్రెస్ ను పరిశీలించి అధికారులకు ముఖ్య సూచనలు చేశారు. ఈ అత్యాధునిక వ్యవస్థలు మరియు పురోగతి ద్వారా బొగ్గు రవాణాలో సమయం ఆదా కావడం, లోడింగ్ ప్రక్రియలో సామర్థ్యం పెరగడం వంటి అంశాలపై ఆయన అధికారులతో చర్చించారు. ఈ వ్యవస్థల మరియు పురోగతి యొక్క నిర్వహణ భద్రతా ప్రమాణాలపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. సింగరేణి యొక్క రవాణా లక్ష్యాలను చేరుకోవడంలో ఈ ప్లాంట్ కీలకపాత్ర పోషిస్తుంది అన్నారు. రాపిడ్ లోడింగ్ సిస్టం మరియు విండ్ బ్యారియర్ వల్ల బొగ్గు ఉత్పత్తి మరియు రవాణాలో మరింత వేగం పెరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్లాంట్ ప్రారంభమైనప్పటి నుండి ఎన్నో సవాళ్లను ఎదుర్కొని మేనేజ్మెంట్ కేటాయించిన అన్ని లక్ష్యాలను అధిగమించి నిరంతరం అద్భుతమైన పనితీరును కనబరుస్తున్నందుకు ఎం.తిరుమలరావు జె.వి.ఆర్ సిహెచ్ పి అధికారులు అందరితో సమావేశం ఏర్పాటు చేసి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్.ఈఅండ్ఎం యం.తిరుమలరావు తో పాటు జీఎం సిహెచ్ పిఎస్ శ్రీరామ్మూర్తి, జే.విఆర్ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎన్వీ.ఆర్ .ప్రహ్లాద్ ఏరియా ఇంజనీర్ సూర్యనారాయణ రాజు, జె.వి.ఆర్ సిహెచ్ పి హెచ్ ఒడి కె. సోమశేఖర రావు ,జేవిఆర్ ఓసి ప్రాజెక్టు ఇంజనీర్ డి శ్రీనివాస్ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## క్రీడా పోటీల ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే.

ప్రజా గొంతుక న్యూస్/సుల్తానాబాద్/ రిపోర్టర్ నూక రాందాసు



సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు ముస్త్యాల రవీందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎస్జీఎఫ్ 14, 17 సంవత్సరాల బాల బాలికల వాలీబాల్ కబడ్డీ కోకో పోటీలు ముగింపు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు పాల్గొని విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా డిఇఓ మాధవి,సుల్తానాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, మున్సిపల్ కమిషనర్ రమేష్, గౌట్ స్కూల్ హెచ్ఎం రత్నాకర్ రెడ్డి, పెద్దపెల్లి జిల్లా డివైస్ అక్కపాక సురేష్, జిల్లా ఎస్జీఎఫ్ సెక్రటరీ లక్ష్మణ్, సుల్తానాబాద్ ఎంఈఓ రాజయ్య,గాజుల రాజమల్లు,సాయిరీ మహేందర్, స్పోర్ట్స్ క్లబ్ కార్యదర్శి అమీర్ శెట్టి తిరుపతి, కుమార్ కిషోర్, గుణపతి, బిరుదు కృష్ణ పెద్దపల్లి జిల్లా పేట కార్యదర్శి సురేందర్, అధ్యక్షులు దాసరి రమేష్,దామోదర్ రావు, అబ్బాయి గౌడ్, చిలుక సతీష్, ముస్తఫా, వివిధ జోన్ల నుండి వచ్చిన వ్యాయమ ఉపాధ్యాయులు సీనియర్ క్రీడాకారులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## నాగర్ కర్నూల్‌లో ముందస్తు బతుకమ్మ వేడుకలు ఘనంగా

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / నాగర్ కర్నూల్ :-

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాలలో శనివారం ముందస్తు బతుకమ్మ వేడుకలు ఉత్సాహంగా నిర్వహించారు. విద్యార్థులు రంగురంగుల పూలతో అందమైన బతుకమ్మలను తయారుచేసి, లయబద్ధంగా సాంప్రదాయ పద్ధతిలో బతుకమ్మ ఆడుతూ అందరినీ ఆకట్టుకున్నారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ) ఏ. రమేష్ కుమార్ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ "బతుకమ్మ పండుగ అనేది తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక. మహిళలు పూలతో జరుపుకునే దేశంలో ఏకైక పండుగ బతుకమ్మ. ఇది తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబిస్తుంది" అని పేర్కొన్నారు. అలాగే ఉపాధ్యాయులకు, విద్యార్థులకు ముందస్తుగా బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ వై. ఫాతిమా రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా బతుకమ్మ సంబరాలు

మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల చెల్లాపూర్. ప్రధానోపాధ్యాయులు తుప్పలి ఆనంద్ కుమార్. కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):

మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల చెల్లాపూర్ లో ఘనంగా బతుకమ్మ పండుగను నిర్వహించారు. ఈ వేడుకలు స్థానిక ప్రజల సమక్షంలో చిన్నారులు సాంప్రదాయ వస్త్రధారణలో పాల్గొని, రంగురంగుల పువ్వులతో అందమైన బతుకమ్మలను తయారుచేసి అలరించారు. ఈ సందర్బంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు తుప్పలి ఆనంద్ కుమార్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ సాంస్కృతిక సొబగును ప్రతిబింబిస్తుందని అన్నారు. ప్రకృతిని కాపాడుతూ పూలతో ఆడే ఈ పండుగ పర్యావరణానికి మిత్రమని వివరించారు. విద్యార్థులు బతుకమ్మ పాటలు పాడుతూ, ఆటపాటలతో వేడుకను మరింత ఉత్సాహభరితంగా మార్చారు. స్థానిక ప్రజాప్రతినిధులు విద్యార్థుల ప్రతిభను అభినందించి,ఇలాంటి సాంప్రదాయ వేడుకలు పిల్లల్లో తెలుగు సాంస్కృతిక విలువలను పెంపొందిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ కోస్గి సంతోష,గ్రామ కార్యదర్శి రమాదేవి, ఉపాధ్యాయులు ఇప్పలి శ్రీనివాసులు,గొల్ల దస్తయ్య, చిన్నారుల తల్లిదండ్రులు మొగులయ్య,గోపాల్,బుగ్గయ్య, కృష్ణయ్య,జంగయ్య,రమేష్, వెంకటేష్,శ్రీనివాస్, తిరుపతమ్మ,సత్యమ్మ, లక్ష్మమ్మ,అనురాధ,అనిత తదితరులు పాల్గొన్నారు.

## ఊరు ఊరికో జమ్మి చెట్టు - గుడి గుడికో జమ్మి చెట్టు ప్రచారం ఘనంగా పయనమైంది

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం





పెద్దపల్లి నియోజకవర్గం కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో వేదపాఠశాల పిల్లలు, పండితుల భాగస్వామ్యంతో "ఊరు ఊరికో జమ్మి చెట్టు, గుడిగుడికో జమ్మి చెట్టు" కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని గ్రీన్ ఇండియా ఛాలెంజ్ ఉద్ఘాటిస్తూ, జమ్మి చెట్టును తెలంగాణ రాష్ట్ర వృక్షంగా గుర్తించడాన్ని ప్రతిష్టగా ప్రకటించింది. మొగిలి స్వామి మరియు చెప్యాల రాజేశ్వర్ రావు ముఖ్య అతిథులుగా పాల్గొని, జమ్మి చెట్టును ప్రతి ఊరిలో, ప్రతి గుడిలో నాటాలని మనస్థితి పెంచారు. వేదకాలం నుంచి ప్రధాన భక్తి చెట్టుగా నిలుస్తున్న జమ్మి చెట్టును పరిరక్షించడం, మన సంస్కృతి సంరక్షణలో ముఖ్యమైన భాగమని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో హరితసేన రాష్ట్ర కోర్డినేటర్ గర్రెపల్లి సతీష్, మాజీ జడ్పీటీసీ వంగల తిరుపతి రెడ్డి, మాజీ ఎంపీపీ సంపత్, వైస్ ఎంపీపీ శిరీష అనిల్, సర్పంచ్ ఆడెపు శ్రీదేవి రాజు, కర్ణాకర్ రావు, రంజిత్ రెడ్డి, శ్రీకాంత్ రావు, దర్మల రవి తదితరులు మార్మోగంగా పాల్గొన్నారు. ప్రత్యేకంగా జోగినపల్లి సంతోష్ కుమార్ తెగబోసిన "ఊరు ఊరికో జమ్మి చెట్టు %-% గుడిగుడికో జమ్మి చెట్టు" నినాదానికి అందరి పాదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ నిర్ణయంతో జమ్మి చెట్టు రాష్ట్ర వృక్షంగా ప్రకటించబడింది, ఇది కేవలం ఒక చెట్టు కాకుండా భక్తి, పౌరాణికత, సంస్కృతికి ప్రతీకగా నిలుస్తోంది. ఈ నాటిన కార్యక్రమం ద్వారా జమ్మి చెట్ల పట్ల యువతలోనూ, గ్రామస్థులలోనూ గాఢమైన భక్తి, పరిరక్షణ భావన పెంపొందించే దిశగా ఇంకా గట్టిగా చైతన్యం కలిగించే అవకారం కలుగుతుంది. ఈ ప్రణాళిక ద్వారా జమ్మి చెట్టు పునరుద్ధరణకు పెద్ద పాట్లు పడుతున్న గ్రీన్ ఇండియా ఛాలెంజ్ చర్యలు మరింత వేగవంతమవుతాయని, మా గ్రామాలు, దేవాలయాలు అందమైన వృక్ష సంపదతో మెరుస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.



## గ్రామ పరిపాలనా అధికారులకు శిక్షణ తరగతులు.

హత్నూర తహసిల్దార్ పర్వీన్ షేక్. ప్రజాగొంతుక //హత్నూర సెప్టెంబర్ 20//

హత్నూర మండల పరిధిలోని నూతనంగా నియమించబడ్డ గ్రామ పరిపాలన అధికారుల లకు మండల కేంద్రంలోని రైతు వేదిక లో శనివారం శిక్షణ తరగతులు నిర్వహించారు. మండలంలోని చెరువుకుంటలకు జియో ట్యాగింగ్ పై గ్రామ పరిపాలన అధికారులకు శిక్షణ నిర్వహించారు. ఈ సమావేశంలో తహసిల్దార్ పర్వీన్ షేక్, మాట్లాడుతూ ప్రతి 5 సంవత్సరాలకు ఒక్కోసారి చెరువుకుంటలకు చిన్న నీటి వనరుల గణన సంబంధించిన వివరాలు పూర్తి చేస్తామన్నారు. జియో ట్యాగింగ్ 15 రోజుల్లో పూర్తిచేయాలని ఆదేశించారు. ఈ సమావేశానికి ఇరిగేషన్ అధికారులు. రెవెన్యూ అధికారులు తదితరులు హాజరయ్యారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్‌లబ్ధిదారులకుచెక్కులపంపిణీ

–పేద ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం ఎమ్మెల్యే కడియం శ్రీహరి

ప్రజా గొంతుక న్యూస్ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి ప్రసాద్:



హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో శనివారం జరిగిన కార్యక్రమంలో కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరై, లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నా చెల్లెళ్లకు దసరా పండుగ ముందే ఆనందాన్ని పంచే విధంగా కళ్యాణలక్ష్మి చెక్కులను అందించడం ఆనందంగా ఉంది. 2017లో ప్రారంభమైన ఈ పథకం మొదట రూ.50 వేలుగా ప్రారంభమై, తర్వాత రూ.75 వేలకు పెరిగింది. ఇప్పుడు ఈ పథకం కింద ఒక ఆడబిడ్డ పెళ్లికి రూ. ఒక లక్ష 116 రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతోంది. పేదింటి తల్లిదండ్రులు అప్పులు చేయకుండా, భారం మోసే పరిస్థితిని ప్రభుత్వం తగ్గిస్తోంది అని గుర్తుచేశారు. ధర్మసాగర్ మండలంలో ఈ పథకాన్ని ప్రవేశపెట్టిన నాటి నుండి ఇప్పటి వరకు మొత్తం 2,148 మంది లబ్ధిదారులకు రూ.18 కోట్లు 33 లక్షల ఆర్థిక సహాయం అందించాం. నేను ఎమ్మెల్యేగా బాధ్యతలు స్వీకరించిన 2023 డిసెంబర్ నుండి ఇప్పటి వరకు మాత్రమే 445 మంది లబ్ధిదారులకు రూ.4 కోట్లు 45 లక్షలు 51 వేల విలువైన చెక్కులు అందజేశాం అని చెప్పారు. ఈరోజు జరిగిన కార్యక్రమంలో 21 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు రూ.21 లక్షలు 41 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు రూ.12 లక్షలు మొత్తంగా రూ.33 లక్షల ఆర్థిక సహాయం పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి రాజకీయ పరిణామాలను ప్రస్తావిస్తూ ప్రజా సంక్షేమం కోసం, అభివృద్ధి కోసం మనం కృషి చేస్తుంటే కొందరు వ్యక్తిగత స్థాయికి దిగి చిల్లర రాజకీయాలు చేస్తున్నారు. మాటలతో రెచ్చగొట్టి, అభివృద్ధి దారిలో అడ్డంకులు సృష్టించాలనే ఉద్దేశంతో వ్యవహరిస్తున్నారు. ప్రజలు అలాంటి ప్రవర్తనను ఎప్పుడూ సమర్థించరని నాకు నమ్మకం ఉంది. నేను మాత్రం వారి ప్రవర్తనకు స్పందించకుండా అభివృద్ధి పనుల వైపు మాత్రమే దృష్టి పెడతాను అని వ్యాఖ్యానించారు. అలాగే ఒక సామెతను ప్రస్తావిస్తూ ఏనుగు పోతుంటే కుక్కలు మొరుగుతాయి. ఏనుగు ఒకసారి వెనక్కి తిరిగితే కుక్కలు కనిపించవు. అలాంటి మాటలకు నేను పెద్దగా ప్రాధాన్యం ఇవ్వదలచుకోను అని స్పష్టం చేశారు. చెక్కుల పంపిణీ కార్యక్రమంలో తహసిల్దార్ సదానందం, ఎంపీడీవో అనిల్ కుమార్, మాజీ సర్పంచ్ ఎర్రబెల్లి శరత్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుర్రపు ప్రసాద్, ఏనుమాముల డైరెక్టర్ బొడ్డు ప్రదీప్ కుమార్, మాజీ ఎంపిటిసి రొండి రాజు, కొలిపాక రమేష్, తోట నాగరాజు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు...

# ఎంపీఓ శ్రీనివాస్ అకాలమరణం బాధాకరం : ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

గాంధీనగర్ కాలనీలో పార్థివదేహానికి నివాళులర్పణ మొగిలిగిద్ద మాజీ ఉప సర్పంచ్ తల్లిగారికి నివాళులు షాద్‌నగర్, సెప్టెంబర్ 20 (ప్రజా గొంతుక) :



ఎంపీఓ దీపాల శ్రీనివాస్ అకాల మరణం పట్ల ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. శనివారం ఆయన గాంధీనగర్ కాలనీలోని వారి నివాసానికి వెళ్లి శ్రీనివాస్ పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. అదేవిధంగా మొగిలిగిద్ద మాజీ ఉప సర్పంచ్ కుమ్మరి మహేష్ తల్లి లక్ష్మమ్మ అనారోగ్యంతో మరణించగా, ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అక్కడికి వెళ్లి పార్థివదేహానికి పూలమాలతో నివాళులర్పించారు. ఆ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి సాంత్వన తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్సీతో పాటు మాజీ మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్, మాజీ ఎంపీపీ శ్రీనివాస్ యాదవ్, మాజీ కౌన్సిలర్ యుగేందర్, పాపిరెడ్డిగూడ మాజీ సర్పంచ్ తాండ్ర విష్ణువర్ధన్ రెడ్డి, కేశంపేట మాజీ సర్పంచ్ వెంకటరెడ్డి, పోమాల్‌పల్లి మాజీ సర్పంచ్ భూపాల్ రెడ్డి, కొత్తపేట మాజీ సర్పంచ్ నవీన్, మొగిలిగిద్ద యువనాయకులు అన్వారీ రాజు, గుట్ట రాజు తదితరులు పాల్గొన్నారు.

# నేరస్తులకు శిక్ష పడితేనే నేరాల సంఖ్య తగ్గుతుంది.

కన్విక్షన్ శాతం పెంచాలి : పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ప్రజా గొంతుక న్యూస్/ రామగుండం/రిపోర్టర్ నూక రాందాసు





నేరస్థులకు శిక్ష పడితేనే నేరాల సంఖ్య తగ్గుతుందని, బాధితులకు న్యాయం జరిగే విధంగా కోర్టు కానిస్టేబుళ్లు కృషి చేయాలని రామగుండం పోలిస్ కమీషనర్ అంబర్ కిశోరే ఝా అన్నారు. రామగుండము కమిషనరేట్ కార్యాలయంలో పెద్దపల్లి, మంచిర్యాల జోన్ లలో పనిచేస్తున్న కోర్టు డ్యూటీ అధికారులు, లైజనింగ్ అధికారులతో సీపీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా సిపి మాట్లాడుతూ,నేరస్థులకు శిక్షపడే విధంగా సాక్షులను ప్రవేశపెట్టి ట్రయల్ సజావుగా జరిగేలా చూడాలని సీపీ సూచించారు. కోర్టులో బాధితులకు న్యాయం జరిగే విధంగా మానవత్వం తో మెదలాలి, దోషులకు శిక్ష పడడంతో కోర్టు కానిస్టేబుళ్ల బాధ్యత చాలా కీలకమైదని, నేరస్థులకు వారెంట్స్, సమన్లు సత్వరమే ఎగ్జిక్యూట్ అయ్యే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. కోర్టు ప్రాసిక్యూషన్‌కు సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు సంబంధిత స్టేషన్ హౌస్ ఆఫీసర్‌కు తెలియజేయాలని, పబ్లిక్ ప్రాసిక్యూటర్ సలహాలు, సూచనలు పాటించాలని, కోర్టులో పెండింగ్‌లో ఉన్న ట్రయల్ కేసులు, వారెంట్లు, సమన్లు సీసీటీఎన్ఎస్‌లో డాటా ఎంట్రీ చేయాలని సూచించారు. బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటే బాధితులపై మనపై నమ్మకం పెరుగుతుందన్నారు. ఏదైనా నేరం చేసిన వారికీ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులకు తప్పకుండా శిక్షపడేలా కృషి చేయాలి .26.04.2022 నాడు భీమారానికి చెందిన ఒక మూగ , చెవిటి అయినటువంటి మైనర్ అమ్మాయిని మానభంగం చేసిన పోక్సో కేసు విషయం లో, శ్రీరాంపూర్ కి చెందిన, అనువాదకుడు కే. యోసేపు కోర్ట్ లో సదరు బాధితురాలు తెలియపరచిన సైగలను అనువాదం చేసి కోర్ట్ లో సాక్ష్యం చెప్పినారు. ఈ కేసులో న్యాయమూర్తి నిందితునికి 20 సంవత్సరాల జైలు శిక్ష, 12500 జరిమానా, బాధితురాలికి 7 లక్షల రూపాయల పరిహారాన్ని ఇవ్వవలసిందిగా తీర్పునిచ్చారు. ఈ సందర్భంగా కేసు లో నిందితునికి శిక్ష పడడంలో కీలకమైన బాధితురాలి సాక్ష్యాన్ని అనువదించిన కే. యోసేపు ని సీపీ సన్మానించినారు. సమీక్ష సమావేశంలో గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్, లీగల్ సెల్ ఇన్‌స్పెక్టర్ కృష్ణ, ఐటి సెల్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ గౌడ్, సిసి ఆర్ బి ఎస్ఐ చంద్ర కుమార్, సిసి హరీష్ తో పాటు పెద్దపల్లి, మంచిర్యాలజోన్‌ల కోర్టు డ్యూటీ ఆఫీసర్లు పాల్గొన్నారు.

# బతుకమ్మ సంబరాలలో తేలియాడిన త్రివేణి

ప్రజా గొంతుక/ ఖమ్మం ప్రతినిధి



ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో బతుకమ్మ ఉత్సవాల సందర్భంగా విద్యార్థులు చేత బతుకమ్మ తయారు చేయించి ఆడించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి తన సందేశంలో సాక్షాత్ దుర్గామాతకు ప్రతిరూపంగా పెద్దమ్మ తల్లిగా భావించి తెలంగాణ ప్రజలు తొమ్మిది రోజులపాటు ఎంతో ఘనంగా ఆరాధించేటువంటి బతుకమ్మ యొక్క ప్రాశస్త్యాన్ని విద్యార్థులకు వివరించారు. విజయదశమి, దసరా, బతుకమ్మ పండుగ మొదలైన పేర్లతో పిలిచే ఈ పండుగ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు పట్టుకొమ్మని ఇది తెలంగాణ రాష్ట్ర పండుగగా జరుపుకుంటున్నామని అన్నారు. పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ తొమ్మిది రోజుల పాటు జరిగే బతుకమ్మ ఉత్సవాలు తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబిస్తూ పల్లె పల్లెనా ఎంతో ఘనంగా జరుగుతాయని తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు పండుగలు యొక్క గొప్పతనము ఇవన్నీ విద్యార్థులకు విద్యార్థులకు తెలియజేయడం కోసమే పాఠశాలలో బతుకమ్మ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు బతుకమ్మలు తయారుచేసి బతుకమ్మ పాటలు పాడుతూ చక్కని నృత్యాలతో పాఠశాల ఆవరణలో బతుకమ్మ సంబరాలు చేశారు. ఈ కార్యక్రమంలో త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా క్యాంపస్ ఇన్చార్జి చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇండ్ల పేర్లు:అక్రమ రవాణా ఇసుకాసురులు “పట్టించుకోని అధికారులు”.

(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ) సెప్టెంబర్:20:: మద్దూరు.దూల్మిట్ట న్యూస్::



ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పేరుతో అక్రమ ఇసుక రవాణా జోరుగా సాగుతుంది. శనివారం నంగునూరు మండలం, ఖాతా గ్రామం నుండి దూల్మిట్ట మండలంలో బెక్కల్, తోర్నాల, బైరాన్ పల్లి, మరియు మద్దూరు మండలంలోని గాగిల్లాపుర్, మద్దూరు, నరసాయపల్లి గ్రామాలకు కొందరు ట్రాక్టర్ యజమానులు ఇందిరమ్మ ఇండ్ల పేరుతో అనుమతులు లేకున్నప్పటికీ, రాత్రి పగలు తేడా లేకుండా పట్టపగలే అక్రమ రవాణా చేస్తున్న ఇసుకాసురులను అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. నిరుపేదలైన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఇంటి నిర్మాణం కోసం ఇసుక కావాలని నానా తంటాలు పడుతుంటే, ఒక్కొక్క ట్రాక్టర్ ట్రిప్పుకి 6,000 రూపాయలతో, అనుమతుల పేరుతో అక్రమంగా ఇసుక రవాణా చేయడానికి అడ్డు అదుపు లేకుండా పోయింది. పట్టపగలే ట్రాక్టర్లు అత్యధిక వేగంతో ప్రయాణిస్తున్న క్రమాన ఎటువంటి ప్రమాదం ముంచెత్తుతుందోనని ప్రజలు భయాందోళన చెందుతున్నారు. ఇలా రాత్రనక పగలనక అనుమతుల పేరిట ఇసుక అక్రమ రవాణా జరుగుతున్నప్పటికీ, సంబంధిత అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడకపోవడంతో పలు అనుమానాలకు దారితీస్తుంది. కొందరు ప్రజాప్రతినిధులు ఇసుక దందాకు పూర్తి మద్దతు ఇస్తుండటంతో, ఇసుకాసురులకు వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా సాఫీగా నడుస్తున్నట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. రెవెన్యూ, పోలీస్, అధికారులు కనీస చర్యలు చేపట్టకపోవడంతో మరింత రెచ్చిపోతున్నారు, అదేవిధంగా ట్రాక్టర్ లకు మరియు వాటి ట్రాలీలకు గాని నంబర్ ప్లేట్లు లేకుండా పలువురు మైనర్ బాలురు ఇన్సూరెన్స్ పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా ట్రాక్టర్లలో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నప్పటికీ వారిపై పోలీసులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం అనేది శూన్యం. జిల్లా అధికారులు ఉన్నత అధికారులు వెంటనే స్పందించి అక్రమార్కులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని స్థానిక గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# పండుగ సెలవుల్లో పిల్లలపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి : జిల్లా ఎస్పీ శ్రీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్

ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి సెప్టెంబర్ 20)



బతుకమ్మ, దసరా పండగ సందర్భంగా విద్యార్థులకు సెలవులు ప్రకటించబడిన నేపథ్యంలో తల్లిదండ్రులు తమ పిల్లల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా ఎస్పీ శ్రీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ సూచించారు. పండుగ వేళల్లో పిల్లలు ఎక్కడికి వెళ్తున్నారు, ఎవరితో తిరుగుతున్నారు అన్న విషయాలను తల్లిదండ్రులు క్రమం తప్పకుండా గమనించాలి. ముఖ్యంగా ఈ వర్షాకాలంలో చెరువులు, వాగులు నిండిన నేపథ్యంలో పిల్లలను ఆ ప్రదేశాలకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. అలాగే పిల్లలకు మొబైల్ ఫోన్లు ఇవ్వడం వల్ల అపరిచితుల నుండి ఫోన్ కాల్స్ రావచ్చును. దాంతో మోసపూరిత చర్యలు, సైబర్ మోసాలు జరగవచ్చునని హెచ్చరించారు. అంతేకాకుండా, మైనర్లు కు ద్విచక్ర వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. వయస్సు నిండని పిల్లల చేత వాహనాలు నడిపించడం చట్టపరమైన నేరం మరియు ప్రమాదకరమూ కాబట్టి, అలాంటి చర్యలు జరగకుండా తల్లిదండ్రులే బాధ్యత వహించాలి అని ఎస్పీ సూచించారు. జిల్లా ప్రజలు సైబర్ నేరాలకు గురికాకుండా, ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ, పండుగ వేళల్లో తమ పిల్లల భద్రతపై ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

ఆదివారం21 సెప్టెంబర్2025

# ఉమ్మడి జిల్లా స్థాయి కబడ్డీ పోటీలకు పులిగిల్ల విద్యార్థి ఎంపిక

వలిగొండ ప్రజా గొంతుక



69వ క్రీడ సమాఖ్య ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పులిగిల్లలో నిర్వహించిన యాదాద్రి జిల్లా స్థాయి కబడ్డీ పోటీలలో అండర్ 14 విభాగంలో పులిగిల్ల పాఠశాల విద్యార్థి మహేశ్వరం ఈశ్వర్ ఉత్తమ ప్రతిభ కనబరిచి ఉమ్మడి నల్గొండ జిల్లా స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైయ్యాడు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మొకరాల మాధవి, ఏ ఏ పీ సి చైర్మన్ అమృతమ్మ, వ్యాయామ ఉపాధ్యాయులు బోనాల మహేష్, అదేవిధంగా పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థి ఈశ్వర్ ను అభినందించారు. అదేవిధంగా ఉమ్మడి జిల్లా స్థాయిలో రాష్ట్రస్థాయి జాతీయ స్థాయికి కూడా గ్రామ పేరు ప్రతిష్టలు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు.

# కార్యకర్త కుటుంబానికి అండగా బీఆర్ఎస్

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం



ఓదెల మండలం రూప్ నారాయణపేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త రాపర్తి రాజు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త కుటుంబానికి తోడుగా నిలుస్తున్నట్లు పార్టీ శ్రేణులు తెలిపారు. శనివారం రోజున మరణించిన రాజు భార్య శిరీషకు ఆర్థిక సహాయం రూ.12,600 అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షులు మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్, ప్యాట గ్రామ అధ్యక్షులు బినవేణి పర్శరాములు గౌడ్, ఓదెల గ్రామ అధ్యక్షులు పోలోజు రమేష్, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ గాజుల గణపతి గౌడ్, నాయకులు చర్లపల్లి సురేష్ గౌడ్, గడ్డం శ్యామ్, సూత్రాల శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు. కార్యకర్తల ఆపదలో ఎప్పటికప్పుడు తోడుగా ఉంటామని పార్టీ నేతలు హామీ ఇచ్చారు.

## పాపన్నపేటలో ముఖ్యమంత్రి మైనార్టీ శాఖ
# మంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

ప్రజాగొంతుక (పాపన్నపేట సెప్టెంబర్ 20)





మండల కేంద్రమైన పాపన్నపేటలో శనివారం నాడు ముఖ్య మంత్రి, మైనారిటీ సంక్షమా శాఖ మంత్రి చిత్ర పటానికి పాలాభిషేకం చేయడం జరిగిందిమైనార్టీల సంక్షేమం కోసం మొదలు పెట్టిన "ఇందిరమ్మ మైనార్టీ మహిళా యోజన" మరియు "రేవంతన్న కా సహారా" పథకాలు పెట్టినందుకు ముఖ్యమంత్రిధన్యవాదాలు తెలుపుతూ దూదేకుల కులస్తులు గడిచిన 10 సంవత్సరాల్లో ఒక్కసారి కూడా దూదేకుల కులస్తులను గత ప్రభుత్వాలు పట్టించుకున్న పాపన్న పోలేవని దూదేకుల కులస్తులు ఆరోపించారు, తమను గుర్తించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ, మరియు ఈ సంవత్సరం 30 కోట్ల నిధులు కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో దూదేకుల జహంగీర్ దూదేకుల యాదుల్ పాషా దూదేకుల దూదేకుల పాషా, దూదేకుల పాషా, దూదేకుల తాజుద్దీన్, దూదేకుల అఫ్జల్, సద్దాం హుస్సేన్, దూదేకుల ఖాజా పాషా, మొహమ్మద్ తబ్రేస్ తదితరులు పాల్గొన్నారు

# ముందస్తు బతుకమ్మ సంబరాలు

కులకచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):



వికారాబాద్ జిల్లా కులకచర్ల మండల కేంద్రంలో ఆదర్శ పాఠశాల బాలికల హాస్టల్ ముజాహిద్పూర్ లో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కేర్ టేకర్ చాకలి శ్వేత ఆధ్వర్యంలో ప్రతిరోజు పువ్వులతో దేవుడికి పూజచేస్తారు. కానీ ఆపువ్వులనే దేవతలుగా భావించే పండగ బతుకమ్మ పండుగ,బతుకమ్మ తీరోక్క పూలతో బతుకమ్మను పేర్చి ఆడపడుచులంతా ఒక చోట చేరి తమ అనుభవాలనే పాటలుగా మరిచి చప్పట్లతో గౌరమ్మను కొలిచే వేడుకనే బతుకమ్మ పండుగ అన్నారు.బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో,రామ రామ రామ ఉయ్యాలో రామనే శ్రీరామ ఉయ్యాలో అంటూ విద్యార్థులుకు బతుకమ్మ సంబరాలు మన తెలంగాణ సాంస్కృతి ప్రతి ఆడబిడ్డకు బతుకమ్మ పండుగ ఆత్మగౌరవం నిలుస్తుందని సూచించారు.ఈ కార్యక్రమంలో నర్సు,విద్యార్థులు,హాస్టల్ సిబ్బంది మొదలగు వాళ్ళు పాల్గొనడం జరిగింది.



# న్యాయం కోసం బాధితుల పక్షాన నిలబడాలి : ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

నూతనంగా ఎంపికైన పబ్లిక్ ప్రాసిక్యూటర్లను సన్మానించిన ఎమ్మెల్యే న్యాయవాదులకు అభినందనలు తెలిపిన శంకర్ షాద్‌నగర్, సెప్టెంబర్ 20 (ప్రజా గొంతుక) :

బాధితుల పక్షాన నిలబడి వారికి న్యాయం చేకూర్చేలా కృషి చేయాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శనివారం ఆయన ప్రభుత్వ క్యాంపు కార్యాలయంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నూతనంగా ఎంపికైన సబియా సుల్తానా (ఫోక్సో కోర్టు), చంద్రశేఖర్ రెడ్డి (16వ అదనపు సెషన్స్ కోర్టు)తో పాటు పలువురు సీనియర్ న్యాయవాదులు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందించి, శాలువాలతో సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే శంకర్ కూడా సబియా సుల్తానా, చంద్రశేఖర్ రెడ్డిలను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక న్యాయవాదులు రఘునాథ్ శర్మ, మంగు మోహన్‌రావు, ఇప్పలపల్లి ప్రభాకర్ గౌడ్‌లను ఎమ్మెల్యే ప్రత్యేకంగా సన్మానించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎమ్మెల్యే శంకర్ "న్యాయం ఎంతో విలువైనది. బాధితుల పక్షాన నిలబడి వారికి న్యాయం దక్కేవరకు న్యాయవాదులు పోరాడాలి. ప్రజలకు నాణ్యమైన న్యాయ సేవలు అందించే అవకాశాన్ని ప్రభుత్వం కొత్తగా ఎంపికైన పబ్లిక్ ప్రాసిక్యూటర్లకు ఇవ్వడం సంతోషకరం" అని అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహ్మద్ అలీ ఖాన్ బాబర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చెంది తిరుపతి రెడ్డి, అగనూరు బస్వం, మహ్మద్ ఇబ్రహీం, ఆలియా సుల్తానా, మసూద్ తదితరులు పాల్గొన్నారు.

# టైమ్ స్కూల్ లో బతుకమ్మ మరియు దసరా సంబరాలు

నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: సెప్టెంబర్:20



టైమ్ స్కూల్ లో ముందస్తుగా బతుకమ్మ మరియు దసరా సంబరాలు ఈ ప్రత్యేకమైన, సాంస్కృతిక కార్యక్రమంలో విద్యార్థులు తమ సంప్రదాయ దుస్తులలో అందంగా అలంకరించి, బతుకమ్మలను ఉత్సాహంగా అలంకరించారు. విద్యార్థులు పాడిన బతుకమ్మ పాటలు, ఆచరణలో చూపిన నృత్యాలు, మరియు వివిధ సాంస్కృతిక ప్రదర్శనలు ప్రేక్షకులను మంత్రముగ్ధులా చేశారు.దసరా సందర్భంగా నాటికలు, పాటలు, నృత్యాలు, సంగీత ప్రదర్శనలు, మరియు స్కూల్ విద్యార్థుల ప్రతిభా ప్రదర్శనలు ఉత్సాహాభరితంగా జరిగాయి. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు మన సంప్రదాయాల ప్రతిష్ట, సాంస్కృతిక విలువలను మరింత లోతుగా అర్థం చేసుకోవడం, వాటిని జీవితంలో అనుసరించడం ముఖ్య లక్ష్యంగా నిలిచింది.ఈ ఘనమైన కార్యక్రమంలో మందా నరేంద్ర రెడ్డి, కత్తి కోటి రెడ్డి, మరియు ప్రిన్సిపాల్ వర్ష మేడం, ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వారు విద్యార్థుల కళారూపాలను చూసి, ప్రోత్సహిస్తూ, వారిలో సాంస్కృతిక జ్ఞానం మరియు సంప్రదాయాల గౌరవాన్ని నాటే విధంగా సూచనలు ఇచ్చారు.ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయులు మాట్లాడుతూ %-%"మన సంస్కృతి, సంప్రదాయాలను విద్యార్థులకు పరిచయం చేయడం, వారిలో వాటిని పాటిస్తూ గౌరవించడానికి ప్రేరణ ఇవ్వడం అత్యంత ముఖ్యమైనది" అని తెలిపారు.కార్యక్రమం విజయవంతం కావడంలో సహకరించిన విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు, మరియు అన్ని ఇతరుల వారికి నిర్వాహకులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.ఇలా ఘనంగా సాగిన ఈ కార్యక్రమం విద్యార్థులలో సాంస్కృతిక పట్ల అంకితభావం పెంపొందించడం, సమాజంలో సంప్రదాయాల విలువను గుర్తించడం లో ప్రధాన పాత్ర పోషించింది.

# పెన్షన్ పెంచేంతవరకు రేవంత్ రెడ్డి సర్కార్‌ను వదలం : ఎమ్మార్పీఎస్

పెన్షన్ దారులను మోసం చేస్తున్న సీఎం %-% నైతిక అర్హత లేదని మండిపాటు
ఫరూఖ్‌నగర్ మండలంలో పంచాయతీ కార్యాలయాల ముట్టడి, మహాధర్నా ఫరూఖ్‌నగర్, సెప్టెంబర్ 20 (ప్రజా గొంతుక) :




గత 22 నెలలుగా పెన్షన్ల పెంపు కోసం ఎదురు చూస్తున్న వికలాంగులు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలను మోసం చేస్తున్న ముఖ్యమంత్రికి పరిపాలించే నైతిక అర్హత లేదని ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పెంటనోళ్ళ నరసింహ మాదిగ తీవ్రంగా విమర్శించారు.శనివారం ఫరూఖ్‌నగర్ మండలంలోని పలు గ్రామ పంచాయతీ కార్యాలయాలను ముట్టడి చేస్తూ పెన్షన్లు పెంచాలని పెన్షన్‌దారులు మహాధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామ సెక్రటరీలకు వినతిపత్రాలు అందజేశారు.ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు నరసింహ మాదిగ మాట్లాడుతూ %-% "2023 ఎన్నికల సమయంలో వికలాంగులకు రూ.6 వేల, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలకు రూ.4 వేల పెన్షన్ ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి గద్దె మీద కూర్చున్నాక మాట తప్పి పేదలను దగా చేశాడు. భూస్వాములకు రైతు బంధు, రుణమాఫీ ఇస్తూ అత్యంత పేదలకు మాత్రం పెన్షన్లు పెంచడం లేదు" అని మండిపడ్డారు."మందకృష్ణ మాదిగ పిలుపుతో రాష్ట్రవ్యాప్తంగా పోరాటాలు ప్రారంభమయ్యాయి. 15న మండల కేంద్రాల్లో, 20న గ్రామ పంచాయతీల వద్ద మహాధర్నాలు జరిగాయి. ఇకనైనా ప్రభుత్వం స్పందించకపోతే అక్టోబర్ రెండో వారంలో లక్షలాదిమందితో చలో హైదరాబాద్ మహాగర్జన నిర్వహిస్తాం. పోరాటాల ద్వారానే పెన్షన్లు సాధిస్తాం" అని హెచ్చరించారు.ఈ మహాధర్నాకు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు నాగభూషణం మాదిగ అధ్యక్షత వహించారు. పిహెచ్పిఎస్ నాయకులు శివ రజక, ఇట్యాల యాదగిరి మాదిగ, బూర్గుల సాయిలు మాదిగ, విహెచ్పిఎస్ అంజి, సిహెచ్పిఎస్ సువర్ణ, దూసకంటి రామచంద్రయ్య, మంగలి జంగయ్య, బొంబాయి మల్లయ్య, దయ్యాల పద్మమ్మ తదితరులు పాల్గొన్నారు.



# అరాంఘర్ చౌరస్తాలో వ్యాపారుల సమస్యలపై ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పర్యటన

ట్రాఫిక్ పోలీసులకు సూచనలు, వ్యాపారులను ఇబ్బందిపెట్టవద్దని హార్దిక విజ్ఞప్తి
చిరు వ్యాపారుల కోసం సౌకర్యాలు, నియమాలు పాటించమని హితవచనం
రాజేంద్రనగర్, సెప్టెంబర్ 20 (ప్రజా గొంతుక) :



అరాంఘర్ చౌరస్తాలో వ్యాపారుల విజ్ఞప్తి మేరకు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శనివారం పరిశీలన చేశారు. స్థానిక వ్యాపారులు అనేక సంవత్సరాలుగా వ్యాపారం నిర్వహిస్తున్నప్పటికీ, ఇటీవల కాలంలో ట్రాఫిక్ పోలీసుల చర్యల వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నట్టు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ స్థానిక అధికారులకు, ట్రాఫిక్ పోలీసులకు "చిరు వ్యాపారులను ఇబ్బందులకు గురి చేయొద్దు" అని స్పష్టంగా సూచించారు. అలాగే వ్యాపారులకు కూడా, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా వ్యాపార కార్యకలాపాలు నిర్వహించమని, ఫుట్‌పాత్ ఆక్రమం కాకుండా వెనుకవైపు వ్యాపారాలు నిర్వహించాలని సూచించారు.ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, "పోలీసుల సూచనలు పాటించండి, మీకు ఇబ్బందులు కలిగే విధంగా పనులు చేయొద్దు" అని స్థానిక వ్యాపారులకు హితవచనం చెప్పారు.

# పంట నష్టం జరిగిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

దేవలమ్మ నాగారం రైతు సుర్కంటి శ్రీనివాస్ రెడ్డి
ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



గత వారం రోజుల నుండి జోరుగా కురుస్తున్న వర్షాలకు బారీగా వరద రావడంతో దేవలమ్మ నాగవరం చెరువులోకి ఉధృతంగా ప్రవహిస్తుంది.శుక్రవారం రాత్రి పడ్డ వర్షానికి పంట చేతికి వచ్చిన వరి పొలం దాదాపుగా సర్వే నెంబర్ 361,,371 ఆరు ఎకరాలు విస్తీర్ణంలో ఉన్న వరి మీదంగా వరద పోయి పంట చేతికి వచ్చే సమయంలో పంట నీటి పాలు అయ్యింది. దాదాపుగా 3 లక్షల రూపాయల నష్టం జరిగిందని దేవలమ్మ నాగవరం గ్రామ రైతు సుర్కంటి శ్రీనివాస్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. పెట్టుబడి మొత్తం పెట్టి చివరి దశలో పంట నష్టం జరిగింది. కన్నీరు మున్నీరుగా ఏడుస్తున్న పరిస్థితి ప్రభుత్వ అధికారులు ఎమ్మార్వో వ్యవసాయ అధికారులు కూడా పర్యవేక్షించినారు.దయచేసి అధికారులు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి నష్టపరిహారం ఇప్పించవలసిందిగా కోరుకుంటున్నాము.లేకపోతే రైతు మొత్తము నష్టపోయి అప్పుల పాలు అయ్యే అవకాశం ఉంది కాబట్టి పంట నష్టం జరిగిన రైతులను ఆదుకోవాలని వారు అధికారులను కోరారు.గ్

RNI:TGTEL/25/A1032
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# పేద ప్రజల కష్టాలను తీర్చే పార్టీ కాంగ్రెస్ పార్టీ...

## కల్యాణ లక్ష్మి, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ప్రజా గొంతుక వర్ధన్నపేట







పేదింటి ఆడబిడ్డల తల్లిదండ్రులకు పెళ్లి భారం తగ్గించి ఆర్థిక చేయూత అందించాలనే ఉదేశ్యంతో అమలు చేస్తున్న పథకం కల్యాణ లక్ష్మి పథకమని ఎమ్మెల్యే నాగరాజు వర్ధన్నపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు హాజరయ్యారు ఈ సందర్భంగా వర్ధన్నపేట టౌన్ వర్ధన్నపేట, పర్వతగిరి మండలాల పరిధిలోని 155మంది కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు 1కోటి 55 లక్షల 17వేల 980 రూపాయల విలువ గల చెక్కులను అలాగే 67 మంది ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) లబ్ధిదారులకు 21లక్షల 62వేల 500 రూపాయల విలువగల చెక్కులను లబ్ధిదారులకు లబ్ధిదారులకు అందజేశారు... అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ..వర్ధన్నపేట మండలంలోనే 20 నెల్ల కాలంలో 900మంది లబ్ధిదారులకు సుమారు 9కోట్ల విలువైన చెక్కులను పంపిణీ చేసినట్లు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం పై 8లక్షల కోట్ల అప్పులు ఉన్నా వాటికీ మిత్తిలు కడుతున్న పేద ప్రజల సంక్షేమాన్ని ఆపకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనసాగిస్తున్నారని తెలిపారు. ఆదాయనికి మించి ఖర్చులు ఉన్నా కూడా ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నేరవేరుస్తున్నట్లు పేర్కొన్నారు. వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేస్తూ రైతులకు 21వేల కోట్ల రుణ మాఫీ, సన్నాలు పండించే రైతులకుక్వింటాకు 500బోనస్, ఇటీవల ఎకరానికి 12వేల రూపాయల రైతు భరోసా పథకం హసన్పర్తి మండలానికి 1394 మంది లబ్ధిదారులకు 12 కోట్ల 77 లక్షల 77వేల 806 రూపాయల రైతు భరోసా నిధులు రైతుల ఖాతాలో జమ కావడం జరిగిందన్నారు. అలాగే మహిళా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత కల్పిస్తుందని అందులో భాగంగానే మహిళకు ఫ్రీ బస్ సౌకర్య, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500రూపాయల గ్యాస్ సబ్సిడీ వంటి పథకాలను మహిళలకు అందిటున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలోని పేద వర్గాల ఆకలిని గుర్తించి వారికీ కడుపు నిండా అన్నం పెట్టాలనే ఆలోచనతో రేషన్ షాపుల ద్వారా తెల్ల రేషన్ కార్డు దారులకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. వర్ధన్నపేట నియోజకవర్గం పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ప్రత్యేక దృష్టి సారించారని అన్నారు. వర్ధన్నపేట నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపేందుకు ప్రతి నిత్యం కృషి చేస్తున్నాని అన్నారు రైతులెవ్వరు యూరియ విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కేంద్ర ప్రభుత్వం సరైన సమయంలో ఇతర దేశాలనుండి కేంద్ర ప్రభుత్వం దిగుమతి చేసుకునే సమయానికి చేయకపోవడం వల్ల యూరియ దొరకక రైతులు ఇబ్బందులు పడ్డారని అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సరైన సమయంలో స్పందించి యూరియ ను రైతులకు అందిస్తున్నారని అన్నారు తెలంగాణ రాష్ట్రానికి 10 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరముంటే కేంద్ర ప్రభుత్వం 8 లక్షల వేల మెట్రిక్ టన్నుల యూరియా పంపిస్తా అని చెప్పి 5.5లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అరకోరగా పంపించగా ఇక్కడ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ రాజకీయ లబ్ది కోసం రైతులకు యూరియా దొరకడం రైతులను లేదు బద్నాం చేస్తూ రాజకీయ పబ్బం గడుపుతున్నారు అన్నారు వర్ధన్నపేట నియోజకవర్గ పరిధి లోని సుధీర ప్రాంతాల నుంచి నా దగ్గరికి డబ్బులు ఖర్చు చేసుకొని రావద్దు అని ఒక గొప్ప సదుద్దేశంతో మీకు ఏ సమస్య ఉన్న టోల్ ఫ్రీ నెంబర్ 8096107107 నెంబర్ కి ఫోన్ చేసి సమస్యను పరిష్కరించుకోవాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య ఐనవోలు దేవస్థానం చైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్ ఎమ్మార్వో విజయ్ సాగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు తుల్లా రవి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ జాటోతు శ్రీనివాస్ నాయక్ టౌన్ అధ్యక్షుడు మైస సురేష్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పత్రి భాను ప్రసాద్ కాంగ్రెస్ నాయకులు అనిమిరెడ్డి కృష్ణారెడ్డి పోశాల వెంకన్న గౌడ్ మహమ్మద్ చోటు యాదగిరి కుమారస్వామి తో పాటు వివిధ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు మరియు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

## జూనియర్ కాలేజీ, ఫ్రెషర్స్ డే, వేడుక లో,
## పాల్గొన్న, డాక్టర్ మట్టా దయానంద్ :

సత్తుపల్లి సెప్టెంబర్ 20, ప్రజా గొంతుకు న్యూస్ :



పెనుబల్లి ప్రభుత్వ జూనియర్ కాలేజీ ఫ్రెషర్స్ డే వేడుక కార్యక్రమం లో పాల్గొన్న. రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ పెనుబల్లి ప్రభుత్వ జూనియర్ కాలేజీ లో, ప్రిన్సిపాల్,స్టాఫ్. స్టూడెంట్స్ తో కలిసి,ఫ్రెషర్స్ డే వేడుక కార్యక్రమం లో పాల్గొన్న.డాక్టర్ మట్టా దయానంద్. పెనుబల్లి ప్రభుత్వ జూనియర్ కాలేజీ లో ఎంసెట్ , ఉత్తమ ర్యాంకులు సాధించిన స్టూడెంట్స్ కు బహుమతులు అందించడం జరిగింది. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు తిలకించారు. పెనుబల్లి ప్రభుత్వ జూనియర్ కాలేజీ అభివృద్ధి కీ సహకరించిన. ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి కి ప్రిన్సిపాల్ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో, పెనుబల్లి ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ స్టాఫ్, ఏ యం సి, వైస్ చైర్మన్ కోటేశ్వరరావు, సత్తుపల్లి నియోజకవర్గం యూత్ అధ్యక్షులు పసుమర్తి విశ్వనాథ్,పెనుబల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంది వెంకటేశ్వర రావు, ఖమ్మం జిల్లా అధికార ప్రతినిధి పొట్లపల్లి వెంకటేశ్వరరావు,సీనియర్ నాయకులు టేకులపల్లి శ్రీనివాస్ రెడ్డి, చీకటి రామారావు, చిన్న స్వామి,దాము, జీవన్, కిరణ్, బొర్రా కోటేశ్వరరావు, మాధవ్, పెనుబల్లి మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిండు కుండలా దేవలమ్మ చెరువు

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగవరం దేవలమ్మ చెరువు శుక్రవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి చెరువు పూర్తిగా నిండి నిండు కుండలా అయ్యి అలుగు పోస్తుంది. శుక్రవారం రాత్రి కుండ పోతలా భారీ వర్షం రావడం వల్ల శ్రీ రామ్ గూడెం నాగవరం మధ్య ఉన్న బ్రిడ్జ్ కృంగి పోయింది. పంట నష్టం భారిగానే జరిగింది. కళ్ళేడాగు పెద్దవాగు,చిన్నవాగు లు బారీ వర్షానికి ఉధృతంగా ప్రవహించాయి. భారీ వర్షానికి ఒక్కసారిగా నీరు ఉధృతంగా రావడంతో శనివారం ఉదయానికి చెరువు నిండు కుండలా మారిపోయింది. దేవలమ్మ చెరువు నిండి అలుగు పోస్తుందని తెలిసి చుట్టు పక్కల గ్రామాల ప్రజలు చెరువును చూడడానికి తండోప తండాలుగా బారులు తీరారు. దేవలమ్మ నాగవరం గ్రామ ప్రజలతో పాటు చుట్టు పక్కల గ్రామాల ప్రజలు రైతులు సబ్బండ వర్గాల ప్రజలు సంబరపడుతూ సంతోషాన్ని వెలిబుచ్చారు. దేవలమ్మ నాగవరం చెరువు నిండి అలుగు పోస్తుందని తెలిసి తంగడపల్లి చెరువు లోకి ఎప్పుడెప్పుడు నీళ్లు వస్తాయాని తంగడపల్లి గ్రామ ప్రజలు ఆశగా ఎదురు చూస్తున్నారు. నాగారం చెరువు అలుగు పోస్తుంది కాబట్టి తంగడపల్లి చెరువు కుడా నిండుతుందని ఆశాబావాన్ని వెలుబుచ్చారు.

## అల్ఫోర్స్ హై స్కూల్ (సిబీఎస్ఈ) లో ఘనంగా బతుకమ్మ మహోత్సవం

అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి ప్రజా గొంతుక వర్ధన్నపేట



వర్ధన్నపేట లోని అల్ఫోర్స్ పాఠశాలలో అట్టహాసంగా ఏర్పాటు చేసినటువంటి బతుకమ్మ ఉత్సాహానికి ముఖ్యఅతిథిగా హాజరై నరేందర్ రెడ్డి ప్రారంభానికి ముందు వారు ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి దుర్గామాత చిత్రపటం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి వేడుకలను ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల్లో సాంస్కృతిక వైభవం పట్ల అవగాహన పెంపొందించాలని మరియు కళల పరిరక్షణకు ప్రత్యేక ప్రణాళికలను రూపొందించడమే కాకుండా వాటిని అమలుపరిచి సమాజంలో ముందంజలో ఉండాలని వారు కోరారు. ప్రతి సంవత్సరములాగే అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో ఈ సంవత్సరం కూడా రెట్టింపు ఉత్సాహంతో బతుకమ్మ ఉత్సవాలను విద్యార్థుల కోలాహలం నడుమ నిర్వహించుకోవడం ఒక గొప్ప అనుభూతినిస్తున్నదని ఆ అమ్మవారి యొక్క ఆశీస్సులు సమాజంలో ప్రతి ఒక్కరి మీద ఉండాలని ఉద్దేశంతో వేడుకను చాలా గొప్పగా నిర్వహించడం అదృష్టంగా భావిస్తున్నామని చెప్పారు. వేడుకుల సందర్భంగా ప్రాంగణాన్ని వివిధ రకాల వస్తువులతో చక్కగా అలంకరించి పండుగ శోభను రెట్టింపు చేశారు విద్యార్థులు ప్రదర్శించినటువంటి పలు నృత్యాలు, కోలాట కార్యక్రమాలు అలరింపచేశాయి. ప్రధానంగా వేడుకల సందర్భంగా నిర్వహించినటువంటి పల్లకి సేవ మహోత్సవం ప్రత్యేక ఆకర్షణగా నిలిచినది ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు

## సిపిఐ జాతీయ మహాసభలకు తొమ్మిది మంది ప్రతినిధులు

కేంద్రపరిధిలోని జిల్లా సమస్యలను తీర్మానంగా ప్రవేశపెడతాం సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా ప్రజా గొంతుక న్యూస్ సెప్టెంబర్ 20/ కొత్తగూడెం :



ఈ నెల 21 నుంచి ఐదు రోజులపాటు పంజాబ్ రాష్ట్రంలోని చండీఘర్లో జరగనున్న సిపిఐ జాతీయ మహాసభలకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుంచి తొమ్మిది మందికి అవకాశం లబించించి. ఎంపికైన ప్రతినిధులు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాధం, కల్లూరి వెంకటేశ్వర్ రావు, నరాటి ప్రసాద్, సారెడ్డి పుల్లారెడ్డి, మున్నా లక్ష్మీకుమారి, ఎస్ డి సలీం, సలిగంటి శ్రీనివాస్, దేవరకొండ శంకర్ శనివారం చండీఘర్కు బయలుదేరివెళ్లారు, రాష్ట్ర పార్టీ కోటానుంచి కొత్తగూడెంకు చెందిన ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు ప్రతినిధిగా పాల్గొననున్నారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా మాట్లాడుతూ రాష్ట్రంలోని కోల్బెర్ట్ ప్రాంతాల్లో ప్రతిపాదనలో వున్న నూతన బొగ్గుగనుల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా అదేవిధంగా మహాత్మగాంధీ గ్రామీణ ఉపాధి హామీపథకం, వన్ ఆఫ్ సెవెంటీ చట్టం అమలు, కార్మిక చట్టాల, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా, గ్రామీణ ప్రాతంలో గిరిజన, గిరిజనేతర పేదల భూ సమస్యలు, విమానాశ్రయం, జిల్లాలో కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటు వంటి వాటిపై జిల్లా తరుపున తీర్మానం ప్రవేశపెడతామని తెలిపారు.

## ఈనెల 22న పెద్దపల్లిలో జిల్లాస్థాయి చదరంగం పోటీలు .

ప్రజా గొంతుక న్యూస్/ పెద్దపల్లి/రిపోర్టర్ నూక రాందాసు



పెద్దపెల్లి జిల్లా చదరంగ సమైక్య, పడాల నాగరాజు ఆధ్వర్యంలో ఈ నెల 22 సోమవారం రోజున పెద్దపెల్లి అమర్చంద్ కళ్యాణమండపం (రిక్రియేషన్ క్లబ్) కీర్తిశేషులు పడాల చిన్న మల్లయ్య గౌడ్ జ్ఞాపకార్థం జిల్లా స్థాయి చదరంగం పోటీలను నిర్వహిస్తున్నట్లు ఎలిగేడు మండల చదరంగం సమైక్య ప్రధాన కార్యదర్శి తాటిపల్లి సతీష్ బాబు తెలిపారు. పాల్గొని చదరంగం క్రీడాకారులు సోమవారం ఉదయం 9 గంటలకు 100 రూపాయలు ఎంట్రీ తో నమోదు చేసుకోవాలని క్రీడాకారులకు మధ్యాహ్న భోజన వసతి కల్పించినట్లు వారి తెలిపారు. కావున క్రీడాకారులు పాల్గొని తమ తమ ప్రతిభ కనబరచుకోవాలని ఆయన కోరారు. గెలుపొందిన మొదటి ఎనిమిది మంది క్రీడాకారులకు 6000 వేలు నగదు బహుమతి తో పాటు పాల్గొన్న ప్రతి ఒక్కరికి సర్టిఫికెట్ అందజేయడం జరుగుతుందని అన్నారు. వివరాలకు సతీష్ బాబు 9494364360 సంప్రదించాలని వారు కోరారు.



## తిరొక్క పువ్వులతో బతుకమ్మ సంబరాలు..

కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం రాంనగర్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయురాలు కె. రజిని ఆధ్వర్యంలో బతుకమ్మ పండుగను పురస్కరించుకొని పాఠశాలలో విద్యార్థులు రంగురంగుల పూలతో బతుకమ్మలు పేర్చి ఆటపాటలతో చక్కగా బతుకమ్మలు ఆడారు. ఈ సందర్భంగా రజిని మాట్లాడుతూ బతుకమ్మ పండుగ యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేశారు. బతుకమ్మ పండుగ అంటే ఏమిటి బతుకమ్మ పండుగ ఎందుకు జరుపుకుంటారు,మన సంస్కృతి సాంప్రదాయాలు గురించి విద్యార్థులకు చక్కగా వివరించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల వరలక్ష్మి,అంగన్వాడీ టీచర్స్ మల్లమ్మ,మల్లమ్మ,గ్రామ మహిళలు,విద్యార్థులు, పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం21 సెప్టెంబర్2025



# సంస్కృతి సంప్రదాయాలకు పత్రికగా బతుకమ్మవేడుకలు

ఇండియన్ హైట్స్ ఘనంగా బతుకమ్మ సంబరాలు ప్రజా గొంతుక. షాద్ నగర్

సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను ఇండియన్ హైట్స్ పాఠశాలలో ఘనంగా జరిపారు. చైర్మన్ భువనేశ్వర్ ద్రాక్షాయిని ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలో విద్యార్థులు, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు.రంగురంగుల దుస్తులు ధరించిన విద్యార్థులు పూలతో అలంకరించిన బతుకమ్మలను అందంగా తీర్చిదిద్దారు. విద్యార్థినులు సాంప్రదాయ పాటలను ఆలపిస్తూ బతుకమ్మ చుట్టూ తిరిగారు. పూల పరిమళాలతో నిండిన ఆవరణలో ఆనందోత్సాహాలు ఉరకలెత్తాయి.చైర్మన్ భువనేశ్వర్ ద్రాక్షాయిని మాట్లాడుతూ...పాఠశాల అనేది కేవలం పాఠ్యాంశాలకు పరిమితం కాకుండా, మన సంప్రదాయాలు, ఆచారాలు, సాంస్కృతిక విలువలను పిల్లల్లో నాటే ప్రేరణ స్థలంగా ఉండాలి.విద్యతో పాటు సంస్కృతిని కూడా పిల్లలకు పరిచయం చేయడం ద్వారా వారిలో సమాజంపై అవగాహన పెంపొందుతుందన్నారు.బతుకమ్మ వేడుకలో భాగంగా విద్యార్థులు సంప్రదాయ ఆటలు, పాటలు ప్రదర్శించారు.అనంతరం ఉత్తమంగా ప్రతిభ చాటిన విద్యార్థులకు పాఠశాల చైర్మన్ సతీమణి ద్రాక్షాయిని బహుమతులను ప్రధానం చేశారు. విద్యార్థులలో సాంస్కృతిక చైతన్యం కలిగించడమే ఈ కార్యక్రమం ఉద్దేశం అన్నారు.సంప్రదాయాల పరిరక్షణలో పాఠశాలల పాత్ర ఎంతో ముఖ్యమని ఉపాధ్యాయులు అన్నారు.పల్లెల గుండెల్లో పుట్టిన బతుకమ్మ పండుగను పట్టణంలోనూ, పాఠశాలలోనూ ఘనంగా జరపడం ద్వారా విద్యార్థులు సంస్కృతికి అద్దం పట్టారని తల్లిదండ్రులు ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్స్ మహేష్, విశ్వేశ్వర, జగదీశ్వర్ పాఠశాల ఉపాధ్యాయులు బృందం తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా మాస్టర్ మైండ్ స్కూల్లో బతుకమ్మ...

– పాఠశాల ప్రధానోపాధ్యాయులు నూర్ భాషా ఆధ్వర్యంలో,
. జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 20 ( ప్రజా గొంతుక ):

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో సెకండ్ రైల్వే గేట్ దగ్గర మాస్టర్ మైండ్ స్కూల్లో సంస్కృతి సంప్రదాయాలతో మన రాష్ట్ర పండుగ అయిన బతుకమ్మ ఎన్నో రకాల పూలు తెచ్చి బతుకమ్మలకు పెట్టి బతుకమ్మ కోలాటాలతో ఆట పాటలతో విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు కూడా బతుకమ్మ ఆడడం జరిగింది. బతుకమ్మవిశిష్టతగురించిప్రధానోపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులకు సహా వివరంగా.. వివరి స్తూ.. ఈ పండగ రాష్ట్రానికి మంచి ప్రతిక అన్నారు.



# సిసి రోడ్డు పనులు ప్రారంభించిన మాజీ సర్పంచ్

ప్రజాగొంతుక,చౌడాపూర్:

మండల పరిధిలోని చాకల్ పల్లి గ్రామంలో శనివారం పరిగి ఎమ్మెల్యే టి. రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామం లోని ఎస్సి కాలనీ లో సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన మాజీ సర్పంచ్ శేఖర్.ఈ సందర్భంగా శేఖర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.ఈ కార్యక్రమం లో నాయకులు నీరసబ్ తండా మాజీ సర్పంచ్ రాజు నాయక్,వెంకటయ్య, చంద్రశేఖర్,పెద్ద బాయ్ విజయ్,బాలరాజ్,రాములు,రఘు, హర్యానాయక్,కృష్ణయ్య,రాములు తదితరులు పాల్గొన్నారు.



# హామీలు అమలు చేయని రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలి పెన్షన్ దారుల మహాధర్నా

– ధర్మసాగర్ గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట ధర్నా
ప్రజా గొంతుక న్యూస్ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి ప్రసాద్:

హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ధర్మసాగర్ గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట శనివారం వికలాంగులు, చేయూత పెన్షన్ దారులు భారీగా ధర్నాకు దిగారు. మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఎమ్మార్పీఎస్, వికలాంగుల హక్కుల పోరాట సమితి విహెచ్పిఎస్, చేయూత పెన్షన్ హక్కుల పోరాట సమితి సి పి హెచ్ పి ఎస్ ఆధ్వర్యంలో ఈ మహాధర్నా జరిగింది.ఈ కార్యక్రమానికి హనుమకొండ జిల్లా ఇన్చార్జి కందుకూరి సోమన్న మాదిగ హాజరై మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో వికలాంగులకు నెలకు 6 వేల రూపాయలు, చేయూత పెన్షన్ దారులకు 4 వేల రూపాయలు పెన్షన్ ఇస్తామని హామీ ఇచ్చింది. కానీ ప్రభుత్వం ఏర్పడి 22 నెలలు గడిచినా హామీ అమలు కాలేదు అని విమర్శించారు.అలాగే, కొత్త పెన్షన్ల మంజూరు నిలిచిపోయిందని, కండరాల క్షీణత వ్యాధిగ్రస్తులకు రూ.15 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెన్షన్ దారులను మోసం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే రాజీనామా చేయాలి అని ఆయన స్పష్టం చేశారు. ధర్నా అనంతరం నేతలు మండల ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు. మాదిగల హక్కుల కోసం పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో పోరాటం కొనసాగుతూనే ఉంది. పెన్షన్ పెంపు కోసం ఇలాగే కఠినమైన ఆందోళనలు జరగనున్నాయి అని సోమన్న హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నక్క ప్రమీల, మాచర్ల బాబు, గంట లక్ష్మి, చిలక రాజు, నక్కరత్నం, చింత దేవయ్య, చిలుక శాంతమ్మ లాంటి పెన్షన్ దారులు పాల్గొన్నారు. అలాగే ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు సింగారపు అన్వేష్ మాదిగ, ఉపాధ్యక్షుడు చిలక రాజు, మండల కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు...

# ఘనంగా మల్దకల్ ఉన్నత పాఠశాలలో బతుకమ్మ వేడుకలు

మల్దకల్ మండల విద్యాధికారి జి.సురేష్ ఆధ్వర్యంలో,
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 20( ప్రజా గొంతుక ):



తెలంగాణా రాష్ట్రంలో భాద్రపదమాస అమావాస్య నుండి తొమ్మిది రోజుల పాటు జరుపుకునే బతుకమ్మ' పండుగను నేడు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మల్దకల్ నందు విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు ఘనంగా జరుపుకోవడం అయినది. ఈ సందర్భంగాపాఠశాలప్రధానోపాధ్యాయులు జి.సురేష్ మాట్లాడుతూ..తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తరువాత బతుకమ్మను రాష్ట్ర పండుగగా నిర్వహిస్తున్నారని,ఈ బతుకమ్మ (గౌరి) పండుగ లేదా సద్దుల పండుగ దసరాకి రెండు రోజుల ముందు వస్తుందని తెలిపారు.తెలంగాణకే ప్రత్యేకమైన పండుగ బతుకమ్మ అని, ఇది పూల పండుగ ,అడవిలో సహజ సిద్ధంగా లభించే పూలను తీసుకొచ్చి అందంగా పేర్చిన బతుకమ్మలను మధ్యలో పెట్టి వాటి చుట్టూ మహిళలు పాటలు పాడుతారు అని తెలిపారు.దసరా నవరాత్రుల వేళ తొమ్మిది రోజుల పాటు తీరొక్క పూవులతో బతుకమ్మలను పేర్చి ఆడిపాడుతారని తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు, తల్లిదండ్రులకు దసరా పండుగ మరియు బతుకమ్మ శు భాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలోపాఠశాలప్రధానోపాధ్యాయులు జి సురేష్ గారు, ఉపాధ్యాయులు రాజేశ్వర్రెడ్డి ,భాస్కర్,శుభ,సుజాత,వరలక్ష్మి, జ్యోతి,జాకీర్ హుస్సేన్, ప్రదీప్,ప్రశాంతి,బలరాం,మనెమ్మ,లోకేశ్వరి,నాగేశ్వరరావు,సుహాసిని ,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



# బునాది గాని కాలువకు నీటి మళ్లింపు

భువనగిరి ప్రజా గొంతుక



భువనగిరి మండల పరిధిలోని అనాజిపురం చెరువు నుండి వలిగొండ మండలానికి వచ్చే బునాది గాని కాలువకు నీళ్లు మళ్లింపు చేశారు నీళ్లు రావడం పట్ల వలిగొండ పరిసర ప్రాంతాల రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాశం సత్తి రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మామిడి సత్తిరెడ్డి రెడ్ల రేపాక మాజీ ఎంపీటీసీ గాడేపల్లి యాదయ్య పబ్బు ఎల్లయ్య అంజిరెడ్డి నిషాకర్,రెడ్డి జడగే వెంకన్న,ఇరిగేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు



# తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ

శ్రీ సాయి త్రివేణి డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ పెసర జనార్ధన్ రెడ్డి
ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:

తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ అని శ్రీ సాయి త్రివేణి డిగ్రీ అండ్ పిజి కళాశాల కరస్పాండెంట్ పెసర జనార్ధన్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని శ్రీ సాయి త్రివేణి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో ముందస్తు గా ఎంగిలిపువ్వు బతుకమ్మ సంబరాలను తీరొక్క పూలతో పేర్చి శనివారం ఘనంగా నిర్వహించారు. ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా పూలతో గౌరీ దేవిని పూజించే సంప్రదాయం తెలంగాణ రాష్ట్రం లో ఉందన్నారు. మన సాంప్రదాయాన్ని భావితరాలకు అందించే విధంగా కృషి చేయాలన్నారు. బతుకమ్మను మన ఇంటి దేవతగా పూజించే సాంప్రదాయం ఆనాదిగా వస్తుందని చెప్పారు.మహిళలు ఆడుతూ పాడుతూ నిర్వహించే బతుకమ్మ తో ప్రేమ, స్నేహం, బంధుత్వం, ఆప్యాయత, అనురాగం, ఏర్పడుతుందన్నారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ దిర్శనపు అనీల్ కుమార్, ప్రిన్సిపాల్ తన్నీరు ఉపేందర్, అధ్యాపకులు పరకాల శ్రీనివాస్ రెడ్డి, జక్కి రెడ్డి వెంకట్ రెడ్డి,గంజికుంట్ల గోపీనాథ్, ఉయ్యాల నరసయ్య,రేగట్టి మల్సూర్, వెంకట్, బెజవాడ నాగేశ్వరరావు, రమేష్, ఆవుల అంజయ్య, ఎం,మల్లారెడ్డి, ఏ,రవళి, అధ్యాపకేతరులు లింగయ్య, నాగరాజు, ప్రకాష్, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# పొత్కపల్లి విద్యార్థులను అభినందించినఎస్ఐ ధీకొండరమేష్

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం

ఈ నెల 25 నుండి 28 వరకు నిజామాబాద్ లో జరుగబోయే రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు సబ్ జూనియర్ బాలికల విభాగంలో ఎంపికైన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పొత్కపల్లి విద్యార్థినిలు ఆళ్ళ శరణ్యరెడ్డి, ఉడుత శ్రీవల్లిలను పొత్కపల్లి సబ్ ఇన్స్పెక్టర్ ధీకొండ రమేష్ అభినందించారు. క్రీడలు శారీరక మానసికోల్లాసానికి ఎంతో దోహద పడుతాయని ఈ సందర్భంగా ఆయన సూచించారు. విద్యార్థులకు ఆటలపట్ల ఆసక్తి కలిగేలా కృషి చేస్తున పీడీ హరికృష్ణను అభినందించారు.ప్రధానోపాధ్యాయులు బి సాంబయ్య, మాట్లాడుతూ, కేవలం చదువు మాత్రమే కాకుండా అన్ని రంగాల్లో పొత్కపల్లి విద్యార్థులు ముందుండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వై శ్రీనివాస్,భద్రయ్య, ఎన్, శ్రీనివాస్, రఘుపతి, రామకృష్ణ, అమృత కిషోర్, షబానా బేగం,రవి,రవిందర్, పద్మావతి,ఇట్టం శ్రీనివాస్, హరిక్రిష్ణ,సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.



# పింఛన్ పెంచాలని వినతి పత్రం అందజేత

మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు కొమ్ము శ్రీనివాస్.
కులకచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):

వికారాబాద్ జిల్లా కులకచర్ల మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల సంఘం ఆధ్వర్యంలో మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు కొమ్ము శ్రీనివాస్ అధ్యక్షతన గ్రామ పంచాయతీ కార్యాలయంలో పింఛన్దారుల,పెన్షన్,వృద్ధులకు, వితంతువులకు,ఒంటరి మహిళలకు ఇచ్చే 2000 రూపాయలను,4000 లకు పెంచాలని,వికలాంగులకు 6000లు ఇవ్వాలని,రక్తహీనత కలిగిన వారికి 15000 లు ఇవ్వాలని గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఎంపీవో భాస్కర్ గౌడ్ కు వినతి పత్రం అందజేయడం జరిగింది.ఈ సందర్బంగా శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు చేయూత పెన్షన్ ని అమలు ఇప్పటివరకు చేయలేదని అన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు,పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నేతృత్వంలో ఇకనుండి పింఛన్ పెంచి,అలాగే నూతనంగా దరఖాస్తు చేసుకున్న చేయూత పింఛన్దారులకు పింఛన్ ప్రారంభించాలని సూచించారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయలలో వినతి పత్రం అందజేయడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జి శివాజీ రావణ్,ఉపాధ్యక్షులు దూల కాడి మొగులయ్య,ప్రధాన కార్యదర్శి కొదురుటి భాను ప్రకాష్,ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



## మున్సిపల్ కార్యకలాపాలు మరియు శాఖల పనితీరుపై సమీక్ష

(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 20:)



,రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలం జల్ పల్లి మున్సిపల్ ఆవరణలో స్పెషల్ ఆఫీసర్ జి. వెంకటనారాయణ అధ్యక్షతన జలపల్లి మున్సిపాలిటీలో మున్సిపల్ కార్యకలాపాలు, శాఖల పనితీరుపై సమీక్ష సమావేశం నిర్వహించబడింది ఇట్టి సమీక్ష లో బాగంగా ఇచ్చిన ముఖ్య సూచనలు: రెవెన్యూ విభాగం రోజువారీ పన్ను వసూళ్లకు బిల్ కలెక్టర్లకు లక్ష్యాలు కేటాయించడం, తక్కువగా అంచనా వేసిన ఆస్తులను సమీక్షించి రికార్డు చేయాలి, ఇంజనీరింగ్ విభాగం డ్రైనేజీ పనులు, వీధి దీపాలు, నీటి సరఫరా సమస్యలు తక్షణమే పరిష్కరించాలి, వర్షాకాలం దృష్ట్యా అత్యవసర పనులు త్వరగా పూర్తి చేయాలి, అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి. టౌన్ ప్లానింగ్ విభాగం పెండింగ్‌లో ఉన్న ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలి, అక్రమ నిర్మాణాలను కూల్చివేయాలి, అనధికార నిర్మాణాలపై నోటీసులు ఇవ్వాలి. శానిటేషన్ విభాగం రోజువారీ చెత్త సేకరణలో తడి %-% పొడి చెత్త వేరు చేయాలి, రోడ్డు శుభ్రపరిచే పనులు, డ్రెయిన్ శుభ్రత పనులు పర్యవేక్షించాలి, మార్కెట్, కంపోస్ట్ యార్డ్ శుభ్రతను కాపాడాలి, ఆర్గానిక్ కంపోస్ట్ తయారీ చేసి రైతులకు విక్రయించాలి.అకౌంట్స్ జీతాల చెల్లింపులు సమయానికి జరగాలి, అన్ని రిజిస్ట్రర్లను క్రమబద్ధంగా నిర్వహించాలి, బడ్జెట్ ను అనుసరించాలి ఎస్టాబ్లిష్‌మెంట్ విభాగం ఉద్యోగుల బెనిఫిట్స్ %ఆ% ఇంక్రిమెంట్ పెండింగ్ జీత భత్యాలు చెల్లించండి ఎంఈపిఎంఏ విభాగం వీధి వ్యాపారుల పథకాలపై ఆన్‌లైన్ లావాదేవీలు జరపాలి ప్రభుత్వం ద్వారా వచ్చే లబ్ధి పొందేలా చూడాలి. వనమహోత్సవం నాటిన మొక్కల జీవన శాతం పెంచడానికి చర్యలు తీసుకోవాలి అని తెలిపినారు.ఈ సమావేశానికి కమిషనర్ శ్రీ బి. వెంకట్రామ్, డిప్యూటీ ఈఈ ఇష్రత్ ఆయేషా తాస్వీర్, మేనేజర్ ఎస్.ఎం. అర్షద్ అహ్మద్, రెవెన్యూ ఆఫీసర్ శ్రీమతి జ్యోతి, సానిటరీ ఇన్స్పెక్టర్ మొయిన్ బాబా, జూనియర్ అకౌంటెంట్ అబ్దుల్ హకీమ్%ఆ% మహేష్, టీఎంసీ ఇన్‌చార్జ్ శివకుమార్, వార్డు అధికారులు మరియు ఇతర మున్సిపల్ సిబ్బంది పాల్గొనడం జరిగింది అని తెలిపినారు.బీ.వెంకట్రామ్‌కమిషనర్ జల్ పల్లి మున్సిపాలిటీ

## ప్రాథమిక పాఠశాల కొయ్యలగూడెం లో బతుకమ్మ సంబరాలు

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్





చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెం లోని ప్రాథమిక పాఠశాలలోని పిల్లలకు చదువులే కాకుండా ప్రతి ఒక్క కార్యక్రమం గురించి మరియు ప్రతి తెలుగు పండగల గురించి పిల్లలకు తెలిసేలా రేపటి నుంచి దసరా సెలవలు ఉండటం కారణంగా ఈరోజు బడిలో బతుకమ్మ అంటే ఆడవాళ్లకు ఎంత ప్రాముఖ్యతనో వారికి స్పష్టంగా చెప్పి మరియు పిల్లలతో బతుకమ్మలు తయారు చేయించి మరియు తల్లిదండ్రులను పిలిచి బతుకమ్మ సంబరాలు ఘనంగా జరపడం జరిగింది . అందులో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మేడి యాదయ్య చైర్మన్ చెన్న మాధవి ఉపాధ్యాయులు పోరెడ్డి సుజాత రెడ్డి కంటూా నగేష్ వనిత, రజిని, రిచిత,మాధవి మరియు తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది

## తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా...

జోగులాంబ గద్వాల జిల్లా కు చెందినకొమ్ముల ప్రవీణ్ రాజ్...
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 20 (ప్రజా గొంతుక ):



జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండలం బల్గర్ గ్రామానికి చెందిన కొమ్ముల ప్రవీణ్ ను ఘన సన్మానించిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మరియు తెలంగాణ రాజాధికర పార్టీ రాష్ట్ర నాయకులుతెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా కొమ్ముల ప్రవీణ్ రాజ్ ఎన్నికవ్వడంతో హైదరాబాద్లో ఘన సన్మానం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ వ్యవస్థాపకులు, అధ్యక్షులు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ముఖ్య అతిథిగా పాల్గొని కొమ్ముల ప్రవీణ్ రాజ్ గారిని అభినందించారు.కొమ్ముల ప్రవీణ్ రాజ్ గత ఐదు సంవత్సరాలుగా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అడుగుజాడల్లో నడుస్తూ, ఆయన చేపట్టిన ప్రతి పోరాటంలో ముందుండి పాల్గొంటూ విశేషంగా కృషి చేశారు. మల్లన్న టీమ్లో ఉండి పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు శ్రమించారు. ఆ అంకితభావం, కష్టపడే తత్వం చూసి రాష్ట్ర కార్యదర్శి పదవికి ఆయన్ని ఎన్నుకున్నారు.సన్మాన కార్యక్రమంలో హరి శంకర్ గౌడ్, జనగాం జిల్లా నాయకురాలు చెరుకూరి మౌనిక, రియల్ టెక్స్టైల్ కేపీ యాదవ్, చంద్రశేఖర్, కిరణ్, వట్టే జానయా యాదవ్ గారు, రఘు భావన గారు,తదితరులు పాల్గొని ప్రవీణ్ రాజ్ గారిని పూలమాలలు వేసి, శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. పెద్ద ఎత్తున పార్టీ కార్యకర్తలు హాజరై వేదికను సందడి చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ ,ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ, “ప్రవీణ్ రాజ్ ఎప్పటినుంచో నా వెంట నడుస్తూ పార్టీ కోసం కష్టపడ్డారు. ఆయనకు రాష్ట్ర కార్యదర్శి బాధ్యతలు రావడం పార్టీకి గర్వకారణం. మరియు టీం లో కానీ మరియు పార్టీలో కానీ అందరికన్నా చిన్నవాడు కావడం మా అందరికీ గర్వకారణమని,ఆయన నాయకత్వంలో పార్టీ మరింత బలపడుతుంది” అన్నారు.ఇతర నాయకులు కూడా ప్రవీణ్ రాజ్ కృషిని కొనియాడుతూ, “ఆయన ప్రజలకు అండగా నిలిచే నాయకుడు. రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నిక కావడం ద్వారా కార్యకర్తలకు నూతనోత్సాహం లభించింది” అని అన్నారు.రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన కొమ్ముల ప్రవీణ్ రాజ్ గారు మాట్లాడుతూ, ముందుగా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న గారికి,రజనీ కుమార్ గారికి,భావన గారికి,హరిశంకర్ గౌడ్ గారికి రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నుకున్నందుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.“గత ఐదు సంవత్సరాలుగా మల్లన్న గారి చూపిన మార్గంలోనే నడుస్తూ పనిచేశాను. ఇప్పుడు రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నిక కావడం నాకు గౌరవకరమైన విషయం. ప్రజల సమస్యల పరిష్కారం, పార్టీ బలోపేతం కోసం మరింత కృషి చేస్తాను” అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపీచంద్, ఏకన్నా, రమేష్ యాదవ్, కిరణ్, సురేందర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సిరిగిరి మహేశ్వరి ని సన్మానం చేసిన బిజే హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కడమంచి సహదేవుడు

వనపర్తి జిల్లా ప్రజా గొంతుక సెప్టెంబర్ 20



ప్రతిభ పురస్కారాలు 2025 బేడ బుడగ జంగం కులానికి చెందిన విద్యర్థుల విద్యచైతన్యంలో భాగంగా బేడ బుడగ జంగం హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో, ఇంటర్,10%ష్ట% లో ఎక్కువ మార్కులు పొందిన వారికి,ఇందులో భాగంగా సిరిగిరి మహేశ్వరి తండ్రి సిరిగిరి భిచుపల్లీ రాంపూర్ గ్రామం, పెబ్బర్ మండలం, వనపర్తి జిల్లాకి,ఈ రోజు సాయంత్రం ఆఫీస్ లక్డికాపూల్ లో బి హెచ్ పి ఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కడమంచి సహదేవుడు సిరిగిరి మహేశ్వరిని శాలువాతో సన్మానించి, ప్రతిభ పురస్కారం అందజేయడం జరిగింది.సిరివాటి రమేష్ బి జె హెచ్ పి ఎస్ కల్చరల్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు



## బతుకమ్మ సంబరాల సందర్భంగా

### అవిభక్త వరంగల్ జిల్లా స్థాయి చెస్ పోటీలు

ప్రజా గొంతుక న్యూస్ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి ప్రసాద్:

హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ధర్మసాగర్ చెస్ క్లబ్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో సమావేశం జరిగింది. క్లబ్ కోశాధికారి, వ్యాయామ ఉపాధ్యాయురాలు ప్రసన్న సమన్వయకర్తగా ఈ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా క్లబ్ ప్రధాన కార్యదర్శి ఐతా శ్రీనివాస్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో తొమ్మిది రోజులపాటు జరిగే ప్రకృతి పూల పండుగ బతుకమ్మ సంబరాల భాగంగా అవిభక్త వరంగల్ జిల్లా స్థాయి చెస్ పోటీలు బాలికలకు, మహిళలకు ప్రత్యేకంగా నిర్వహించబడుతున్నాయి. ఈ పోటీలు సెప్టెంబర్ 28వ తేదీ ఆదివారం ఉదయం 9 గంటలకు హనుమకొండలోని తిరుమల తిరుపతి దేవస్థానం కళ్యాణ మండపం ఆవరణలో ప్రారంభమవుతాయి” అని తెలిపారు.ఈ పోటీలు చెస్ నెట్వర్క్, దండేపల్లి చెస్ క్లబ్, ముప్పారం చెస్ క్లబ్, ధర్మసాగర్ చెస్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో జరుగనున్నాయని వివరించారు.క్లబ్ అధ్యక్షుడు ధర్మ ప్రకాష్ మాట్లాడుతూ, చదరంగం ఆట జీవన నైపుణ్యాలను, వ్యూహాత్మక ఆలోచనలను, మానసిక శక్తిని పెంపొందిస్తుంది. బతుకమ్మ సంబరాల సందర్భంలో ప్రత్యేకంగా మహిళలకు, బాలికలకు ఈ పోటీలను నిర్వహించడం ఒక గర్వకారణం. పాల్గొనే వారికి క్యాష్ అవార్డులు, బహుమతులు అందజేస్తాము అని తెలిపారు....




## జర్నలిస్ట్ కాలనీ అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే గాంధీ

శేరిలింగంపల్లి, ప్రతినిది, సెప్టెంబర్ 20 (ప్రజాగొంతుక) :

కాలనీల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తానని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ పేర్కొన్నారు. శనివారం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని జర్నలిస్ట్ కాలనీ ఫేస్ 3 వాసులు పలు సమస్యలు చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనులపై వివేకానంద నగర్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే కు వినతి పత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ జర్నలిస్ట్ కాలనీ అభివృద్ధికి కృషి చేస్తానని, అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్లను, త్వరితగతిన పరిష్కరిస్తామని. త్వరలోనే అవసరమున్న చోట రోడ్లను, యుజిడి పైప్ లైన్ లు ఏర్పాటు చేస్తామని అన్నారు. అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని, డివిజన్ లోని ప్రతి కాలనీ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని ఎమ్మెల్యే గాంధీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ కాలనీ పేజ్- 3 మేనేజింగ్ కమిటీ అధ్యక్షుడు గోపరాజు, కమిటీ సభ్యులు భీమ గాని మహేశ్వర్, కమలాకరాచార్య, కాలనీ డెవలప్మెంట్ కమిటీ కన్వీనర్ వేణుగోపాలరావు, సీనియర్ జర్నలిస్టులు ప్రభాకర్ రావు, హనుమంతరావు, సైదా రెడ్డి, పెద్దిరాజు, కాసుల ప్రతాపరెడ్డి, పద్మనాభ రెడ్డి, ఏవీ నరసింహారావు, దోర్బాల బాల శేఖర్ శర్మ, బాల మురళి కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.





## రాజ్ భవన్లో గవర్నర్ ని కలిసిన టీఎజేఏ-ఎన్ యు జే (ఐ)ప్రతినిదులు

ప్రజా గుంతక న్యూస్ హుజూర్ నగర్

హైదరాబాద్లోని రాజ్ భవన్లో శనివారం తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్(టీజేఏ), నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్ ఇండియా(ఎన్యూజే (ఐ) ప్రతినిధులు తెలంగాణ రాష్ట్ర గవర్నర్ విష్ణుదేవ్ వర్మను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా గవర్నర్ ను వారు శాలువాతో సత్కరించారు. జర్నలిస్టుల సమస్యలపై గవర్నర్తో కాసేపు చర్చించారు. గవర్నర్ సానుకూలంగా స్పందించారు. గనర్నర్ ను కలిసిన వారిలో ప్రెస్ కౌన్సిల్ అఫ్ ఇండియా మాజీ సభ్యులు, ఎన్ యు జే (ఐ )మాజీ చైర్మెన్, టీ జే ఎ, జాప్ అడ్వయిజరి కమిటీ చైర్మెన్ ఉప్పల లక్ష్మణ్, ఎన్ యుజే(ఐ)ఉపాధ్యక్షులు, టీ జే ఎ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉక్కల్ కార్ రాజేందర్ నాథ్, టిజేఏ అధ్యక్షులు కదిరి వెంకట రమణ రావు, ప్రధానకార్యదర్శి ఎం.ఆర్ గౌరీ వున్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం21 సెప్టెంబర్2025



## పేదలకు అపత్కాలంలో సీఎం రిలీఫ్ ఫండ్ ఓ వరం : ఎమ్మెల్యే గాంధీ

శేరిలింగంపల్లి ప్రతినిది, సెప్టెంబర్ 20 (ప్రజాగొంతుక) :

పేదలకు అపత్కాలంలో సీఎం రిలీఫ్ ఫండ్ ఓ వరమని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని మాదాపూర్ డివిజన్ పరిధిలోని ఆదిత్య నగర్ కాలనీ కి చెందిన నౌసిన్ బేగం వైద్య చికిత్స నిమిత్తం సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నారు. దీంతో ఎమ్మెల్యే సహకరించడంతో సీఎం సహాయ నిధి పథకం కింద మంజూరు అయిన రూ.70,000/- డెబ్బై వేల రూపాయల ఆర్థిక సహాయానికి సంబందించిన చెక్కును శనివారం వివేకానందనగర్ లో ఎమ్మెల్యే కార్యాలయంలో బాధిత కుటుంబ సభ్యులకు కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ తో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేలాది మంది పేద, మధ్య తరగతి ప్రజలకు సీఎం సహాయ నిధి ద్వారా ఆర్థిక చేయూత అందిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు సమ్మారెడ్డి, మంత్రిప్రగడ సత్యనారాయణ, అష్రాఫ్, గోపాల్, లింగం, సత్యనారాయణ, దర్శన్, వేణు గోపాల్ రెడ్డి, మంజుల, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## కళ్యం అంజిరెడ్డి విద్యాలయంలో ఘనంగా బతుకమ్మ సంబురాలు

శేరిలింగంపల్లి ప్రతినిది, సెప్టెంబర్ 20 (ప్రజాగొంతుక) :



కళ్య%శీ% అంజిరెడ్డి విద్యాలయంలో శనివారం ముందస్తు బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. అనంతరం ప్రిన్సిపల్ విజయలక్ష్మి మాట్లాడుతూ తెలంగాణ సాంప్రదాయాన్ని ప్రతిబింబించే గొప్ప వేడుక బతుకమ్మ అంటే జీవం ఉండాలి అని అర్థం పూలతో అలంకరించి భగవంతుని ఆదరించే ఈ పండుగలో ప్రకృతిని పూలను ఆడపిల్లల ఆనందాన్ని మనం చూడగలుగుతున్నామని, బతుకమ్మ పండుగ జరుపుకోవడం వల్ల విద్యార్థులు మన ఆచార సాంస్కృతి సాంప్రదాయాలను నేర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ వాహిని, హెచ్ఎం నవీన్, ఉపాధ్యాయుల బృందం విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు

## టి.చందనకి సర్టిఫికెట్ అందజేసిన డీఈవో రేణుక దేవి




ప్రజా గొంతుక,చౌడాపూర్:వాల్య నాయక్ తండ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పని చేస్తున్న గణిత ఉపాధ్యాయురాలు టి.చందన కి సర్టిఫికెట్ ప్రధానం చేశారు.వికారాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన జిల్లా స్థాయి టిఎల్ఎం మేళాలో గణిత బోధన నమూనాలో మొదటి బహుమతి లభించింది.ఈ సందర్భంగా డిఈఓ రేణుక దేవి ఆమెకు ప్రదానం చేశారు.ఈ సందర్భంగా చందన కి మండల విద్యాధికారి రాంచందర్,చౌడాపూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ అభినందనలు తెలియజేసారు.

## ధ్యానం ద్వారా ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం పెంపొందించాలి..

స్టూడెంట్ కౌన్సెలర్ శంకర్ ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం



ఇంటర్మీడియట్ బోర్డు కమిషనర్ ఆదేశాల మేరకు ఓదెల మండల కేంద్రంలోని స్థానిక జూనియర్ కళాశాలలో హెల్ప్ ప్రోగ్రాం కింద హార్ట్?ఫుల్‌నెస్ ధ్యానం కార్యక్రమం శనివారం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ చకిలం అమరేందర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్టూడెంట్ కౌన్సెలర్ పైండ్ల శంకర్ విద్యార్థులకు హార్ట్?ఫుల్‌నెస్ ధ్యానం ప్రాముఖ్యతను వివరించారు. ప్రతిరోజూ ధ్యానం ఆచరించడం ద్వారా మానసిక ప్రశాంతత, ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని తెలిపారు. ధ్యానం ద్వారా చదువుపై దృష్టి పెంపొందించుకోవడమే కాకుండా, విద్యార్థులలోని అంతర్గత సామర్థ్యాలను వెలికితీయగలమని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు తమ జీవన విధానంలో మార్పులు తీసుకురావడానికి ధ్యానం ఒక శ్రేష్ఠమైన మార్గమని శంకర్ వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని, ప్రత్యక్ష అనుభూతిని పొందారు. ప్రిన్సిపాల్ అమరేందర్ మాట్లాడుతూ, విద్యార్థుల సమగ్రాభివృద్ధి కోసం భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు.

## ఎస్డీఎఫ్ ఫండ్స్ ను వెంటనే మంజూరు చేయాలి

35వ డివిజన్ పర్యటనలో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి
(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 20:)



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 35వ డివిజన్‌లో బిమాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి బి పర్యటించారు.ఈ సందర్భంగా డ్రైనేజ్ అవుట్‌లెట్ సమస్య తన దృష్టికి రావడంతో, ఆ ప్రాంతంలో ప్రత్యక్షంగా పరిశీలించారు. డ్రైనేజ్ నీరు మరియు అధిక వర్షపాతం సమయంలో బడంగ్‌పేట్, బాలాపూర్ పై ప్రాంతాల నుండి విపరీతంగా వర్షపు నీరు చేరి డ్రైనేజ్ వ్యవస్థ పొంగిపొర్లుతోందని అతి ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలకు తీవ్ర ఇబ్బందులు అవస్థలు ఎదుర్కొంటున్నారని స్థానికులు వివరించారు. దీనికి శాశ్వత పరిష్కారం కోసం మున్సిపల్ కమిషనర్, సంబంధిత అధికారులు, ఎస్ఎన్‌డిపి నాలా అధికారులతో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి చర్చించి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ... నియోజకవర్గ అభివృద్ధి కొరకై మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ హయాంలో మంజూరైన ఎస్డీఎఫ్ ఫండ్స్ తక్షణమే మంజూరు చేయాలని రేవంత్ సర్కార్ కు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కమిషనర్, డీఈ సహా ఇతర అధికారులు, స్థానిక మాజీ కార్పొరేటర్ సౌందర్య విజయ్, అర్కల కామేష్ రెడ్డి, శీను నాయక్, అర్కల భూపాల్ రెడ్డి, మదారి రమేష్ మున్సిపల్ మహిళా అధ్యక్షురాలు సునీత బాలరాజ్, పల్లె జంగయ్య గౌడ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రాథమిక కోన్నత పాఠశాలలో ఘనంగా దసరా,బతుకమ్మ వేడుకలు

- ఆటపాటలతో ఆకట్టుకున్న విద్యార్థులు..- చెడుపై మంచి ఎప్పుడు గెలుస్తుందని దసరా మనకు బోధిస్తుంది...ప్రాథమిక కొన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రంగన్న సార్

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 20 (ప్రజా గొంతుక):

జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండలం అంతంపల్లి గ్రామం పరిధిలోని ప్రాథమిక కోన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రంగన్న ఆధ్వ ర్యంలో దసరా బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి బతుకమ్మ పాటలతో ఆడి పాడారు. ఆటపాటలతో విద్యార్థినిలు ఆకట్టు కున్నారు.ఈ సందర్భంగా ప్రధానోపా ధ్యాయులు మాట్లాడుతూ..విద్యార్థిని విద్యార్థులకు ఉపాధ్యాయులకు ముందస్తు దసరా బతుకమ్మ శుభా కాంక్షలు తెలిపారు.చెడుపై మంచి ఎప్పుడూ గెలుస్తుందని దసరా మనకు బోధిస్తుంది అని అన్నారు. ఇది మనకు సత్యం మరియు ధర్మం యొక్క ప్రాము ఖ్యతను చూపుతుంది అని అన్నారు. ఇంకా, ఇది సొరంగం చివరిలో కాంతిపై మనకునమ్మకంకలిగిస్తుంది.భారతదేశంలోని వివిధ ప్రాంతాలలో ప్రజలు దసరాను విభిన్నంగా జరుపుకుంటారు. ఉత్తర భారతదేశంలో,వారు రాక్షసుడు రావణుడు మరియు అతని సోదరుల విగ్రహాలను తయారు చేస్తారు అని తెలిపారు. అప్పుడు వారు దానిని పేలుడు పదార్థాలతో నింపి బాణంతో కాల్చివేస్తారు,దీని ఫలితంగా అద్భుత మైన బాణాసంచా వస్తుంది అని తెలి పారు.అలాగే, విద్యార్థులు దసరా సెలవుల్లో జాగ్రత్తగా ఉండాలని ప్రధానోపా ధ్యాయులు తెలిపారు.విద్యార్థులు పండుగ సమయంలో తల్లిదండ్రులతో కలిసి,వేరే వేరే గ్రామాలకి వెళ్లాలని వారు సూచించారు.ఈ కార్యక్రమంలో %హ్‌తీఱఅస్త్ర% ప్రధానోపాధ్యాయులు రంగన్న ఉపాధ్యా యులు రాజు,అశోక్, పరుశు రాం,వాలం టీర్ దానయ్య విద్యార్థుల బృందం తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాలలో అవగాహన కార్యక్రమాలు

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:



దుమ్ముగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ధ్యానం, మోటివేషన్ స్కిల్స్, ఎయిడ్స్, టిబి వ్యాధి వంటి పలు అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కళాశాల ప్రిన్సిపల్ సిహెచ్ కృష్ణవేణి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో సెక్యూర్ ఎన్జీవోస్ భద్రాచలం సభ్యులు మాట్లాడుతూ మెడిటేషన్, యోగ చేయడం వల్ల కలిగే ఉపయోగాలు, ఎటువంటి ఒత్తిళ్లకు గురికాకుండా ప్రతికూల పరిస్థితుల్లో కూడా అనుకూల పరిస్థితులను ఏర్పరచుకొని ధైర్యంగా ముందుకు సాగాలని విద్యార్థులకు మోటివేషన్ చేశారు. అదేవిధంగా ఎయిడ్స్ వ్యాప్తి, నివారణ... టిబి వంటి వ్యాధులు వ్యాప్తికి గల కారణాలు, నిరోధక మార్గాలు పద్ధతులపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపల్ సిహెచ్. మాట్లాడుతూ విద్య అనేది కేవలం పాఠ్యపుస్తక జ్ఞానం మాత్రమే కాకుండా, వ్యక్తిత్వ వికాసం, మానసిక స్థైర్యం, ఆత్మవిశ్వాసం పెంపొందించుకోవడంలో కూడా ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది అని అన్నారు. విద్యార్థులు యోగా, ధ్యానం, క్రమశిక్షణ, సృజనాత్మక ఆలోచనలు అలవాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సెక్యూర్ ఎన్జీవోస్ ప్రతినిధులు హరికృష్ణ, పద్మ, వసంత, వరలక్ష్మి, సుమలత, స్టూడెంట్ కౌన్సిలర్ కే.పి.డి వరరాజు, మోటివేషనల్ స్పీకర్ విష్ణుమూర్తి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీ మల్లెల శ్రీనివాసరావు, కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## తడి ,పొడి చెత్త గురించి ఇంటింటా అవగాహన సదస్సు

తరిగొప్పుల మండలం ప్రజా గొంతుక ప్రతినిధి

అక్కరాజుపల్లి గ్రామంలో తడి పొడి చెత్తగురించి ఇంటింటి అవగాహన కార్యక్రమం గ్రామ పంచాయతీ గ్రామ కార్యదర్శి గ్రామ సిబ్బందితో కలిసి ఇంటింటా అవగాహన కల్పించడం జరిగినది. అలాగే గ్రామ పంచాయతీ కార్యదర్శి మాట్లాడుతూట్రాక్టర్ లోనే చెత్త వేయాలి, ఎక్కడ పడితే అక్కడ వేయకూడదు .అలాగే తడి చెత్త, పొడి చెత్త వేరు వేరు వేయాలి.మన ఇంటి చుట్టూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి.సీజనల్ వ్యాధులు పట్ల అవగాహన కల్పించడంజరిగింది . ఇంకా ఈ కార్యక్రమం లో గ్రామ కార్యదర్శి రత్నా ,గ్రామ కారోబార్ అక్తర్,మాల మహానాడు యువజన నాయకుడు మంచినీళ్ల హరి ప్రసాద్ గౌడ సంఘం యువజన నాయకుడు పలుచని హరి ప్రసాద్,మహిళా సంఘాల సభ్యులు గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగినది.

## విశ్వతేజ స్కూల్ లో అత్యంత వైభవంగా బతుకమ్మ వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్ హుజూర్ నగర్



తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ పండుగను శనివారం సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పట్టణంలో విశ్వతేజ స్కూల్ లో విద్యార్థినులు,ఉపాధ్యాయినులు ఘనంగా జరుపుకున్నారు.ఆనందోత్సవాల మధ్య జరిగిన ఈ వేడుకలు పాఠశాలల్లో పండుగ వాతావరణాన్ని నెలకొల్పాయి.?ఈ సందర్భంగా విద్యార్థినులు,మహిళా ఉపాధ్యాయులు రంగుల పూలతో అందంగా అలంకరించిన బతుకమ్మలను పేర్చి,సాంప్రదాయ తెలంగాణ దుస్తులైన లంగావోణి,చీరలు ధరించి పండుగ శోభను తీసుకొచ్చారు.పాఠశాల ఆవరణలలో బతుకమ్మ పాటలతో,నృత్యాలతో మారుమోగాయి. విద్యార్థులు గుండ్రంగా తిరుగుతూ బతుకమ్మ పాటలు పాడుతూ,ఆడుతూ సంప్రదాయ బతుకమ్మ ఆటను ప్రదర్శించారు.బతుకమ్మ చుట్టూ తిరుగుతూ కోలాటం పాటలు,బతుకమ్మ పాటలు పాడారు.అనంతరం బతుకమ్మలను పట్టణచెరువు లో నిమజ్జనం చేశారు.పాఠశాలల్లో పండుగ వాతావరణం నెలకొల్పడంతో విద్యార్థుల్లో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహన పెరిగిందని,ఇలాంటి వేడుకల ద్వారా పిల్లలు మన సంస్కృతికి మరింత దగ్గరవుతారని కరస్పాండెంట్ బూరా శ్రీనివాస్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఊర్మిళ, కొత్తపల్లి కల్పన,జ్యోతి,అనూష,నర్మదా,మనిషా, త్రివేణి ఉషారాణి,రమాదేవి,సౌజన్య,పూజ శ్రీ, మౌనిక,సింధు,అనూష పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సాహాయం

జోహార్ మిత్రమా..కన్నీటి వీడ్కోలు ప్రజా గొంతుక న్యూస్, చిన్నంబావి, సెప్టెంబర్ 20:



%చిన్నంబావి మండల పరిధిలోని పెద్ద మారూర్ గ్రామంలో "స్నేహం అనేది కేవలం చదువుకునే రోజుల జ్ఞాపకాలకే పరిమితం కాదు, మిత్రుడు కష్టాల్లో ఉన్నప్పుడు అండగా నిలబడటమే నిజమైన స్నేహం" అని మరోసారి నిరూపించారు. పెద్ద మారూర్ గ్రామ పూర్వ విద్యార్థులు పెద్ద మారూర్ గ్రామానికి చెందిన డి. మధు ఇటీవల అనారోగ్యంతో అకాల మరణం చెందడం గ్రామంలోనే కాదు, అతని బాల్య మిత్రుల హృదయాల్లోనూ తీవ్ర శోకాన్ని నింపింది. టెన్త్ 2004 – 2005 బ్యాచ్ క్లాస్మేట్స్ మిత్రులు పెద్దమారూర్ గ్రామ జిల్లా పరిషత్ పాఠశాలలో పదవ తరగతి వరకు చదివిన మధు స్నేహితులు ఈ విషాదకర వార్త విని ఒక్క క్షణం కూడా ఆగలేదు. వెంటనే వాట్సాప్ గ్రూప్‌లో చర్చించి, అకాల మరణం చెందిన మధు కుటుంబానికి కుటుంబం ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులపై చలించి, స్పందించారు. అతి తక్కువ సమయంలోనే పూర్వపు విద్యార్థులు సహృదయంతో ముందుకు వచ్చి మొత్తం రూ. 32వేల ఐదు వందల రూపాయలు సేకరించి ఈ సహాయాన్ని శనివారం పెద్ద మారూర్ గ్రామంలో మధు భార్య సునీత కు అందజేశారు. మిత్రుల అండతో కన్నీటి పర్యంతమైపోయిన భార్య సునీత తల్లి నరసమ్మ , "నా కుమారుడు లేకపోయినా, మీరంతా మా బలంగా నిలుస్తున్నారు. మీ అందరికీ ఆశీర్వాదం" అంటూ హృదయాన్ని ముద్దొలిపేలా మాట్లాడారు. ఆ సందర్భంగా మిత్రులు మధు చిత్రపటానికి పూలమాల వేసి, కన్నీటి కళ్ళతో నివాళులర్పించారు. ఒకే పాఠశాలలో చదివిన మిత్రుడు ఇక లేడన్న నిజాన్ని ఒప్పుకోలేకపోయిన వారు, "మధు లేని లోటు ఎప్పటికీ తీర్చలేం, కానీ అతని కుటుంబానికి అండగా నిలిచి మధు స్నేహాన్ని సజీవంగా ఉంచుతాం" అన్నారు. ఈ కార్యక్రమంలో స్నేహ బృందం బొల్లెద్దుల సురేష్, శరత్ కుమార్, లోకేష్ యాదవ్, ఎండి షాలు, కల్వకోలు రాఘవేంద్ర, కేతాఫగ శివ, పెద్ద దగడ చెన్నకేశవులు, కెవికె ప్రాజెక్ట్ డైరెక్టర్ కె విజయ్ కుమార్, తదితర పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



# కలెక్టర్ పై నిరాధారమైన ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నాం

జిల్లా టీఎన్జిఓ అధ్యక్షుడు బొంకూరి శంకర్ ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం

పెద్దపల్లి జిల్లా నిరాధారమైన ఆరోపణలు చేయడానికి జిల్లా టీఎన్జిఓ చైర్మన్ బొంకూరి శంకర్ తీవ్రంగా ఖండించారు.రామగుండం లోని ఒక ఆశ్రమ పాఠశాల నిర్వాహకులు వారి సొసైటీకి 10 గుంటల భూమి కేటాయించడానికి జిల్లా సంక్షేమ అధికారి ద్వారా కలెక్టర్ డబ్బులు అడుగుతున్నారని ఆరోపించడాన్ని టీజ్యాక్ చైర్మన్ తెలిపారు. జిల్లా కలెక్టర్ ఎల్లప్పుడు ప్రజా సమస్యలు విద్యా ఉద్యోగాలు యువత భవిష్యత్తు వృద్ధుల సంక్షేమం వంటి అనేక అంశాలపై కృషి చేస్తున్నారని, కలెక్టర్ పై అసత్య ప్రచారం చేయడం ఉద్యోగుల మనో ధైర్యం దెబ్బ తీయడమేనని అన్నారు.కలెక్టర్ గా బాధ్యతలు తీసుకున్న తర్వాత ప్రభుత్వ పాఠశాల, సంక్షేమ వసతి గృహాలు కేజీబీవీలలో విద్యార్థులకు తగిన వత్తులు రూపకల్పనకై అన్ని విధాల నిధులు విడుదల చేస్తూ నాణ్యమైన సౌకర్యాలు కల్పిస్తున్నారని, సీనియర్ సిటిజన్ జాకిట్ ప్రకారం కొడుకులు వారి వృద్ధులను తల్లిదండ్రులను సంక్షేమం చూడనట్లయితే వారిపై కఠినంగా వ్యవహరించి తగిన చర్యలు తీసుకుంటూ భరోసా కల్పిస్తున్నారని అన్నారు ప్రజలకు మేలు చేసే ఎన్నో సంక్షేమ పథకాల అమలుకు కలెక్టర్ ఉదయం నుంచి అర్ధరాత్రి వరకు నిర్విరామంగా శ్రమిస్తున్న కలెక్టర్ పై ఆరోపణలు చేయడం పనిచేసే ఉద్యోగులు మన భావాలకు తీవ్రమైన భంగం కలుగుతుందని దీనిని జేఏసి పక్షాన ఖండిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు వీర బుచ్చయ్య మాధవి రవీందర్ ప్రభాకర్ వాణిశ్రీ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# లింగగిరి ఎంపీపీఎస్ నందు ఘనంగా బతుకమ్మ వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్ హుజూర్ నగర్




హుజూర్ నగర్ మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఎస్సీ కాలనీ లింగగిరి లో హెడ్ మాస్టర్ జి ధనలక్ష్మి ఆధ్వర్యంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు దసరా పండుగలను ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో విద్యార్థులు సృజనాత్మకంగా రకరకాల బతుకమ్మలు తయారు చేసి, రంగురంగుల పూలతో అలంకరించారు. పాఠశాల ఆవరణ పూల వనమాలలతో ఆభరణమై, ఉత్సవ వాతావరణాన్ని సృష్టించింది. ఈ సందర్భంగా ఎండి నజీమా అంజుమ్, ఐ జ్యోతి, బి చందు వంటి ప్రముఖ సిబ్బంది పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. ఉపాధ్యాయులు విద్యార్థులందరికి సంప్రదాయాన్ని పాటిస్తూ పండుగ ఆనందంలో భాగమై, వారిలో సామాజిక, సాంస్కృతిక చైతన్యాన్ని పెంపొందించారు. విద్యార్థులు పూలతో తయారు చేసిన బతుకమ్మలను ప్రదర్శించగా, పాఠశాల వాతావరణం ఉత్సవాత్మకంగా మారింది, ఆనందం మరియు ఉత్సాహం దర్శనమిచ్చింది.

# ఆడపడుచుల పెద్ద పండుగ బతుకమ్మ.రాగం నాగేందర్ యాదవ్

శేరిలింగంపల్లి ప్రతినిది, సెప్టెంబర్ 20 (ప్రజాగొంతుక) :



9 రోజులపాటు పూలనే దేవతలుగా ఆరాధించే గొప్ప సాంప్రదాయం మనదని కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. పాఠశాలలకు రేపటి నుండి సెలవు రోజులు కావడంతో శేరిలింగంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన బతుకమ్మ పండుగ వేడుకలో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. విద్యార్థినులు తెచ్చిన తంగేడు, గునుగు, తామర, చామంతి, బంతి పూలతో తెలంగాణ సంస్కృతిని ఉట్టిపడేలా పేర్చిన బతుకమ్మను చూసి కార్పొరేటర్ అభినందించారు. పాఠశాల ఆవరణలో విద్యార్థినిలతో కలిసి బతుకమ్మ డీజే స్టెప్పులకు చప్పట్లు కొడుతూ విద్యార్థినిలతో ఆడి పాడి వారిలో జోష్ నింపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... ప్రతి మనిషి జీవితానికి ప్రకృతితో విడదీయరాని అనుబంధం పెనవేసుకొని ఉంటుందని ప్రకృతి మనిషికి జీవంతో పాటు అహ్లాదాన్ని, ఆనందాన్నిస్తుందని అలాంటి ప్రాస్తశ్యం బతుకమ్మ పండుగకు ఉందని తెలిపారు. 9 రోజులు 9 రూపాల్లో బతుకమ్మను తయారుచేసి పాటలు పాడుతూ భక్తిశ్రద్ధలతో 'బతుకమ్మ' పండుగను తెలంగాణ వ్యాప్తంగా పిల్లాపెద్ద ప్రతిఒక్కరూ ఘనంగా జరుపుకుంటారని 9 రోజులపాటు పూలనే దేవతలుగా ఆరాధించే గొప్ప సంప్రదాయం మనదని వివరించారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుభాష్ చంద్రరెడ్డి, పి.ఆర్.టీ.యు టి.ఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు శ్యామల మహేందర్ రెడ్డి, ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు బల్వంత్ రెడ్డి, పిఈటీ కేశవ రెడ్డి, ఉపాధ్యాయులు వీరేశం, ఆంజనేయులు, కర్ణ, లక్ష్మి, ఉదయకుమారి, దుర్గా భవాని ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థి విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.



# -శ్రీ దేవిశరన్నరాత్రి మహోత్సవ కు ఎమ్మెల్యే ని ఆహ్వానించిన...

-శ్రీ జమ్ములమ్మ అమ్మవారి ఆలయం ఛైర్మన్, ఈవో...
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 20 (ప్రజా గొంతుక ):

గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నందు శ్రీ శ్రీ శ్రీ జమ్ములమ్మ అమ్మవారిదేవి శరన్నవరాత్రి మహోత్సవం ఆహ్వాన పత్రికను ను ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మెహన్ రెడ్డి కి ఆలయ కమిటీ చైర్మన్ ఈవో ఆహ్వానం పత్రికను అందజేసి ఆహ్వానించారు.శ్రీ శ్రీ శ్రీ జమ్ములమ్మ అమ్మవారి ఆలయ కమిటీ చైర్మన్ %డ% డైరెక్టర్స్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమెహన్ రెడ్డి కి శాలువా కప్పి పుష్పగుచ్ఛంఇచ్చిఘనంగాసత్కరించారు.ఈ కార్యక్రమంలో ఆలయం కమిటీ చైర్మన్ బోయ వెంకట్రాములు, ఈవో పురంధర్, ఆలయం కమిటీ డైరెక్టర్స్ మధుమతి, చంద్రశేఖర్, వెంకటేష్, వీరేష్ నాయకులు రిటైరైన హెడ్మాస్టర్ కృష్ణయ్య సార్, ప్రభాకర్ గౌడ్, నరసింహ రెడ్డి, ఆంజనేయులు, ఈశ్వర్, ప్రదీప్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మహాలయ అమావాస్య అన్న ప్రసాదాన్ని స్వీకరించండి

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:

ఎప్పుడో గతించిన పితృదేవతలను , పెద్దలను తలుచుకొని వారి పేరున అన్నదానం చేస్తే వారికి కడుపు నిండి మనకు మనస్సు నిండుగా ఉంటుందని సుమన్ యువసేన జిల్లా అధ్యక్షులు గుండా వెంకన్న తెలిపారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా మహాలయ అమావాస్య రోజున అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహాలయ పక్షంలో పితృదేవత పూజ ఎంతో విశిష్టమైనదని తెలిపారు.ఈనెల 21 ఆదివారం అమావాస్య సందర్భంగా శంకర్ విలాస్ సెంటర్ రిలయన్స్ ట్రెండ్స్ ఎదురు బజార్ లో మధ్యాహ్నం 12 గంటలకు వేద పండితుల మంత్రోచ్చారణలతో అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ అన్న ప్రసాద కార్యక్రమంలో పాల్గొని పితృ దేవతలకు శాంతి కలిగించు కోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుమన్ యువసేన సభ్యులు గోపారపు రాజు, బొల్లం సురేష్, గుడిపాటి రమేష్, మొరిశెట్టి రాము, బి కే రాజు,చందా రాజశేఖర్, కొండ శ్రీనివాసరావు, బచ్చు పురుషోత్తం, బ్లూ సి జానీ, తదితరులు పాల్గొన్నారు..

# వ్యాసరచన పోటీలో గెలుపొందిన విద్యార్థులకు కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి బహుమతులు అందజేత

శేరిలింగంపల్లి ప్రతినిది, సెప్టెంబర్ 20 (ప్రజాగొంతుక) :



ప్రధానన మంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకొని సేవా పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా మహిళా మోర్చా ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని రాయదుర్గం ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గౌలిదొడ్డి అప్పర్ ప్రైమరీ స్కూల్‌లలో ఆత్మనిర్భర్ భారత్, వికసిత్ భారత్, ఆపరేషన్ సింధూర వంటి జాతీయ అంశాలపై వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి సర్టిఫికెట్లు, బహుమతులు అందజేశారు. అనంతరం వారి శారీరక మానసిక అభివృద్ధి కోసం క్రికెట్ బ్యాట్స్, వాలీబాల్, బాస్కెట్‌బాల్, షటిల్, యోగా మ్యాట్స్, చెస్ బోర్డులు వంటి క్రీడా సామగ్రిని కూడా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ విద్యార్థుల్లో దేశభక్తి, సృజనాత్మకత, సామాజిక అవగాహన పెంపొందించడం ఈ కార్యక్రమాల ప్రధాన లక్ష్యమని, క్రీడల ద్వారా క్రమశిక్షణ, జట్టు భావన, క్రీడాస్ఫూర్తి పెంపొందుతాయని పేర్కొన్నారు. అలాగే భారత భవిష్యత్తు నిర్మాణంలో యువత పాత్ర కీలకమని, ప్రధాని నరేంద్ర మోదీ కలలు కంటున్న వికసిత్ భారత్ 2047 సాధనలో ప్రతి విద్యార్థి తన వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ పరిధిలోనీ రాష్ట్ర, జిల్లా, సీనియర్ నాయకులు, డివిజన్ నాయకులు, మహిళా మోర్చా, యువమోర్చా, ఎస్టీ మోర్చా నాయకులు మహిళ నాయకులు, మహిళ కార్యకర్తలు అనుబంధ సంఘాల ప్రతినిధులు, అభిమానిలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# ప్రాథమిక పాఠశాల గోపరాజు పల్లి లో బతుకమ్మ సంబరాలు

వలిగొండ ప్రజా గొంతుక

వలిగొండ మండల పరిధిలోని గోపరాజుపల్లి ప్రాథమిక పాఠశాలలో శనివారం విద్యార్థులకు చదువులే కాకుండా ప్రతి ఒక్క కార్యక్రమం గురించి మరియు ప్రతి తెలుగు పండుగల గురించి పిల్లలకు తెలిసేలా రేపటి నుంచి దసరా సెలవులు ఉండటంతో పాఠశాలలో ఉపాధ్యాయులు బతుకమ్మ అంటే మహిళలకు ఎంత ప్రాముఖ్యతను వారికి స్పష్టంగా చెప్పి పిల్లలతో బతుకమ్మలు తయారు చేయించి మరీ తల్లిదండ్రులనుపిలిచి బతుకమ్మ సంబరాలు ఘనంగా జరపడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ ఉపాధ్యాయురాలు రేవతి విద్యార్థులు విద్యార్థినిలు పాల్గొన్నారు



# సెప్టెంబర్ 21 నుంచి అక్టోబర్ 3 వరకు దసరా సెలవులు .... జిల్లా విద్యాశాఖ అధికారి డీ.మాధవి

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం

ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు సెప్టెంబర్ 21 నుంచి అక్టోబర్ 3 వరకు ప్రభుత్వం దసరా సెలవులు ప్రకటించడం జరిగిందని జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రభుత్వం ప్రకటించిన విధంగా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు విధిగా సెలవులు ప్రకటించాలని , ఏదైనా పాఠశాలలు నడిపిస్తున్నట్లు దృష్టికి వచ్చినట్లయితే లేదా ఉపాధ్యాయులు పాఠశాలలకు రమ్మని ఒత్తిడి చేసిన అట్టి పాఠశాలల యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకుంటామని విద్యాశాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం21 సెప్టెంబర్2025

# ఎంబి బి ఎస్ లో సీటు సాధించిన పేదింటి బిడ్డ



నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్:సెప్టెంబర్:20నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం నిడమనూరు మండలం వెనిగండ్ల గ్రామంలోమొదటి నుంచి గవర్నమెంట్ స్కూల్లో ఎంతో కష్టపడి చదివి ఈరోజు ఈ స్థాయికి చేరుకోవడం జరిగింది,వెనిగండ్ల గ్రామానికి చెందిన కారంపూడి బిక్షం,లావణ్య యొక్క,కుమార్తె కారం పూడి నందిని వరంగల్ గవర్నమెంట్ మెడికల్ కాలేజీలో ఎంబి బి ఎస్ లో సీటు సాధించడం జరిగింది



# నల్ల ఎల్లయ్య మృతి బాధాకరం

భువనగిరి ప్రజా గొంతుక భువనగిరి మండల వీరవెల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చందుపట్ల మాజీ సింగిల్ విండో డైరెక్టర్ నల్ల ఎల్లయ్య శనివారం మృతి చెందడంతో సమాచారం తెలియగానే భువనగిరి మాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి నల్ల ఎల్లయ్య మృత దేహం సందర్శించిపార్థివ దేహంపై పుష్పగుచ్ఛం ఉంచి ఘనంగా నివాళులర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా మండల్ బి ఆర్ ఎస్ నాయకులు పాల్గొన్నారు



# నూతన విద్యుత్ సబ్-స్టేషన్ శంకుస్థాపన

కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే..... కుందూరు జై వీర్ రెడ్డి

నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: సెప్టెంబర్:20నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని,తిరుమలగిరి సాగర్ మండలంలో,నాయకుని తండా గ్రామం నందు"2 కోట్ల 80 లక్షల వ్యయంతో నూతన విద్యుత్ సబ్-స్టేషన్ శంకుస్థాపన"కార్యక్రమంలో విద్యుత్ అధికారులు,గ్రామ ప్రజలు మరియు మండల నాయకులతో కలిసి హాజరై సబ్-స్టేషన్ పనులు ప్రారంభించిన స్థానిక శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు

# అంగన్వాడి భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే.



నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: సెప్టెంబర్:20నల్గొండ జిల్లా అనుముల మండలం అలీ నగర్ వద్ద అంగన్వాడి భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి. ఇబ్రహీంపేట గ్రామపంచాయతీ పరిధిలోని అలీనగర్లో సుమారు 6 లక్షల రూపాయలతో నిర్మించిన అంగన్వాడి భవనాన్ని శనివారం నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి శేఖర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ యడవెల్లి అనుపమ నరేందర్ రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ కాలసాని చంద్రశేఖర్, కుందూరు రాజేందర్ రెడ్డి, గౌని రాజా రమేష్, వెంపటి శ్రీనివాస్, మహమ్మద్ అక్బర్, లింగాల ప్రభాకర్, సిడిపిఓ ఉదయశ్రీ, సూపర్వైజర్లు రమాదేవి తదితరులు పాల్గొన్నారు....



# డిగ్రీ కళాశాల నూతన భవనానికి స్థల కేటాయింపు

ప్రజా గొంతుక.శంషాబాద్: శంషాబాద్ మున్సిపాలిటీలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల కొత్త భవనం నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని కేటాయించాలని మాజీ కౌన్సిలర్ పిల్లనగ్రోవిల సంజయ్ కుమార్ యాదవ్ శనివారం కోరారు.సంజయ్ కుమార్ యాదవ్, జిల్లా ఇంచార్జీ, ఐటి శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు మరియు స్థానిక ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ను మర్యాదపూర్వకంగా కలసి వినతి పత్రం అందజేశారు.మున్సిపల్లోని డిగ్రీ కళాశాల కొత్త భవనం కోసం సమీప ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఉన్న స్థలాన్ని కేటాయించాలని అభ్యర్థించారు.మంత్రి శ్రీధర్ బాబు వెంటనే స్పందించి, ఇంటర్మీడియట్ బోర్డ్ కమిషనర్ కృష్ణ ఆదిత్యతో మాట్లాడి, త్వరలో స్థలాన్ని ఇవ్వాలని ఆదేశించారు. కృష్ణ ఆదిత్య కూడా త్వరలోనే స్థలం అప్పగిస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంలో శంషాబాద్ మున్సిపల్ ప్రజల తరపున ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మేకల హిమబిందు కూడా పాల్గొన్నారు.



# క్రిడలల్లో విజయ ఢంకా మోగించిన ఎం.జె.పి.టి విద్యార్థులు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం ఎస్.జి.ఎఫ్ జోనల్ క్రిడలల్లో విజయ ఢంకా మోగించిన ఎం.జె.పి.టి కొత్తగూడెం విద్యార్థులు కొత్తగూడెం రుద్రంపూర్ సెయింట్ జోసెఫ్ స్టేడియంలో నిర్వహించిన ఎస్.జి.ఎఫ్ జోనల్ స్థాయి వివిధ క్రీడ విభాగాలలో ప్రతిభకనబరిచారు అండర్ 14 - కబడ్డీ మొదటి బహుమతి,అండర్ 14 వాలీ బాల్ ప్రథమ బహుమతి,అండర్ 14 ఖో ఖో విభాగంలో ద్వితీయ బహుమతి సాధించారు.కే.వెంకటసాయ్ 400 మీటర్ రన్నింగ్ ప్రథమ బహుమతి వీరిలో 13 మంది విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపిక కావడం జరిగింది ఒకే స్కూల్ నుండి 13 మంది ఎంపిక కావడం పై జిల్లా ఆర్.సి.ఓ.రాంబాబు.ప్రిన్సిపాల్ కే.రాంసింగ్,డి.సి.ఓ.బుల్యారాణి ఏ.టీ.పీ.యన్.రాధిక,పి.ఈ.టి.సుధాకర్ తో పాటు పాఠశాల సిబ్బంది విద్యార్థులను అభినందించారు.ఇంతటి విజయానికి, కారణమైన పి.ఈ.టి.సుధాకర్ ని ప్రత్యేకంగా అభినందించారు.

# అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు, సంక్షేమ పథకాలు కేటాయించాలి




ప్రజా గొంతుక ప్రతినిధి / ఆత్మకూరు (సెప్టెంబర్ 20) :హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలంలో ప్రభుత్వ పథకాలన్నీ కేవలంకాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకే అమలు చేస్తూ నిరుపేదలైన అర్హులకు అన్యాయం చేస్తున్నారని ప్రజాసంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్,భారతీయ జనతా పార్టీ మాజీ మండల అధ్యక్షుడు ఇర్సడ్ల సదానందం ఆరోపించారు. శనివారం మండలంలోని నాగయ్యపల్లికి చెందినఇందిరమ్మ ఇండ్లు,ఎస్సీ కార్పొరేషన్ రుణాలతో పాటు రాజీవ్ యువ వికాసం మరియు ఇతర సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకున్న ప్రజలు లబ్ధిదారుల ఎంపికలో తమకు అన్యాయం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ నాయకులకు,కార్యకర్తలకే సంక్షేమ పథకాలు కట్టబెడుతూ అర్హులకు అన్యాయం చేస్తున్నారని అఖిలపక్షం ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయాన్ని ముట్టడించి ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసి అర్హులకు న్యాయం చేయాలని ఎంపీడీవో ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించారు.విషయం తెలుసుకున్న ఎస్సై తిరుపతి సంఘటన స్థలానికి వచ్చి ఆందోళనకారులను శాంతింప చేశారు.ఈ సందర్భంగా మాదాసి సురేష్,ఇర్సడ్ల సదానందం మాట్లాడుతూ లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా,గ్రామసభల ద్వారా మాత్రమే జరగాలని,అవకతవకలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులందరిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అనంతరం అర్హులైన నిరుపేదలకు న్యాయం చేయాలని ఎంపిడిఓ శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు.సానుకూలంగా స్పందించిన ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ అవకతవకలపై సమగ్ర విచారణ జరుపుతామని అర్హులందరికీ న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ పార్టీ మండల అధ్యక్షుడు బాగాజీ రజనీకాంత్,గ్రామ అధ్యక్షుడు మాదాసి సుధాకర్, బిజెపి గ్రామ అధ్యక్షుడు పోగుల యాదగిరి,మాజీ సర్పంచ్ మాదాసి సాంబయ్య, నాయకులు గడ్డం స్వామి,మోరే ఐలయ్యలతో పాటు దరఖాస్తుదారులు మాదాసి బిక్షపతి,గిన్నారపు మైబు,మాదాసి కట్టమల్లు,మాదాసి సారయ్య,గిన్నారపు శ్రీలత,మాదాసి సుమలత, మాదాసి సునీత, మాదాసి ప్రేమ,మాదాసి సుకన్య, మాదాసి స్వప్న, మాదాసి సరిత,మాదాసి అనూష తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సంక్షేమమే పరమావధిగా పనిచేస్తున్నామన్న ఎమ్మెల్యే

కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 20 ( ప్రజా గొంతుక )కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, సంక్షేమ సంఘాల సభ్యులు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద ను మర్యాదపూర్వకంగా కలిసి పలు వినతులు, ఆహ్వానాలు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....ప్రజా సంక్షేమమే ప్రథమ ప్రాధాన్యతగా నియోజకవర్గంలోని ప్రతీ ఒక్కరికీ అందుబాటులో ఉంటూ పనిచేస్తున్నామని అన్నారు. రానున్న రోజుల్లో కూడా ప్రజా సంక్షేమమే పరమావధిగా పనిచేస్తామన్నారు.



# యువత సరైన ప్రణాళిక, పట్టుదలతో వ్యాపారంలో రాణించాలి

షాద్ నగర్, సెప్టెంబర్ 21(ప్రజా గొంతుక)షాద్ నగర్ పట్టణంలోని మహబూబ్నగర్ రోడ్డులో నూతనంగా ప్రారంభించిన తిరుమల డిజిటల్ స్టోర్ ప్రారంభోత్సవానికి ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి ముఖ్య అతిధిగా హాజరయ్యారు.ఈ సందర్భంలో ఆయన మాట్లాడుతూ, యువత వ్యాపార రంగంలో సరైన ప్రణాళిక, పట్టుదల, నిరంతర కృషి ద్వారా సమాజంలో మార్పులను గమనిస్తూ ఆర్థికంగా ఎదగవచ్చని సూచించారు. అలాగే తిరుమల డిజిటల్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు.ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు మాధురి నందకిషోర్, ఈశ్వర్ రాజు, జూపల్లి కౌశల్య శంకర్, పిల్లి శారద శేఖర్, బీఆర్ఎస్ నాయకులు రఘునాథ్ యాదవ్, పాపి రెడ్డి, బిక్షపతి, పల్లె రఘునాథ్ రెడ్డి, శేరి శ్రీనివాస్ రెడ్డి, జయంత్ రెడ్డి, దినేష్ సాగర్, చందర్ తదితరులు పాల్గొన్నారు.ప్రారంభోత్సవం స్ఫూర్తిదాయకంగా సాగింది.

# స్థానికంలో సదరం క్యాంపు ఏర్పాటు




షాద్ నగర్. ప్రజా గొంతుకరంగారెడ్డి జిల్లా: స్థానిక ప్రజల సౌకర్యార్థం దివ్యాంగుల కోసం సదరం క్యాంపు ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎన్పిఆర్డీ జిల్లా అధ్యక్షుడు ఆశన్న భుజంగ రెడ్డి పేర్కొన్నారు.ఈ క్యాంపు అక్టోబర్లో ప్రారంభం కానుందని శాసనసభ సభ్యులు వీర్లపల్లి శంకర్ తెలిపారు. ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లకుండానే పెన్షన్ పెంపు, ఆర్థిక రుణాలు, ఉప పరికరాలు, విద్య, వైద్యం, ఉచిత బస్సు సౌకర్యం తదితర సేవలు పొందగలరని భుజంగ రెడ్డి చెప్పారు.భుజంగ రెడ్డి, దివ్యాంగులు క్యాంపును సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను పరిష్కరించుకోవాలని పిలుపునిచ్చారు.

# అంగన్వాడీ కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: సెప్టెంబర్:20నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం అనుముల ప్రాజెక్టు హాలియా సెక్టార్ పరిధిలోని అలీనగర్ అంగన్వాడి కేంద్రం ఈరోజు మన శాసనసభ్యులు జైవీర్ రెడ్డి ,ఓపెనింగ్ చేసినారు, పోషణ మాసం పోస్టర్ లాంచింగ్ చేసినారు, మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి శేఖర్ రెడ్డి ,మున్సిపల్ మాజీ చైర్మన్ నరేందర్ రెడ్డి, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు,మరియు ఈరోజు పోషణ మాసంలో భాగంగా ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది ,గర్భిణీ బాలింతలు,తీసుకోవాల్సిన పోషకాహారం, అంగన్వాడి కేంద్రంలోని పిల్లలకు పోషణ ట్రాకర్ అప్ లో ఆపార్ ఐడి, ఆబా ఐడి క్రియేట్ చేయాలని సిడిపిఓ ఉదయశ్రీ మేడం చెప్పడం జరిగింది , తదుపరి 10 మంది గర్భవతులకు సీమంతాలు చేయడం జరిగింది, అందరిచే ప్రతిజ్ఞ ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏ సి డి పి ఓ ,సువర్ణ, సూపర్వైజర్స్, కె. రమాదేవి, సరిత, సైదా బేగం, గౌస్య మేడం, ఫరీదా బేగం, శశికళ, యాదమ్మ, అంగన్వాడీ టీచర్స్ గర్భిణీలు బాలింతలు పిల్లలు, పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# సన్నవడ్లకు బోనస్.. బోగస్ అయింది:



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం పెండింగ్‌లో ఉన్న సన్నవడ్ల బోనస్ డబ్బులు వెంటనే విడుదల చేయాలని బిఆర్ఎస్ పార్టీ మండల కోఆర్డినేటర్ , మండల ప్రధాన కార్యదర్శి ఎండి ఫిరోజ్ డిమాండ్ చేశారు. యాసంగి సీజన్‌లో జిల్లా వ్యాప్తంగా సన్నవడ్ల కొనుగోలు చేసి ఐదు నెలలు గడిచిన రైతులకు బోనస్ ఇంకా విడుదల చేయకపోవడం దుర్మార్గమన్నారు. సన్న వడ్ల బోనస్ కూడా బోగస్ అయిందని ఎద్దేవా చేశారు.వడ్లకు బోనస్ ఇస్తామని చెప్పి తీరా సన్నవడ్లకు మాత్రమే ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది. సన్నవడ్లు అమ్మి ఐదు నెలలు గడుస్తున్నా రైతులకు బోనస్ మాత్రం రావడం లేదు. ఈ డబ్బులు ఎప్పుడూ వేస్తారా అని రైతులు ఎదురు చూస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే సన్న వడ్లకు బోనస్ డబ్బులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతులందరినీ తీసుకెళ్లి కలెక్టర్ ఆఫీసును ముట్టడిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అమలు కానీ హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం బేషరత్ గా రైతులకు క్షమాపణ చెప్పాలి అని తెలియజేశారు. ఈ సందర్భంగా జూకంటి కిష్టయ్య, పరిదే మల్లేష్, జూల నరసింహులు పాల్గొన్నారు.

# ప్రజాదరణ చూసి ఓర్వలేకనే బురద జల్లే ప్రయత్నం చేస్తున్న బిఆర్ఎస్ నాయకులు



ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట (సెప్టెంబర్ 20):హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలో తనపై వస్తున్న ప్రజాదారణను చూసి ఓర్వలేని కొందరు 40 ఏళ్ల క్రితం మా తండ్రి కొని కాస్తులో ఉన్న భూమిపై ఇప్పుడు కావాలనే రాద్ధాంతం చేస్తున్నారని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. గత కొద్దిరోజులుగా తనపై వస్తున్న ఆరోపణలపై ఆయన స్పందించారు.ఈ క్రమంలో శనివారం మైలారం చెరువు కట్టపై మండల నాయకులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ. గత పది రోజులుగా తనపై వస్తున్న ఆరోపణలు తీవ్రంగా ఖండించారు.అనుభవం ,అవగాహన లేని వారు బురద జల్లే ప్రయత్నం చేశారని, తాను పట్టించుకోలేదని అన్నారు.కానీ ఎమ్మెల్యేగా సుదీర్ఘ అనుభవం ఉన్న మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి తన అనుచరుల మాటలు విని మాపై ఆరోపణలు చేయడం తన దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమన్నారు.మా తండ్రి 40 ఏళ్ల క్రితం కొన్న భూమిపై మాట్లాడే మీరు 2021 లో అధికార బలంతో మీ కుటుంబ సభ్యులు గోవిందాపూర్ శివారులోని 633 సర్వే నెంబర్ లో అతి తక్కువ ధరకు 10-15 ఎకరాల భూమి ఆక్రమించింది వాస్తవం కాదా అన్నారు . మీరు చేస్తే సంసారం... ఎదుటివారు చేస్తే వ్యభిచారమా.. ? అని ప్రశ్నించారు. నిజాలు తెలుసుకోకుండా ఆరోపణలు చేసిన మాజీ ఎమ్మెల్యే చర్చకు రావాలని కబ్జా కారులు ఎవరో తేల్చుదామని సవాల్ విసిరారుచెరువు కట్ట రోడ్డు పనులపై చెరువు కట్ట రోడ్డు పనులు గత సంవత్సరం జరుగుతున్నాయి. కానీ తనపై హడావిడిగా ఓ ఆరోపణ ఎత్తుకున్నారని అన్నారు. రోడ్డు పనులు ఏ నక్ష ప్రకారం చేసిన, చెరువు, భూములు ఎలాంటి సర్వే చేసిన తనకు ఎలాంటి అభ్యంతరం లేదని స్పష్టం చేశారు. దీని వెనక ఎవరు ఉన్నారో.. ఎందుకు ఇలాంటి పనులు చేస్తున్నారో... మండల ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ఎంత అణగదొక్కాలని చూస్తే.. అంతే ఎదుగుతామని అన్నారు.తాను భూములు ఆక్రమించుకున్నారని ఆరోపించే మాజీ ఎమ్మెల్యే పిఎసిఎస్ మాజీ వైస్ చైర్మన్ దూదిపాల తిరుపతిరెడ్డి, మరి కొంతమంది బీఆర్ఎస్ నాయకులు బురదగాలని ప్రయత్నం చేస్తున్నారు తన భూమి, తన కుటుంబ సభ్యుల భూమి అలాగే మాజీ వైస్ చైర్మన్ తిరుపతి రెడ్డి, అతని కుటుంబ సభ్యుల భూములపై సర్వే, విచారణ చేయిద్దమని, ఎవరు భూములు ఆక్రమిస్తే వారు తిరిగి ఇచ్చేయాలని అన్నారు.బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గంగుల మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో సర్వే, విచారణ చేయిద్దామని నా ఈ సవాల్ స్వీకరించాలని అన్నారుగత ఎన్నికలలో లబ్ధి పొందాలని దురుద్దేశంతో 2023 సంవత్సరంలో కేవలం ప్రొసీడింగ్స్ తో హడావిడిగా వంతెన శంకుస్థాపన చేశారు. ఓడిపోయి ఇంట్లో ఉంటే నిధులు ఎలా ...? ఇప్పుడు ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి నిధులు తెచ్చింది మా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అని అప్పటి,ఇప్పటి %+ూ% లు చూపించారు. బీ టీ రోడ్డు పనులకు నిధులు అదనంగా తీసుకువచ్చింది తెలియక పోవడం అజ్ఞానం అన్నారు. ఓ ప్రతిపక్ష నాయకుడిగా ప్రజా సమస్యలపై మాట్లాడు.. ప్రతి అంశాన్ని భూతద్దంలో పెట్టి చూస్తే అజ్ఞానుల కిందికి వస్తారన్నారు తిరిగి మీలోపాలే బయటకు వస్తాయన్నారు. నియోజకవర్గంలో చిత్తుగా ఓడిపోవడానికి కారణాలను విశ్లేషించుకొని బాధ్యతాయుతంగా నడుచుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ జిల్లా మండల నాయకులు గ్రామ శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు యూత్ నాయకులు పాల్గొన్నారు.



# అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందజేత...

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం బచ్చన్నపేట మండలం, కొన్నే గ్రామానికి చెందిన బందెల రమేష్ అనారోగ్యంతో మృతిచెందగా విషయం తెలుసుకని వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి నేనున్నానని మనోధైర్యం చెప్పి అంత్యక్రియలకు 5000ఐదు వేల రూపాయలు ఆర్థిక సాయం గాకోడూరు శివకుమార్ గౌడ్ అందజేశారు.పేద కుటుంబాలకు ఆర్థిక సాయం చేయడమే పనిగా పెట్టుకున్న కోడూరు శివకుమార్ గౌడ్ అతి పేద కుటుంబం అయిన రమేష్ కుటుంభానికి ఇంతకుముందు కూడా అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరగా ఆర్విఎం ఆసుపత్రికి వెళ్లి తనవంతుగా ఆర్థిక సాయం అందించాడు మాలాంటి ఎన్నో పేద కుటుంబాలకు ఆర్థిక సాయం చేస్తున్నందుకు మా కులస్తుల తరపున శివకుమార్ కి ధన్యవాదాలు తెలుపుతున్నాము అన్నారు. ఈ కార్యక్రమంలో కుల సంఘం పెద్దలు చెవుల నరసయ్య , జవాజి నర్సింలు ,బందెల లక్ష్మి ,పతి వంగపల్లి అశోక్, చెవుల కుమారస్వామి ,జవ్వాజి ఆదినారాయణ, చెవుల ప్రశాంత్, గునుగంటి అశోక్ ,చెవుల నాగరాజు, చెవుల ప్రవీణ్ , శంకరయ్య, చెవుల బాలకిషన్, వీరితోపాటు మాజీ ఎంపిటిసి మల్ల సిద్ధిరాములు, బింగి భరత్, ఎంటె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని మోదీ జన్మదిన స్ఫూర్తితో స్వచ్ఛ భారత్ కార్యక్రమం :



శేరిలింగంపల్లి ప్రతినిది, సెప్టెంబర్ 20 (ప్రజాగొంతుక) : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 75వ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న 'సేవా పఖ్వాడా' (సేవా కార్యక్రమాల పక్షోత్సవాలు)లో భాగంగా బీజేపీ హఫీజ్ పేట్ డివిజన్ ఓబీసీ మోర్చా అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో డివిజన్ అధ్యక్షులు జితేందర్ అధ్యక్షత శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని హఫీజ్ పేట్ డివిజన్ ఓల్డ్ హఫీజ్ పేట్ హనుమాన్ దేవాలయంలో మోదీ పేరు మీద ప్రత్యేక పూజలు నిర్వహించి తదనంతరం 'స్వచ్ఛ భారత్' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బోయిని మహేష్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేష్ యాదవ్ గారు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ నిస్వార్థ సేవ, దేశాభివృద్ధికి ఆయన పడుతున్న తపన ప్రతీ కార్యకర్తకు, ప్రతీ పౌరునికి ఆదర్శనీయం అన్ని అన్నారు. మోడీ జన్మదినాన్ని వేడుకగా కాకుండా, ప్రజాసేవతో జరుపుకోవాలనే గొప్ప సంకల్పంతో బీజేపీ 'సేవా పఖ్వాడా'ను నిర్వహిస్తోంది" అన్ని అన్నారు. పరిశుభ్రత ఉన్నచోటే ఆరోగ్యం, అభివృద్ధి ఉంటాయని ప్రధాని మోదీ ఇచ్చిన 'స్వచ్ఛ భారత్' పిలుపును స్ఫూర్తిగా తీసుకుని, ప్రాంగణాన్ని శుభ్రపరచడం ద్వారా ప్రతి ఒక్కరికి పరిశుభ్రతపై అవగాహన పెరుగుతుందని అన్నారు. మోదీ నాయకత్వంలో దేశం అన్ని రంగాలలో పురోగమిస్తోందని, ఆయన ఆయురారోగ్యాలతో దేశానికి మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రమణయ్య, రవి గౌడ్, శ్రీధర్ గౌడ్, శ్రీశైలం, సత్యనారాయణ, బాబు రెడ్డి, జగన్ గౌడ్, రాజు ముదిరాజ్, సురేష్, పవన్,పాలం శ్రీను, సుబ్బారావు, రామారావు, మునిగొండ నవీన్, రాజు, మనోజ్, దేవేందర్ దాస్, నవీన్, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీపీఎస్ పాఠశాలలో ఘనంగా బతుకమ్మ వేడుకలు



ప్రజా గొంతుక న్యూస్, చిన్నంబావి, సెప్టెంబర్ 20:మండలంలోని గడ్డ బస్వపురం గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయులు. ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో విద్యార్థులు, బతుకమ్మ పండుగను ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో విద్యార్థులు సృజనాత్మకంగా రకరకాల బతుకమ్మలు తయారు చేసి, రంగురంగుల పూలతో అలంకరించారు. పాఠశాల ఆవరణ పూల మాలలతో ఉత్సవ వాతావరణాన్ని సృష్టించారు. అదేవిధంగా విద్యార్థులు పూలతో తయారు చేసిన బతుకమ్మలను ప్రదర్శించి, పాఠశాల వాతావరణంలో బతుకమ్మ పాటలతో బొడ్డెమ్మలు కొట్టి అనంతరం బతుకమ్మను కృష్ణానదిలో వదలడం ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కరుణాకర్, అంగన్వాడి టీచర్ వేణమ్మ, అంగన్వాడి ఆయమ్మ పుష్పవతి, చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు.



# కొన్నే ప్రాథమిక పాఠశాలలో బతుకమ్మ సంబరాలు...

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం తెలంగాణ సంస్కృతికి అద్దంపట్టే బతుకమ్మ పండుగను స్థానిక ప్రాథమిక పాఠశాల కొన్నే లో ఈ రోజు ముందస్తుగా ఘనంగా నిర్వహించారు... ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఛైర్పర్సన్ చెవుల శ్రీలత- బాలరాజు ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృ ష్ణం రాజు,ఉపాధ్యాయులుటి. నాగరాజు, నాగరాజు,.స్రవంతి, గ్రామ కార్యదర్శి జె.రాజశేఖర్,అంగన్వాడీ ఉపాధ్యాయు రాలు బి.విజయ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు...

# రంగాధమునిపల్లి లో ఘనంగా హిందీ దివాసు వేడుకలు





గొల్లపల్లి మండలం సెప్టెంబర్ 20 ప్రజా గొంతుక న్యూస్ గొల్లపల్లి మండలం. రంగాధమునిపల్లి గ్రామం లో ఘనంగా జరిగిన హిందీ దివస్ వేడుకలు హిందీ భాష యొక్క గొప్పతనాన్ని, అందాన్ని మరియు సాంస్కృతిక ప్రాముఖ్యతను హిందీ దివస్‌ను ఆనందంగా జరిగింది ఈ కార్యక్రమంలో మన జాతీయ భాషను పరిరక్షించడం మరియు ప్రోత్సహించడం యొక్క ప్రాముఖ్యతను హైలైట్ చేసే వివిధ ప్రదర్శనలు మరియు కార్యకలాపాలు జరిగాయి. హిందీ భాష యొక్క ప్రాముఖ్యతను బలోపేతం చేయటానికి విద్యార్థులు నృత్యం, గానం, పద్యాల పోటీలు, వ్యాసరచన పోటీలు వంటి వివిధ సాంస్కృతిక కార్య క్రమాలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎచ్ ఏం హేనా హీరియట్ హిందీ భాష ప్రాముఖ్యతను గురించి చెప్పారు. విద్యార్థులందరూ హిందీ భాషను శ్రద్ధగా నేర్చుకోవాలని, మన జాతీయ భాష అయినటువంటి హిందీ భాషను ప్రోత్సహించాలని, ప్రతి విద్యార్థి హిందీ భాషను స్పష్టంగా మాట్లాడుతూ హిందీ భాష అభివృద్ధికి తోడ్పడాలని తెలిపారు. పాఠశాల సిబ్బంది హిందీ ఉపాధ్యాయులకు లక్మన్ స్వామి ఘనంగా సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో పద్మ రాణి దయాకర్ అనిత రాణి తిరుపతి కుమార్ తదితరులు పాల్గొన్నారు